శ్రీ

ఆంధ్రశబ్దతత్త్వము

క్రియాప్రకరణము.

ప్రెసిడెన్సీకాలేజిలో సంస్కృతమునకు ప్రొఫెసరుగా నుండిన

తాతవెల్లి మిరాదార్

శ్రీ శేషగిరిశాస్త్రి, ఎమ్. ఏ. గారిచే

రచియింపఁబడినది.

ఆంధ్రభాషా నిలయము
నెం. 83
తేది 27-10-50
హైదరాబాదు దక్కను

ఆంధ్ర బుక్ హౌస్
సుల్తాన బజారు
హైద్రాబాదు దక్కన్.

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్,
4. మల్లికేశ్వరస్వామి గుడిసందు,
లింగిసెట్టివీధి, జి. టి. మదరాసు.
1948

All Rights Reserved. రు 1—8—0.

PROF. T. M. SESHAGIRI SASTRY. M.A.

తాతవెల్లి మిరాదార్

శ్రీయుత శేషగిరిశాస్త్రులవారి

జీవితచరిత్రము.

దక్షిణ హిందూదేశమున పండితులలో నగ్రగణ్యులై పదునెని మిదిభాషలు నేర్చి, 'వీణాగాన కళానారదు' అని ప్రసిద్ధిగాంచి, విద్యార్థి కామధేనువుగా భాసిల్లి, పైలాలజీ - ప్రథమప్రవర్తకులై, ఆర్యద్రావిడ- పైలాలజీ-గ్రంథ ఆంధ్రశబ్దతత్త్వ తమిళశబ్దతత్త్వ అర్ధానుస్వారతత్త్వాది వ్యాకర్తయు, అధిష్ఠిత - మదరాసు ప్రెసిడెన్సీకాలేజి - సంస్కృతమహోపాధ్యాయత్వ ప్రాచ్యభాషాప్రవచనాధ్యక్షత్వపదులును అస్మన్మాతామహులును నగు శ్రీయుత శేషగిరిశాస్త్రులవారి జీవితచరిత్రమును వ్రాయుచున్నాఁడ.

ఉత్తర ఆర్కాడుజిల్లా (పూర్వము సేలముజిల్లా)లో చేరిన తిరుపత్తూరు తాలూకాలో వేంకటరమణశాస్త్రులవారని భూస్వాములు (మిరాదారులు) పుదూరు ద్రావిడశాఖీయులుండిరి. వారిపుత్త్రులైన శ్రీ శేషగిరిశాస్త్రులవారు ౧౮౪౭ సం॥ మార్చి ౨౦ తేదిన జన్మించిరి. తండ్రిగారు పండితులు, కుమారులను విద్యాధికులంజేయ సకలవిధముల పాటుపడుచుండిరి. చిఱుప్రాయమందే శ్రీశాస్త్రులవారు సంస్కృతమహారాష్ట్రాంధ్రద్రావిడ కర్ణాటభాషలలో అద్భుతమగు జ్ఞానము సంపాదించుకొనిరి. వీరు ప్రథమమున ఆంగ్లము నభ్యసింప సులభముగా నియ్యకొనరైరి. నిర్బంధముగా వీరిచే నాంగ్లము చదివింపవలయునని వీరితండ్రిగారు చాలప్రయత్నించిరి. కాని అది అసాధ్యముగా నుండినందున నాప్రయత్నమును మానుకొనిరి. శాస్త్రులవారికి బాల్యమునుండియుం బలీయమగు స్వాతంత్ర్యేచ్ఛ మదిని నాటుకొనియుండినందున తండ్రిగారికడనుండిన ఆంగ్లము చదివింతురని తలంచి, ఎవరికిం జెప్పకయే తమ

గ్రామము వదలి మదరాసునకు వచ్చేసి గీర్వాణవాణీసేవయు మఱియు తీవ్రముగ సలుపందొడంగిరి. దీనింగని వీరితండ్రి గారు కుమారుల యిష్టానుసారము వారికిందోడ్పడ మదరాసుం జేరిరి. కొంతకాలమునకు శ్రీ శాస్త్రులవారికి తమకు ఆంగ్లమునందుఁగూడ పాండిత్య మలవడుచో నది మఱియు మేలని తలంచి ఆంగ్లము నభ్యసింప మొదలిడిరి. త్వరలోనే మెట్రిక్యులేషన్ పరీక్షయం దుత్తీర్ణులైరి. ఈవిధముగా నొకవైపు ఆంగ్లమును, మఱియొకవైపు సంస్కృతాదిప్రాచ్యభాషలను చదువుచుండిరి. అప్పటినుండియు శాస్త్రులవారికి, మాతృభాషను జనులు ఆంగ్లభాషావ్యామోహమునబడి మరచుచున్నారనియు, దానిని మాన్పి మాతృభాషావిషయమై తీవ్రప్రయత్నము సలుపవలసి యున్నదనియు, అందులకు తాము పూనుకొనవలయుననియు గాఢముగ తలంపుండెను. వయసులో చిన్నవారైనను గొప్పవిషయములను పండితులతో చర్చించుచుండువారు.

మెట్రిక్యులేషన్ పరీక్షయయిన పిదప శ్రీ శాస్త్రులవారు, ప్రెసిడెన్సీ కాలేజిలో ఎఫ్. ఏ.; బి. ఏ. (౧౮౭౧) పరీక్షలయం దుత్తీర్ణులైరి. వారికి సంస్కృతమునందుఁగల పాండిత్యముంగని, డాక్టరు అపర్టుదొరవారు ఐదు నెలలు సెలవుపొందఁగానే, వారికిబదులుగా, ఆ స్థానమున సంస్కృతపండితులుగా వీరిని కళాశాలాధికారులు నియమించిరి. అప్పుడు వీరికి వయసు ౨౭ సం. లు. అచ్చట సంస్కృతోపాధ్యాయులుగా నున్న యాయుల్పు...లను నందే వీరు పైయధికారుల యభిమానమును సంపాదింపఁగల్గిరి. కళాశాలాధ్యక్షులు థాంసన్ దొరవారు శాస్త్రులవారిని సంస్కృత-ప్రొఫెసరుగా నియమించి వేతనము హెచ్చింప పైయుద్యోగస్థులకు వ్రాసిరి గాని అది కొనసాగినదికాదు. శ్రీ శాస్త్రులవారు ౧౮౯౭ సం. నవంబరు ౧౮ తేదీ అపర్టుగారికి తమస్థానమును వదలివైచిరి.

కాలవిలంబనము సేయక శ్రీ శాస్త్రులవారు వెంటనే ప్రాచ్యలిఖితగ్రంథపరిశోధన మొదలిడిరి. ౧౮౯౬ సం. ను మొదలు అట్టిగ్రంథములను సేకరించుచు ఆసంవత్సరమే అక్టోబరు నెలలో విక్రయార్థము వచ్చిన కొన్ని

గ్రంథములపై సవిమర్శముగా నొకలేఖను గవర్న్మెంటువారికి వ్రాసిరి. దానిం గని వారు శాస్త్రులవారిని శ్లాఘించి తగుప్రోత్సాహ మొసంగ మొదలిడిరి. శాస్త్రులవారు గ్రంథసముపార్జనము సేయ దీక్షవహించిరి.

శాస్త్రులవారు ఫైలాలజీవిషయమై యెప్పుడు పరిశ్రమ మొదలిడినది యుం జెప్పనశక్యము. వారు వ్రాసిన ఆర్యద్రావిడ-ఫైలాలజీ గ్రంథమునందు వ్రాసిన యుపోద్ఘాతముం* బట్టి చూడఁగా విద్యార్థిదశయం దుండునపుడే వారికి ఫైలాలజీయం దభిరుచి గలిగినదని తలంపనై యున్నది.

౧౮౭౪ సం. ఫిబ్రవరిలో యమ్. ఏ., పరీక్ష సంస్కృతమందును, ఇంగ్లీషునందును తేరిరి. శ్రీ శాస్త్రులవారే ఈరాజధానిలో మొదటిసంస్కృత యమ్. ఏ. ఆతర్వాత శాస్త్రులవారు మళయాళము, ఓఢ్రము, హిందీ, బంగాళీ, కొండు, లాటిను, గ్రీకుభాషలను చదువ మొదలిడిరి. థాంసన్‌దొరవారు కడపటి రెండుభాషలను చదువ శాస్త్రులవారికి పలయు సదుపాయముల నెల్ల గావించిరి.

౧౮౭౭ సం. ఫిబ్రవరిలో పాఠశాలలపై ఇన్‌స్పెక్టరుగా నియమింపఁ బడిరి. ౧౮౭౯ సం॥ జూన్ ప్రెసిడెన్సీకాలేజీలో ప్రాచ్యభాషాప్రవచనా ధ్యక్షత్వపదముం బొందిరి. ఈయుద్యోగమునందు శాస్త్రులవారు పలుభాషల పైన వ్యాఖ్యానములను గూర్చియును, వానిఫైలాలజీను గూర్చియు నుపన్యాసముల నిచ్చుచుండిరి. ఈవిధముగా నిరంతరపరిశ్రమచే శాస్త్రుల వారు అత్యల్పకాలముననే 'ఫైలాలజీ-ప్రథమప్రవర్తకు' లని ప్రసిద్ధిగాంచిరి.

---

*Having seen my taste for linguistic studies, my teacher Mr. Thompson, the late Principal of the Presidency College, recommended to me a comparative study ot the languages and I carried out the advice. This Comparative method gave a fresh impetus to my study of languages and made the otherwise uninteresting and barren investigations of words and grammatical forms and phrases very pleasant and fruitful.

గ్రామము వదలి మదరాసునకు వచ్చేసి గీర్వాణవాణీసేవకు మఱియుం తీవ్రముగ నలుపం దొడంగిరి. దీనింగని వీరితండ్రిగారు కుమారుల యిష్టానుసారము వారికిం దోడ్పడ మదరాసుం జేరిరి. కొంతకాలమునకు శ్రీ శాస్త్రులవారే తమకు అంగ్లమునందుం గూడ పాండిత్య మలవడుచో నది మఱియు మేలని తలంచి అంగ్లము నభ్యసింప మొదలిడిరి. త్వరలోనే మెట్రిక్యులేషన్ పరీక్షయం దుత్తీర్ణులైరి. ఈవిధముగా నొకవైపు అంగ్లమును, మఱియొకవైపు సంస్కృతాదిప్రాచ్యభాషలను చదువుచుండిరి. అప్పటినుండియు శాస్త్రులవారికి, మాతృభాషను జనులు అంగ్లభాషావాహినింబడి మఱచుచున్నారనియు, దానిని మాన్పు మాతృభాషావిషయమై తీవ్రప్రయత్నము వలసియున్నదనియు, అందులకు తాము పూనుకొనవలయుననియు గాఢముగు తలంపుండెను. వయసులో చిన్నవారైనను గొప్పవిషయములను పండితులతో చర్చించుచుండువారు.

మెట్రిక్యులేషన్ పరీక్షయయిన పిదప శ్రీ శాస్త్రులవారు, ప్రెసిడెన్సీ కాలేజిలో ఎఫ్. ఏ.; బి. ఏ. (౧౮౭౧) పరీక్షలయం దుత్తీర్ణులైరి. వారికి సంస్కృతమునందుంగల పాండిత్యముంగని, డాక్టరు అపర్టుదొరవారు ఏడు నెలలు సెలవుపొందంగానే, వారికిబదులుగా, ఆ స్థానమున సంస్కృతపండితులుగా వీరిని కళాశాలాధికారులు నియమించిరి. అప్పుడు వీరికి వయసు ౨౫ సం. లు. అచ్చట సంస్కృతోపధ్యాయులుగా నున్న యాయల్పకాలమునందే వీరు పైయధికారుల యభిమానమును సంపాదింపంగల్గిరి. కళాశాలాధ్యక్షులు థాంసన్ దొరవారు శాస్త్రులవారిని సంస్కృత-ప్రొఫెసరుగా నియమించి వేతనము హెచ్చింప పైయుద్యోగస్థులకు వ్రాసిరి గాని అది కొనసాగినదికాదు. శ్రీ శాస్త్రులవారు ౧౮౭౯ సం॥ నవంబరు ౧౪ తేదీ అపర్టుగారికి తమస్థానమును వదలివైచిరి.

కాలవిలంబనము నోర్వక శ్రీ శాస్త్రులవారు వెంటనే ప్రాచ్యలిఖితగ్రంథపరిశోధన మొదలిడిరి. ౧౮౭౯ సం॥ము మొదలు అట్టిగ్రంథములను సేకరించుచు ఆసంవత్సరమే అక్టోబరు నెలలో విక్రయార్థమువచ్చిన కొన్ని

గ్రంథములపై సవిమర్శముగా నొకలేఖను గవర్నమెంటువారికి వ్రాసిరి. దానిం గని వారు శాస్త్రులవారిని శ్లాఘించి తగుప్రోత్సాహ మొసంగ నొందలిడిరి. శాస్త్రులవారు గ్రంథసముపార్జనము సేయ దీక్షవహించిరి.

శాస్త్రులవారు పైలాలజీవిషయమై యెప్పుడు పరిశ్రమ నొందలిడినది యని చెప్పనశక్యము. వారు వ్రాసిన ఆర్యద్రవిడ-పైలాలజీగ్రంథమునందు వ్రాసిన యుపోద్ఘాతము* బట్టి చూడఁగా విద్యార్థిదశయం దుండునప్పుడే వారికి పైలాలజీయం దభిరుచి కలిగినదని తలంపనై యున్నది.

౧౮౭౫ సం. ఫిబ్రవరినెలలో యమ్. ఏ., పరీక్ష సంస్కృతమునందును, ఆంగ్లమునందును చేరిరి. శ్రీ శాస్త్రులవారే ఈ రాజధానిలో మొదటిసంస్కృత యమ్. ఏ. అతర్వాత శాస్త్రులవారు మళయాళము, ఓఢ్రము, హిందీ, బంగాళీ, కోండు, లాటిను, గ్రీకుభాషలను చదువ నొందలిడిరి. థాంసన్ దొరవారు కడపటి రెండుభాషలను చదువ శాస్త్రులవారికి పలయ సహాయముల నెల్ల గావించిరి.

౧౮౭౭ సం. ఫిబ్రవరిలో పాఠశాలలపై ఇన్స్పెక్టరుగా నియమింపఁబడిరి. ౧౮౭౯ సం॥ జూలై ప్రెసిడెన్సీకాలేజీలో ప్రాచ్యభాషాప్రవచనాధ్యక్షత్వపదము బొందిరి. ఈయుద్యోగమునందు శాస్త్రులవారు పలుభాషల పైన వానివాఙ్మయములను గురించియు, వానిపైలాలజీని గురించియు నుపన్యాసముల నిచ్చుచుండిరి. ఈవిధముగా నిరంతరపరిశ్రమచే శాస్త్రులవారు అత్యల్పకాలమునందే 'పైలాలజీ-ప్రథమప్రవర్తకు' లని ప్రసిద్ధిగాంచిరి.

---

*Having seen my taste for linguistic studies, my teacher Mr. Thompson, the late Principal of the Presidency College, recommended to me a comparative study of the languages and I carried out the advice. This Comparative method gave a fresh impetus to my study of languages and made the otherwise uninteresting and barren investigations of words and grammatical forms and phrases very pleasant and fruitful.

౧౮౮౭ సం॥ము అపర్టుదొరవారు కొద్దికాలము సెలవుమీఁద స్వదేశమున కరుగఁగా వారిస్థానమున శాస్త్రులవారు ప్రెసిడెన్సీకాలేజీ-గీర్వాణభాషా మహోపాధ్యాయులుగాను, ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున క్యూరేటరుగాను సంవత్సరకాలము కార్యము నిర్వహించిరి. ఈ అల్పకాలమున శాస్త్రులవారు సర్వజనాదరణీయులై పెద్దల యభినందనములకు పాత్రులైరి. కళాశాలాధ్యక్షులైన డాక్టరు డంకనుగారు శాస్త్రులవారింగూర్చి ప్రశంసించుచు గవర్నమెంటువారికి వ్రాసిరి. గవర్నమెంటువారును కరము ప్రశంసించిరి. అప్పటి గవర్నరుగారికి శాస్త్రులవారింగూర్చి గొప్పయభిప్రాయ ముండినది.

౧౮౮౪ సం॥ము శాస్త్రులవారు రెండవ సహాయోపాధ్యాయులుగా సంస్కృతమునకు నియమింపఁబడిరి. ఆ మఱుసంవత్సరము ప్రధానమహోపాధ్యాయులైరి. డాక్టరు అపర్టుదొరవారు ౧౮౯౩ సం. ఉద్యోగమునుండి విరామముం బొందఁగానే ఆ స్థానమునకు శాస్త్రులవారిని నియమించిరి. ఈ యుద్యోగమునందే శాస్త్రులవారు ఆమరణము (౧౯౦౧ వరకు) నుండిరి.

శ్రీశాస్త్రులవారియందు విశ్వవిద్యాలయమువారికి అత్యంతగౌరవముండినది. ౧౮౭౬ సం. సంస్కృతమునకు పరీక్షకులుగా నియమింపఁబడిరి. మరల ౧౮౭౯సం. మొదలు ౧౮౮౩ వరకును ఆ పదవియందే యుండిరి. ౧౮౮౪ మొదలు ౧౮౮౯ వరకు తమిళమునకు పరీక్షకులైరి. ౧౮౯౦ మొదలు తుదివరకును సంస్కృతమునందే యుండిరి. ౧౮౯౦ సం. సంస్కృతపరీక్షకసభకధ్యక్షులైరి. ఆజ్లే పదియేండ్లుండిరి. ౧౮౮౮ మొదలు ౧౮౯౩ వరకు బి. ఏ. విద్యార్థులకు ఫైలాలజీకి పరీక్షకులుగా నుండిరి. దివాన్ బహదూర్ ఆర్. రఘునాథరావు గారు సహాయులుగా మహారాష్ట్రమునకు బహుకాలము పరీక్షకులుగా నుండిరి. ౧౮౮౭ సం. విశ్వవిద్యాలయమున ఫెలోగా నెన్నుకొనబడిరి. ప్రాచ్యభాషాప్రవచనాధ్యక్షత్వపదమందు శాస్త్రులవారుండు కాలముననే వారి ప్రోత్సాహమువలన బి. ఏ; యమ్. ఏ. తరగతులకు వేద తర్క వ్యాకరణాలంకారశాస్త్రముల ప్రవచనము ప్రధానత్వముంబడసెను. విద్యాశాఖ

యందును గవర్నమెంటువారికి శాస్త్రులవారు బహుతెరంగుల తోడ్పడి యున్నారు. సంస్కృతభాషాపరీక్షకసభాధ్యక్షులుగా నుండియే, తమిళము, ఆంధ్రము, కన్నడము, మళయాళము, మొదలగువాని ఉపసభలలో సభ్యులుగా నుండిరి. గవర్నమెంటువారి పరీక్షలను పెక్కింటిని స్వయముగా విచారించి జరుపుచుండువారు.

శ్రీశాస్త్రులవారి గ్రంథములగురించియు, వారు కావించు నితరకార్యములగురించియు, మానియర్ విలియమ్సు, పారిస్‌వారైనఫాకాక్స్, డా. హార్నలి, గ్రియర్సన్, డా. బర్నల్, కొలంబియవారైన జాక్సన్ మున్నగు దొరలు, ప్రాచ్యభాషాపండితులు మిక్కిలి ప్రశంసించియున్నారు.

శాస్త్రులవారు ౧౮౮౪. సం. 'Notes on Aryan and Dravidian philology' అను గ్రంథముయొక్క మొదటిభాగమును ప్రకటించిరి. ఈగ్రంథమునందు వీరు తమ చిరపరిశీలనోపలబ్ధములైన విషయములను వ్రాసియున్నారు. అట్టిపరిశ్రమను అంతతీవ్రముగ సాగించి దానిని స్వరూపమునకుం దెచ్చినవారిలో శ్రీశాస్త్రులవారే ప్రథములు. శాస్త్రులవారు తమ పరిశ్రమయొక్క ఫలితములను ఇంకను పెక్కుగ్రంథములరూపమున ప్రకటింపందలంచిరి. పైగ్రంథమునుగూడ సమగ్రముగా ప్రకటించుటకుమున్నే ౧౯౦౧ మార్చి ౪ తేదీన మరణించిరి. లోకులకు మొదటిభాగముమాత్రమే దక్కినది.

అప్పుడప్పుడు శాస్త్రులవారు తాము సంగ్రహించిన విషయములను చేర్చి 'తమిళశబ్దతత్త్వము' (Tamil philology) అనుగ్రంథమును ప్రకటించిరి. తర్వాత నాంధ్రశబ్దతత్త్వము (రెండుభాగములు), అర్ధానుస్వారతత్త్వము అనువ్యాకరణగ్రంథములను ప్రకటించిరి. ఈగ్రంథములు పండితులయాదరమునకు పాత్రములై యున్నవి.

అరవమునకు వాఙ్మయచరిత్రము ముఖ్యమని తలంచి తాము అప్పుడప్పుడు పత్రికలలో ప్రకటించిన విషయములనన్నిటిని చేర్చి 'Essay on Tamil Literature' అనుపేరున ప్రకటించిరి.

శ్రీ శాస్త్రులవారు ఆఱునిఘంటువులను ఆఱుభాషలకు చెందినవానిని సిద్ధము చేయుచుండిరి ; అవి ముగింపునకు రానుండఁగా గతించిరి. వీరు ౧౯౧౭ సం ఏప్రిల్ నెలలో ౧౬ తేది జరిగిన ఆంధ్రకవిపండితసంఘమునకు తాము రాలేమికై చింతించుచు శ్రీ ధర్మవరము రామకృష్ణమాచార్యుల వారికి వ్రాసినలేఖ* యందు తమపరిశ్రమలగుఱించి నాలుగు పంక్తులు వ్రాసి యున్నారు. పైగ్రంథములుగాక శాస్త్రులవారువ్రాసిన గ్రంథము లెన్నియో గవర్నమెంటువారు కోరఁగా పాఠశాలలకై పెక్కుగ్రంథముల ననువదించిరి. వారు నిరంతరము పంపుచుండు గ్రంథములపై నభిప్రాయములు వ్రాయు చుండిరి. ప్రాచ్యలిఖితగ్రంథములను శోధించుచు విమర్శలువ్రాయుచుండిరి. మిక్కిలి ముఖ్యమైన పౌరాణిక నామములగుఱించి కొన్నివ్యాసములను వ్రాసిరి. డాక్టరు విన్స్లుదొరవారి నిఘంటువునకు వ్యాస మొకదానిని వ్రాసిరి.

శ్రీ శేషగిరిశాస్త్రులవారు సంగీతమందు అపారపాండిత్యముగలవారు. వారికి కర్ణాటకహిందుస్తానీ యూరోపియసంగీతములందు మూఁటియందును సమాన

---

* Owing to the pressure of official business and other causes, I have not been able to make up my mind to attend ....: The objects of the conference have my full sympathy and I shall do what I can for it. I have been engaged in a critical and comparative study of Tamil, Telugu, Kanarese, and Malayalam languages for more than twenty years. I wish to publish a philological dictionary for each of these languages and also for Sanskrit. I have published a grammar for Telugu under the designation of ఆంధ్రశబ్దతత్త్వము and a short treatise on the అర్ధానుస్వారము: The Tamil grammar is in the press. By to-day's post I forward to the conference copies of the above books, which I hope the conference will be good enough to accept as my humble quota to the literature and language of the Telugu countries. Any corrections and suggestions from the conference will be most thankfully received.

ప్రజ్ఞకలదు. ఆకాలమున (నేటికి ఏబదియైదు సంవత్సరములకుపూర్వము) సంగీతసమాజ మొకటి ప్రత్యేకము విరోపీయుపండితులచే జరుపఁబడుచుండినది. అందు శాస్త్రులవా రొకరే హైందవసభ్యులుగా నుండిరి. వీరు పై మూఁడుపద్ధతుల తారతమ్యముల నెఱింగినవారు గావునను, అందు పరిశ్రమ సల్పినవారు గావునను, ఆకాలమునందు విశ్వవిద్యాలయమున సంగీతము లేనందునను గవర్నమెంటువారితరఫున డైరెక్టరుగారు శాస్త్రులవారిని కోరఁగా శాస్త్రులవారు సంగీతప్రవచనము విశ్వవిద్యాలయమున ప్రారంభించుటకై విషయసంగ్రహాదులనువ్రాసి గవర్నమెంటువారికి పంపిరి ఇంతలో నుత్సాహమువలె వారి మరణము ఆయుద్యమము నూఁదివైచెను. వీరి తర్వాతవచ్చిన డాక్టర్ బోరన్‌గారికి ఇందు శ్రద్ధలేమిచే నీయుద్యమము అడుగంటి నేటికాలమునకు మరల పైకివచ్చినది. శ్రీ శాస్త్రులవారే ఇంకను కొన్నిసంవత్సరము లుండిరేని నేఁడు ప్రారంభింపఁబడిన సంగీతప్రవచనము విశ్వవిద్యాలయమున నాఁడే ప్రారంభింపఁబడియుండును.

శ్రీ శాస్త్రులవారియింట నిరంతరము విద్యావినోదములు జరుగుచుండెడివి. వీరి కుటుంబములో శాస్త్రులవారి అన్నగారగు శ్రీ కృష్ణయ్యగారును, వారితమ్ములగు శ్రీ రామచంద్రయ్యగారును, వెంకటేశ్వరశాస్త్రిగారును సంగీత విద్వాంసులు. అందు వెంకటేశ్వరశాస్త్రులవారు శేషగిరిశాస్త్రులవారితో అన్ని విధముల సమానులు; సంగీతమునందు గ్రంథములువ్రాసి ప్రకటించియున్నారు. వానిలో ప్రస్తుతింపఁదగినది సంగీతస్వయంబోధిని. శేషగిరిశాస్త్రులవారిచే సంగీతవిద్వాంసులేమి, తదితరులేమి, నిరంతరము బహూకృతు లగుచుండిరి. నాట్యాదికములలో ఒజ్జలు శాస్త్రులవారిని మొదట మెప్పించిననేగాని సభలలో తమవిద్య చూపువారుకారు. ఇట్టివారిని పరీక్షించుటయందు శాస్త్రులవారి బుద్ధి కుశాగ్రసదృశము. భరతశాస్త్రము వారికి కరతలామలకము. శాస్త్రులవారి యింట లక్ష్మీసరస్వతులు కలిసిమెలసి వాసము చేయుచుండిరి. ఆగంతుకులు వారియింట నిరంతరము బహూకృతు లగుచుండిరి. లేనివారిని

మాసములవరకును తమ యింటనేయుంచుకొని పోషించిన దయార్ద్రహృదయులు శాస్త్రులవారు పెక్కుపండితులకు మార్గదర్శకులై హితోపదేశములం గావించినారు. ఆంధ్రకవిపండిత సంఘములో నొకచాని కధ్యక్షులై, అచ్చటి పండితుల మాత్సర్యముం గని, పండితులు జిజ్ఞాసువులై మెలంగవలయునని సెలవిచ్చిరి.

శ్రీ శేషగిరిశాస్త్రులవారింగూర్చి వారికి ఆప్తమిత్రులును, నిరంతరము వారిగోష్ఠిలో మెలఁగినవారును, అస్మత్పితామహులును అగు బ్రహ్మశ్రీ, కళాప్రపూర్ణ, మహామహోపాధ్యాయ వేదము వేంకటరాయశాస్త్రులవారు తమ యుషానాటకమును వారికి అంకితము గావించునెడ ముద్రించిన ప్రశంసావాక్యములు—"ఈ నాటకమును వీణాగానకళానారదులును, సాంగవేదములం దధీతులును, సర్వదర్శనములందు నదీష్ణులును, సంస్కృతప్రాకృతాంధ్ర ద్రావిడ కర్ణాట మహారాష్ట్రాంగ్లేయ గ్రీకులాటి నాద్యష్టాదశ భాషాలక్ష్యలక్షణాభిజ్ఞసార్వభౌములును, ద్రావిడభాషా పైలాలజీ దర్శన ప్రథమప్రవర్తకులును, మదరాస్ ప్రెసిడెన్సీ కాలేజీ పైలాలజీ ప్రాక్తనభాషామహోపాధ్యాయులును, బోధిసత్త్వకల్పులును అగు మత్సన్మిత్రరత్నంబు తాతవెల్లిమిరాదార్ శ్రీయుత శేషగిరిశాస్త్రులు ఎమ్. ఏ గారి కీర్తిమూర్తికి సమర్పించినాఁడను." అని.

ఈవిధముగా నిరంతరము శారదాదేవత నారాధించిన ఈమహనీయుని, అస్మత్పితామహుని నామధేయము నిరంతరము స్మరణీయము. వీరి యాంధ్రశబ్దతత్త్వము ఇంతకాలమునకు నాచే పునర్ముద్రిత మగుట మద్భాగ్యము. ఈ తాతగారింగూర్చినవృత్తాంతమంతయు నాకుం దెలిపిన మన్మాతులమహాశయులం కీ. శే. శ్రీ టి. ఎం. సుందరయ్యరుగారిని ఈసందర్భమున స్మరించెద.

మదరాసు
25 ఏప్రిలు 1948 } వేదము వేంకటరాయశాస్త్రి. M. A.

శ్రీ

పీ ఠి క

తెనుఁగు ద్రావిడభాషలలో మిక్కిలి సుందరమయినది. కావ్యాలంకారపురాణాద్యనేకవిషయములలోను జ్ఞానప్రదములయిన బహు గ్రంథములఁగలిగి విద్యాభ్యాసవ్యవహారములకు మిగుల నుపయోగమయినది యని యందఱికిని జక్కఁగా దెలిసియున్నది. ఇతర ద్రావిడభాషలకంటె నధికవ్యాప్తి కలిగి అనేకదేశములలో వాడఁబడుచున్నది. చేరచోళపాండ్యదేశముల రాజులు బలహీనులయి యుండునపుడు విజయనగరమందు ఏలుచుండిన రాజులు దక్షిణమునందు సకలదేశములను దమ వశముచేసికొని ఏకచ్ఛత్రాధిపత్యముఁ జేయునపుడు ఆంధ్రదేశమునందలి ప్రజలు గుంపుగుంపులుగా దక్షిణ దేశమునకు వచ్చి అక్కడనే స్థిరముగా వసించినారు. ఇట్టి యనేక కారణములచే నాంధ్రభాష బహుదేశములందు వ్యాపించెను. ఈగొప్పభాషను వ్యవహరించువారలలో ననేక కవులును పండితులును శాస్త్రజ్ఞులు నుండిరిగాని, ఎవ్వరును భాషకుఁదగిన శుద్ధమయిన వ్యాకరణమును రచింపరయిరి. దీనికి కారణము ఆకవులును పండితులును శాస్త్రజ్ఞులును సంస్కృతభాషయందు పరిశ్రమముచేసి యాభాషయందు వ్రాయఁబడిన గ్రంథములనే పాఠప్రవచనముల మూలముగా నుపయోగించుచువచ్చిరి. ఆంధ్రభాషకు ప్రాచీనము

లయిన వ్యాకరణములు రెండుగలవు; వానిలో నొకటి ఆంధ్ర భాషకు ప్రథమకవియైన నన్నయభట్టారకులచేతను మఱియొకటి అథర్వణాచార్యులచేతను రచియింపఁబడెను. వెనుకటికాలము నందు అనేకపండితులు వ్యాకరణములు రచించినారు. వానిలో ననేకములు ముద్రింపఁబడి యున్నవి, కొన్ని గ్రంథములు ముద్రింపఁబడక వ్రాఁత పుస్తకములలో నగపడుచున్నవి. వీనిలో ముఖ్యమయినది ఓల్డుకాలీజు పండితులయిన పట్టాభిరామశాస్త్రులచే రచియింపఁబడినది. ఇది రాజకీయపూర్వదేశీయలిఖితపుస్తకశాలలో (Govt. Oriental MS. Library) కాకితపు బుస్తకములో వ్రాయఁబడియున్నది. ముద్రింపఁబడి మిగుల వాడుకలో నుండునవి, పరవస్తు చిన్నయ్యసూరిగారిచే రచియింపఁబడిన బాలవ్యాకరణము, వెంకయ్యగారి వ్యాకరణము. పైజెప్పిన అన్ని వ్యాకరణములును ఒకదారినే యవలంబించినవి; ఆది వైయాకరణులయిన నన్నయభట్టారకుల వ్యాకరణమును ఆధారముగాఁగొని రచియింపఁబడినందున మూలగ్రంథమునందుండు భ్రంశములన్నియు వానియందు నున్నవి. నన్నయభట్టారకులే శబ్దస్వరూపములను జక్కఁగఁ దెలిసికొనక బుద్ధికిఁదోఁచినట్లు లక్షణములను జెప్పినారు. వారుభ్రమించి చెప్పిన విషయములను ఇతర వైయాకరణులును ఒప్పులుగానే గ్రహించి తమతమ గ్రంథముల నొనరించినారు.

అఱవమునందును కన్నడమునందును శబ్దలక్షణములను జెప్పినవారలు తఱుచుగా శబ్దస్వరూపములను విమర్శించి లక్షణ

ములు చెప్పియున్నారు. కావున వారి గ్రంథములలో భ్రాంతి ములు మెండుగాఁ గానంబడవు.

ఈ ప్రసక్తియందు లక్షణశబ్దముయొక్క అర్థమును కొంత విచారింపవలయును. లక్షణమనఁగా ఒక వస్తువుయొక్క సత్యమయిన స్వరూపమును దెలుపునట్టి వాక్యము; ఇది రెండు విధములు, కాల్పనికము, వాస్తవము. ఉదాహరణము: 'పోవు తెంచు' అను సమస్తధాతువు 'పోవు' 'తెంచు' అను పదముల వలన వచ్చెను. పోవు - 'పోవుట', తెంచు - స్వార్థమునందు వచ్చినది, అనఁగా 'పోవుట' అని యర్థము; ఈలక్షణము కాల్ప నికము, వాస్తవము కాదు. 'పోవు తెంచు' అనుపదములోనుండెడి 'తెంచు' అను ఉత్తరపదము ఖండనార్థకమయిన తెంచుధాతు వయినయెడల దానికి తుమున్నంతరూపము 'తెంపఁ' అని కావ లయును; అట్లు కాదు, 'తేరఁ' అని అగును; కాఁబట్టి 'పోవు తెంచు' అను సమస్తధాతువు 'పోవు తెచ్చు' అనుదాని వికా రము కావలయును. ఈ కారణమువలన ఖండనార్థకమయిన 'తెంచు' ధాతువుపోవు ధాతువుతోఁ జేరుట చేత 'పోవుతెంచు' పదము పుట్టుననుట కాల్పనిక లక్షణము. పోవు, తెచ్చు అను ధాతువులు చేరి పోవు తెంచు అయినవి యని చెప్పుట వాస్తవ లక్షణము. ఇట్లే 'చేసితిని' అను క్రియాపదమును చేయు+ఇ+ తి+ని అని విభజించి, ఇ భూతార్థక ప్రత్యయమనియు, ని ఉత్తమ పురుషైకవచన ప్రత్యయమనియు తి వర్ణకంబనియు చెప్పుట కాల్పనికలక్షణము, అవాస్తవము. చేసితిని=చేయు+ఇత్+ఇన్+

ఇ అనుట వాస్తవలక్షణము; ఏలయనిన, దానికి సరియైన ద్రవిడ కన్నడ పదములు క్రమముగా శెయ్దేన్, గెయ్దైన్ అనునవి. శెయ్దేన్=శెయ్+ద్+ఏన్, గెయ్దైన్=గెయ్+ద్+ఎన్. వీనిలో శెయ్, గెయ్ ధాతువులు; ద్ భూతార్థక ప్రత్యయము; ఏన్, ఎన్ ఉత్తమపురుషైకవచనప్రత్యయములు. అఱవపదమగు 'శెయ్దేన్' అనునది తెనుఁగునందు 'చేయింతిని' అనియయి యకారమునకు సత్వముగాఁగా 'చేసితిని' అని అయినది. అఱవమునందు హలంతమయిన పదము తెనుఁగునరాఁగా దాని కడపట అ, ఇ, ఉ, అను అచ్చులలో నొకటి చేర్పఁబడును. ఈవిధిచేతను ఇకారము చేర్పఁగా శెయ్దేన్+ఇ=చేయిదిని=చేసితిని అని రూపభేదమువచ్చెను. పై శెప్పిన వ్యుత్పత్తులను క్రిందవ్రాసి పోల్చి చూడవలయును.

తె.	చేయు	+	ఇ+తి	+	ని	=	చేసితిని
అ.	శెయ్	+	ద్	+	ఏన్	=	శెయ్దేన్
క.	గెయ్	+	ద్	+	ఎన్	=	గెయ్దైన్

తెనుఁగుపదమందున్న ని అనునక్షరములోని ఇకారము ఉచ్చారణార్థము చేర్పఁబడినది. అదిపోఁగా నకారము మిగిలియున్నది. ఈ నకారము ఎన్ అను ఉత్తమపురుషైకవచనప్రత్యయముయొక్క భాగము. ఈ ఎన్ ప్రత్యయమే తెనుఁగునందు ఇన్ అయినది; కావున భూతార్థకప్రత్యయము ఇత్ అను దానిని వేఱుచేసి ఇన్ అనుదానిని ఉత్తమపురుషైకవచన ప్రత్యయమని చెప్పవలయును. అఱవపదముయొక్క ద్ అనుభూతా

ర్థక ప్రత్యయమునకు సమమయిన ఇత్ అనుదానిని భూతార్థక ప్రత్యయముగా గ్రహింపవలయును. ఇట్లే సంస్కృతమునందు పతిత, కృత, మ్లాన అను వానియందు త ప్రత్యయము కేవలము గాను, ఇకారాగమముతోఁజేరి ఇత అనియు, తకారమునకు నకారాదేశము రాఁగా, న అనియు వచ్చును.

ఇదిగాక,

మ్రాఁకులు ... (అ. మరజ్గళ్, క. మరంగళ్)
కొలంకులు } ... (అ. కుళజ్గళ్
కొలఁకులు } ... క. కుళంగళ్).

అను నీ పదములలో బహువచన ప్రత్యయము కులు అనునదియేగాని ఉలు అనునది కాదు. ఉలు అనుదానిని తప్పుగాఁ బ్రత్యయమని గ్రహించుటచేత మ్రాఁను, కొలంకు, కొలఁకు అని భాషలో లేని అపశబ్దములు వైయాకరణుల యజ్ఞానముచేత నేర్పడినవి.

ఈలాగుననే ఆంధ్ర పండితులు అర్ధానుస్వార శకటరేఫముల యొక్క కారణములను తెలిసికొనక అవియుండవలసిన పదములలో వానిని విడిచిపెట్టియు అవి లేనిపదములలో* వానినుపయోగించియు భాషలో లేని తాలుమాలులను తెచ్చికొన్నారు. ఇట్లుండుటవలన నర్ధానుస్వార శకటరేఫములు అనావశ్యకమని వానిని విడిచి పెట్టెడి యాధునిక పండితులపై దోషము చెప్పుటకు అవకాశము లేకయున్నది.

* అర్ధానుస్వారతత్త్వమును జూడుము.

ఆంధ్రభాషా వైయాకరణులు ఇట్లు వ్యాకరణములో ప్రక్రియలందు మాత్రమె తప్పినవారు కారు. వ్యుత్పన్న శబ్దము యొక్క స్వరూపములను సరియైనము తెలిసికొనక వానిని యథేచ్ఛముగా మార్చి విరూపము చేసి ఉపయోగించినారు.

ఇట్లు అనేక విషయములలో తెనుఁగు వ్యాకరణము లందు శబ్దస్వరూపములకు విరుద్ధమయి కేవల కాల్పనికలక్షణము లను చెప్పియుండుటచే నవి బాలురకు జ్ఞానప్రదములును ఉప యుక్తములును గావు. అదియునుంగాక నన్నయభట్టారకుల యాంధ్రశబ్దచింతామణి, చిన్నయ్యసూరిగారి బాలవ్యాకరణము మొదలయిన గ్రంథములందు పాణినీయవ్యాకరణపరిభాషల ననుసరించి శబ్దలక్షణములను సూత్ర రూపములయిన అతి లఘు వాక్యములచేఁ జెప్పియుండుటచే నవి బాలురకు మాత్రము గాదు ఉపాధ్యాయులకును దురవగాహమనుటకు సందియము లేదు ప్రాచీనకాలమునందొక్కొక విషయమును దెలిసికొని ఆ విషయమునందు వ్రాయఁబడియుండు గ్రంథములను మాత్రము చదువుచుండిన పండితులకు తమకాలమంతయు గడపుటకు అట్టి గ్రంథములు ఉపయుక్తము లే. ఈకాలమునందు ఉపయుక్తము లయిన అనేక విషయములను దెలిసికొనుట జనుల జీవయాత్రకు ఆవశ్యకముగా నుండఁగా వ్యాకరణమును మాత్రము చదువుచు అధికకాలముఁ గడుపుట ఎట్లు ?

నన్నయ్యభట్టారకుల వ్యాకరణమును అథర్వణాచార్యుల వ్యాకరణమును సంస్కృతమునందు వ్రాయఁబడియున్నవి.

చిన్నయ్యసూరి బాలవ్యాకరణము తెలుఁగున వ్రాయఁబడియుం డినను పైఁజెప్పిన వ్యాకరణములవలె పాణినీయవ్యాకరణపరి భాషలను అవలంబించి లక్షణములను జెప్పుటచే దానిని జదువు టయు బోధించుటయు మిక్కిలి కష్టముగానున్నది. ఈ వ్యాకర ణముల రీతిని జూడగా నవి సంస్కృత భాషయందు వ్యుత్పత్తి గలిగి పాణినీయ వ్యాకరణముఁ జదివిన పండితులకుమాత్రము ఆంధ్రభాషా స్వరూపమును దెలుపుటకు వ్రాసినట్లు ఎల్లరకుఁ దెలియవచ్చును. ఈ విషయమునకు ఒక యుదాహరణము నిత్తును.

(౧) జిత్తు అనఁగా జకారము ఇత్తుగాఁగలిగినది.

(౨) ఇత్తు అనఁగా నొకకార్యమును దెలుపుటకు ప్రత్యయముతోఁ జేర్చఁబడు అక్షరము. ఈ సంగతిని పాణినీయవ్యాకర ణములవలనఁ దెలిసికొనవలయును. ఇత్తుల కార్యమును దెలిసికొని వానిని ప్రత్యయములనుండి ఎత్తివేయవలెను.

జిత్తులయిన ప్రత్యయములు ఎవియనఁగా,—

లజి (చిన్నయ్యసూరి వ్యాకరణమునఁ క్రియాప్రకరణములో ౭-వ సూ. చూడుము)

కలజి (౧౯-వ సూ. చూ.)—చేయఁగల.

ఉజి (3౨-వ సూ. చూ.)—చేయుదుము.

వుజి } (3౪-వ సూ. చూ.) { —చేయవు, చేయరే, చేయుదువు,
దుజి } { —చేయుదురు.

మిజి (3౬-వ సూ. చూ.)—చేయమి.

కజి (3౯-వ సూ. చూ.)—చేయక.

నుజీ (౪౦-వ సూ. చూ.)—చేయను, చేయన్.

కలజీ (౪౫-వ సూ. చూ.)—చేయఁగల.

నిజీ (౪౭-వ సూ. చూ.)—చేయని.

బడుజీ (౪౯-వ సూ. చూ.)—చేయఁబడు.

౨౦-వ సూత్రముచే జీకారము ఇత్తుగాఁగల ప్రత్యయము రాఁగా ధాతువుయొక్క తుది యుకారమునకు అకారాదేశము వచ్చును.

౭-వ సూత్రముచే చేయుధాతువునకు లజీప్రత్యయము రాఁగా

౧ చేయు + లజీ అని నిలుచును.

పైఁజెప్పిన (౨) విధిచే జీకారమును ఎత్తివేసి లకారమును మాత్రము ప్రత్యయముగా గ్రహింపవలయు.

చేయు+లజీ అనుదానియందు జీ అను ఇత్తుఁచేఁ దెలుపఁబడు కార్యమయిన ధాతువుయొక్క తుది యుకారమునకు అకారాదేశమును చేయఁగా,

౨ చేయ+ల అని నిలుచును.

౩ ౮-వ సూత్రముచే

పైఁజెప్పిన లప్రత్యయమునకు

ఏకవచనమున—డుజ్, వు, ను

బహువచనమున—రు, రు,ము

అను నీప్రత్యయములు ఆదేశములు కాఁగా

౪	చేయ + డుజ్	...	చేయ + రు
	చేయ + వు	...	చేయ + రు
	చేయ + ను	...	చేయ + ము అని నిలుచును.

జెత్తు బిందుపూర్వకంబగు. (౧౯-వ సూ. తత్సమపరిచ్ఛేదము)

ఈసూత్రముచే,

౫. చేయు + డుజ్ చేయ + ండు అగును.

ప్రకృతిప్రత్యయములను జేర్చివ్రాయఁగా

చేయండు ... చేయరు

చేయవు ... చేయరు

చేయను ... చేయము అనివచ్చును.

ఈ పైఁజెప్పిన వ్యతిరేకక్రియలకు క్రిందువచ్చువిధం బున వ్యాకరణలక్షణములనుజెప్పిన నతి సులభముగానుండును.

విధి ౧. వ్యతిరేకపూర్ణక్రియలకు, అండు—అరు, అవు—ఆరు, అను—అము, ప్రత్యయములు.

విధి ౨. వ్యతిరేకక్రియలకు సామాన్యసూత్రము
వ్యతిరేక క్రియలలో భావక్రియలోని ప్రత్యయము యొక్క ఆదిహల్లునకు పూర్వము అకారముఁ జేర్ప వలయు. ఈ అకారము వ్యతిరేకద్యోతకము.

చేయు + అ + వ + వాఁడు = చేయండు. ఇట్లు చేయరు మొదలయినవి వచ్చును.

చేయు + అ + క = చేయక; వ్యతిరేకక్త్వార్థకము. చేసి, చేయుచు అనువానికి వ్యతిరేకరూపము.

చేయు + అ + ని = చేయని; వ్యతిరేకనామ విశేషణము. చేసిన, చేయుచున్న, చేయున్ అను వానికి వ్యతిరేకరూపము.

చేయు + అ + మి = చేయమి. వ్యతిరేకభావనామములగు చేసినమి (అ. శెద్దుమై), జేయుచున్నమి (అ. శెగ్గిున్నమై) అనువాని వ్యతిరేకరూపము.

చేయుచ అనునది భవిష్యదర్థకవిశేషణము, కన్నడము నందు గెయ్యువ అనుదానికి సమము. వాఁడు సర్వనామము. అందు అని యగును. చేయువవాఁడు చేయువందు అని వికార మును జెందును. వ్యతిరేకార్థక ప్రత్యయమయిన అకారము భవి ష్యదర్థక వకారమునకు మునుపు చేర్పఁబడెను. వాఁడు అను సర్వనామము అందు అయి సర్వనామార్థమునువిడిచి కేవలపుం లింగైకవచన ద్యోతకమయిన ప్రత్యయమగును. ఈవివరమును వ్యతిరేకక్రియాప్రకరణమునందు చూడుము.

ఇట్లు శబ్దస్వరూపములను అనుసరించి యుండెడు వాస్తవ లక్షణములచే శబ్దములను విశదముగాఁ దెలిసికొనుట ఎంత సులభము! ఎంత లాభకరము!

పైఁజెప్పినక్రియలలో ప్రకృతి ప్రత్యయములకు నడుమ వచ్చెడు అకారము వ్యతిరేకద్యోతకము.

౩౨, ౩౪, ౩౬, ౩౭, ౩౯, ౪౦, ౪౬, ౪౭, ౪౯-వ సూత్రములకు లక్ష్యమయిన చేయకుము, చేయవె, చేయరె, చేయకువె, చేయకురె, చేయమి, చేయక, చేయక—చేయచు, చేయఁగల, చేయని, చేయఁబడు ఈక్రియల స్వరూపము వానితోఁబోల్పఁబడిన ద్రవిడకన్నడపదములచే విశదమగును.

చేయకుమా	(అ. శెయ్యఱ్క)
చేయవె	(అ. శెయ్యాయ్, క. గెయ్యాయ్)
చేయరె	(అ. శెయ్యార్, క. గెయ్యార్)
	(అ. శెయ్యీర్, క. గెయ్యీర్)
చేయకు } చేయకురె }	(అ. శెయ్యఱ్క)

* చేయుట – చేయుటను (అ. శెయ్యల్, క. గెయ్యల్)

చేయని (అ. శెయ్యాద, క. గెయ్యద)

* చేయంబడు
చేయఁబడు { అ. శెయ్యప్పడు / అ. శెయ్యల్పడు } క. గెయ్యల్పడు

* చేయంగల
చేయఁగల (అ. శెయ్యలుళ్ళ, క. గెయ్యలుళ్ళ)

చేయుమి (అ. శెయ్యామై.)

చేయక (అ. శెయ్యాద, శెయ్యాదు.)
(క. గెయ్యద, గెయ్యదె.)

ఇచ్చట నక్షత్రపుగుఱుతు లేని క్రియాపదములలోని ధాతువు తుదియకారము. వ్యతిరేకద్యోతకమనియు మిగిలిన క్రియాపదములలోని అకారము అట్టిదిగాదనియు వాని ప్రక్కలో నియ్యఁబడిన ద్రావిడ కన్నడపదములవలనఁ దెలిసికొనవచ్చును. అట్లుండఁగా ధాత్వంతో కారమునకు అకారము ఆదేశమగునని వ్యతిరేకద్యోతకాకారమునకును వేఱు ఆకారమునకును భేదము లేక విధించుటచేత సంశయమును భ్రాంతియుఁ గలుగునుగాని వివేకము కలుగదు.

ఇట్లే "ముజ్ జేత్తులు ముత్తురాఁబడు" అనునది మొదలయిన సూత్రములచే జేత్తులకుఁ జెప్పఁబడిన విధులను ఈ వ్యాకరణమునందుఁ జెప్పఁబడిన విధులతోఁ బోల్చి చూచిన యెడలఁ బ్రాచీన వ్యాకరణము లెంత దురవగాహములనియు,

ఈగ్రంథము ఎంత సులభమనియు, పండితులకుఁ దెలియ వచ్చును.

పైఁజెప్పినవానిలో సారాంశ మేమనిన శాస్త్రముయొక్క ముఖ్యోద్దేశము చెప్పవలసిన విషయములను సులభముగాఁ జెప్పుట. అట్లు చెప్పక మిక్కిలి దురవగాహమయిన పదముల తోను వాక్యములతోను పారిభాషికనిబంధనలతోను చెప్పఁ బూని, సులభముగాఁ దెలియఁదగిన విషయమును మఱుఁగు పెట్టినయెడల శాస్త్రోద్దేశము నెఱవేఱునా? రెండవది, చెప్పవల సిన శబ్దలక్షణములను శబ్దస్వరూపముల ననుసరించి చెప్పక స్వరూపములకు విరుద్ధములును భ్రాంతికరములును అయిన అపలక్షణములను చెప్పెడు విధి విధియగునా? అట్టివిధులు మెండుగాఁ గలిగిన శాస్త్రము శాస్త్రమగునా?

ఒక్కొకపదముయొక్క స్వరూపమును దెలిసికొనుట ఎట్లు ఆవశ్యకమో అట్లె వ్యుత్పన్నపదములయొక్కయు విభక్తి రూపములయొక్కయు అవయవాంశములను దెలిసికొనుట యావశ్యకము. పోవుచున్నాను, వచ్చుచున్నాను అనునవి స్వరూపములు; పోసాను, వస్సాను అనునవి అపశబ్దములని తెలిసికొనవలయు. పోవుచున్నాను=పోవు+చున్న+ఆను; వచ్చు చున్నాను=వచ్చు+చున్న + ఆను అని విభజింపవలయు. పోవు చున్నాను=పోవు+చు+ఉన్న+ను; వచ్చుచున్నాను = వచ్చు+చు + ఉన్న + ను అని వ్యాకరించుట స్వరూపవిరుద్ధలక్షణము.

చేయక (అ. శెయ్యాద, క. గెయ్యద) = చేయు + అ + క; అకారము వ్యతిరేకద్యోతకము, కకారము నామవిశేషణ ప్రత్యయము. ఇట్లుచెప్పక కకారము భావార్థకము, అకారము దానికి మునుపు నిరర్థకముగా వచ్చినదని చెప్పుట స్వరూప విరుద్ధలక్షణము. రాక, పోక అను భావనామములందు క ప్రత్యయముగలదు. పూనిక, తేలిక అనుభావనామములందు కప్రత్యయమును కకారమునకు పూర్వము ఇకారాదేశమును గలవు. భావార్థక కప్రత్యయమునకు పూర్వము అకారాగమము తెనుఁగుభాషలోఁగాని ఇతర ద్రవిడ భాషలలోఁగాని రాదు. కాబట్టి చేయక అనుపదములో కకారము భావార్థక ప్రత్యయ మనియు అకారము దానికి మునుపు ఆగమముగా వచ్చినది యనియు చెప్పుట అశాస్త్రీయము.

ఇదియునుం గాక; కలజీ, పడుజీ ప్రత్యయములు పర మగునపుడు నుగాగమంబగు. ౨౦-వ సూత్రముచేతను జీత్తు పరంబగునపుడు ధాతువుయొక్క ఉకారమునకు అత్వము వచ్చును.

చేయుం + కలజీ = చేయు + అ + న్ + కల =

చేయన్ + కల = చేయంగల, అథవా చేయగల.

కల అనునది అనుబంధమగుటచే

చేయనుగలయని గాని
చేయన్గలయనిగాని } రాదు.

అట్లె చేయు + పడుజి = చేయఁ + అ + న్ + పడు

చేయంబడు, చేయంబడు.

ఈ వివరము చేత చెయఁబడు అను పదంబునకు నాల్గు అవయవములు ఏర్పడుచున్నవి. అది స్వరూపవిరుద్ధము.

చేయంబడు అను పదమునకు సమానము అరవమున శెయ్యప్పడు, శెయ్యప్పడు, కన్నడమున గెయ్యల్పడు, గెయ్య పడు అనునవి. వీనిలో శెయ్యల్పడు, గెయ్యల్పడు ప్రాచీన రూపములు. వానిని జూడఁగా నవి సమస్త ధాతువులని మనము దెలిసికొనవచ్చును. చక్కఁగాఁ బరిశీలించి చూడఁగా, శెయ్యల్, గెయ్యల్ నామములనియు, పడు ధాతువనియు శెయ్యల్ గెయ్యల్, 'చేయుట' పడు 'ఉత్పత్తియగుట' ఇతరులు చేయు పనిని దనయందుఁ గలిగియుండుట అనగా నితరుల వ్యాపారములకుఁ గర్మముగా నుండుటయని యర్థము. ఇట్లే తెనుఁగునందును చేయఁబడు అనుపదమునకు చేయన్ 'ఇతరులు చేయుట', పడు. 'తనయందుఁ గలిగియుండుట' అనఁగా నితరుల వ్యాపారమునకుఁ గర్మముగా నుండుటయని యర్థము. 'కుమ్మరవాని చేతఁ గడవ చేయఁబడుచున్నది' అనఁగాఁ గుమ్మరవాఁడు చేయుపనికిఁ గడవ కర్మముగా నున్నది యని యర్థము. ఇట్లు సులభమయిన అర్థము ననుసరించి చేయఁబడు అను పదమును చేయన్ పడు అను రెండవయవములుగా విభజించి, చేయన్ అనుదానిని భావనామముగాను పడు అనుదానిని దాని

తో సమస్తమయిన ధాతువుగాను గ్రహించునది ఎంత సుకరము! ఇదియే వాస్తవ లక్షణము. దానిని నాల్గవయవములు గలిగినదిగా గ్రహించుట అశాస్త్రీయము; స్వరూపవిరుద్ధము. ఇట్టి శాస్త్రములను ఎంత చదివినను మనుష్యునికి జ్ఞానము పుట్టదు. చక్కెరను భుజించునపుడు వేంపాకుముద్దయందు దానిని పెట్టి ఆవేంపాకు ముద్దను తినువారు లోకములో నెవరుగలరు? ఋజువుగా నుండు సమీపమయిన దారిని విడిచి నాలుగామడ దూరముచుట్టి కాలునొప్పి తలనొప్పులతోఁ బోవుటకు ఎవరు ఇచ్ఛింతురు? ఆంధ్రభాషావ్యాకరణములు ఇట్లుండుటఁబట్టి పాఠశాలలలోఁ జదువు బాలురకు ఎంత ప్రయాసము! ఉపాధ్యాయులకు ఎంత ప్రయాసము! ఇంత ప్రయాస సాధ్యములయిన వ్యాకరణములను కష్టపడి చదివినను, చదివినదానిని జ్ఞప్తియందు ఉంచుకొనుట దానికంటెఁ గష్టతరమగుటచేఁ జదివినదంతయు నుపాధ్యాయులకే సమర్పితమగును.

ఈ కారణములచేఁ దెనుఁగుభాషకు మంచి వ్యాకరణము లేకయున్నది. తెనుఁగు, అరవము, కన్నడము, మళయాళము ఈ నాలుగుభాషలనుఁ జక్కఁగాఁజదివి ఒక్కొకభాషయందుండెడు పదములను వ్యాకరణప్రక్రియలను ఇతరభాషలలో నుండు వానితోఁబోల్చి ప్రకృతిప్రత్యయాద్యవయవములను వానిమార్పులనుఁ బరిశీలించి ఈవ్యాకరణమును అనేక సంవత్సరములకుముందు రచియించితిని; దానిని పండితులతోఁ జర్చించుచును, ఎఫ్. ఎ., బి. ఎ. తరగతులయందు బాలురకు బోధించి

వారి యాక్షేపములకు సమాధానముఁ జెప్పుచును, కాలక్రమమున తెలియవచ్చిన దోషములను దిద్దుచును, గ్రంథమును పలుమాఱు శోధించియుండుటఁబట్టి అది యందఱకును ఉపయుక్తమగునని నాకుఁ దోఁచినదానిచే దానిని ముద్రించి విద్వాంసులకు సమర్పించియున్నాను. ప్రాచీన వ్యాకరణములందు దోషములు నాకుఁ దోఁచినట్లు ఈవ్యాకరణములోని దోషములు పండితులకుఁ దోఁచినయెడల వారు నాకుఁ దెలియఁ బఱతురని ప్రార్థించెదను. అట్లు తెలుపు వారలకు మిగులఁ గృతజ్ఞతఁ దెలిపి స్ఖాలిత్యములను దిద్ది ఈగ్రంథమును జక్కఁ జేసికొనుదును.

18[illegible]6-సంII
ఏప్రిల్ 28-వ తేది.

శేషగిరిశాస్త్రి.

శ్రీ

ఆంధ్రశబ్దతత్త్వము

సంజ్ఞా ప్రకరణము.

1. ఆంధ్రభాషలోని పదములు తత్సమము, తద్భవము, దేశ్యము అని మూఁడు విధములు కలిగినవి.

2 తత్సమము సంస్కృత ప్రాకృతములనుండివచ్చి అక్షర భేదములేక ఉపయోగింపఁబడునది. పదాంతమునందు ప్రత్యయములు చేరునపుడు సంధిచేత వచ్చు వికారములును, ప్రత్యయములులేకయే వచ్చు వికారములును ఉండవచ్చును.

ఉ. దూత, హరి, శ్రీ, రమ, లత, రాముఁడు, కృష్ణుఁడు, విష్ణువు, శంభుఁడు, గురువు, తరువు, విధాతృఁడు, హనుమంతుఁడు, అంగిరుఁడు, అంగిరసుఁడు, మొదలయినవి.

తెనుఁగు.				సంస్కృతము.
దూత	...	...	...	దూతః
హరి	...	...	...	హరిః
శ్రీ	...	...	...	శ్రీః
రమ	...	...	...	రమా
లత	...	...	...	లతా

ఈ పదములయందు సంస్కృత పదములయొక్క అంతమందుండు సర్గములు లోపించినవి. దీర్ఘములు హ్రస్వములు అయినవి.

రాముఁడు	...	...	రామః
కృష్ణుఁడు	...	...	కృష్ణః
విష్ణుఁడు	...	...	విష్ణుః
శంభుఁడు	...	...	శంభుః
గురువు	...	...	గురుః
తరువు	...	...	తరుః
విధాతృఁడు	...	...	విధాతృ
హనుమంతుఁడు		...	హనుమన్త్
అంగిరుఁడు / అంగిరసుఁడు	}	...	అంగిరస్.

రాముఁడు, కృష్ణుఁడు:—ఈ పదములయందు సంస్కృత పదాంతమునందుండు విసర్గమునకు లోపమును, పుంలింగ ప్రథమైకవచన ప్రత్యయమైన ఉండు ప్రత్యయమును, పదాంతముననుండు అకారమునకు లోపమును వచ్చియున్నవి.

విష్ణుఁడు, శంభుఁడు:—ఈ పదములయందు సంస్కృత పదముల యొక్క అంతమునందుండు విసర్గమునకును తత్పూర్వమయిన ఉకారమునకును లోపమురాఁగా ఉఁడు ప్రత్యయము చేరియున్నది.

గురువు, తరువు:—ఈ పదములయందు విసర్గలోపమును, ఉ ప్రత్యయమును, పదాంతమునందుండు ఉకారమునకును ప్రత్యయోకారమునకును మధ్యమున వకారాగమమును * వచ్చియున్నవి.

విధాతృఁడు:—ఈ పదము విధాతా అను పదముయొక్క ప్రాతిపదికమైన విధాతృ అనుదానికి 'ఉఁడు' ప్రత్యయము చేర్చి ప్రత్యయోకారమునకు లోపము చేయుటచే సిద్ధించునది.

---

* సంధిప్రకరణము చూడుఁడు.

హనుమంతుఁడు, అంగిరసుఁడు:—ఈపదములును పైఁజెప్పినవాని పలెనే సిద్ధించునవి. హనుమంత్, అంగిరస్ అనునవి తెనుఁగునందు ప్రాతిపదికము. 'అంగిరుఁడు' అను పదంబునందు ఉఁడు ప్రత్యయము చేరఁగా అంగిరస్ శబ్దముయొక్క తుదియందుండు అస్ అనుదానికి లోపము.

ఇవి సంస్కృతసమములు.

'ప్రాకృతమనఁగా' ప్రకృతివలనఁ బుట్టినది. ప్రకృతి సంస్కృతము. ఈ భాష సంస్కృత నాటకముల యందుపయోగింపఁబడునది.

తెనుఁగు.		ప్రాకృతము.		సంస్కృతము.
అగ్గి	...	అగ్గీ	...	అగ్నిః
రాణి	...	రాణీ	...	రాజ్ఞీ
తంతి	...	తన్తి	...	తన్త్రీ
సిరి	...	సిరీ	...	శ్రీ
విన్నాణము...		విణ్ణాణమ్	...	విజ్ఞానమ్

విన్నాణము:—ఇది ప్రాకృత పదమునకు ఉ ప్రత్యయము చేర్చుటచే వచ్చినది. విన్నాణమ్+ఉ=విన్నాణము.

ఇవి ప్రాకృతసమములు.

3. తద్భవము సంస్కృత ప్రాకృతమువలనఁ బుట్టినది.

తె.			సం.
సాయము	...	...	ఉ. సహాయః
సామి	...	...	స్వామి
సాదనము	...	...	సాధనమ్
గారాబము	...	...	గౌరవమ్
బస	...	...	వాసః
బసవఁడు	...	...	వృషభః

కందుఁడు ... ... స్కన్దః
ఓలి-'వరుస.' ... ... ఆవళిః

4. దేశ్యము ఆంధ్రదేశవ్యవహారసిద్ధమైనది. ఇది ద్రావిడ కర్ణాటకభాషలనుండి వికృతమయ్యు నవికృతమయ్యు వచ్చినదియు, ఆంధ్రదేశముననే కలిగినదియు అని రెండు విధములు గలది అగును.

తె. అ.

పడమర:—పడువానమ్ = పడు - 'అస్తమించునట్టి,' వానమ్ - 'ఆకాశము;' 'సూర్యుఁడు అస్తమించునట్టి యాకాశము:' అనఁగా 'పశ్చిమదిక్కు.' మలయాళములో పడిఞ్ఞాఱు = పడు ఞాయిఱు, పడు - 'అస్తమించునట్టి', ఞాయిఱు - 'సూర్యుఁడు', 'అస్తమించెడు సూర్యుఁడు,' అనఁగా 'పశ్చిమము.'

నలువ:—నాల్ వాయ్ = 'నాలుగు నోళ్లుగలవాఁడు', 'బ్రహ్మ'.

కాలువ:—కాల్ వాయ్=కాలు-'ప్రవహించు', వాయ్ - 'మార్గము.'

కైదువు:—కైతుప్పు=కై - 'చేయి', తుప్పు - 'ఆయుధము', 'చేతి యాయుధము.'

కొడవలి:—కొయ్ వాళ్=కొయ్ - 'కోయునట్టి', వాళ్ - 'కత్తి'.

కోవెల, కోయిల, } కోయిల్ = కో - 'రాజుయొక్క', ఇల్ - ఇల్లు, 'రాజు నగరు'; 'దేవాలయము.'

కాణాచి:—కాణియాట్చి=కాణి - 'నేల', ఆట్చి - 'స్వామ్యము.'

నూయి. నుయ్యి. } —నుఴై* - 'ద్వారము'.

గొయ్యి:—కుఴి - 'పల్లము', 'గుంట'.

---

* అరవమునందలి ఴ కు బదులు 'ఱ' ఇందుపయుక్తము.

ఖుగ్గ: —పొయ్గై - 'సరస్సు'.

గ్రొయ్యి:—కుటి - 'పల్లముగు.'

వ్రయ్యి:—విరి - 'పగులు'.

గాలి: —కాల్; ప్రాచీనమయిన యీ అరవపదము సాధారణభాషలో కాట్రు * అని మాఱి వచ్చును.

చీలం: —కీల్.

చినుఁగు: —కిఴి.

గిలుబు: —కళవు 'దొంగతనము.'

గెలివి: —కళిప్పు 'ఉల్లాసము.'

గుదుసు: —కుటి 'వర్తులము.'

తె.	క.

కెలసము: —కెలసవు, అ. కిరియై, సం. క్రియా. యాకు రత్వము.

మాట: —మాతు.

గండఁడు: —గండను, అ. కణవన్ - 'పతి.'

మిండఁడు: —మిండను.

ఎచ్చరిక: —ఎచ్చరికె, ప్రా. క. ఎఱుతరువికె. ఎఱుతరు - 'లేయు', ఇకె- భావనామప్రత్యయము; ఎచ్చరికె - 'లేచుట.'

ఎంగిలి: —ఎంజలు, అ. ఎంజల్, ఎచ్చిల్ - 'ఉచ్ఛిష్టము.'

తండ్రి: —తందెయరు, అ. తందైయర్.

క్రోతి: —కోడగితి - 'అఁడుకోతి.' ఓకారము దకారమునకు ముందు వచ్చి అకారమునకు ఆదేశమాయెను. గికారలోపము, దకారమునకు రత్వము.

---

* అరవపదమునందువచ్చెడు అన్వయము కొంచెము ఎచ్చుతక్కువగా తద్వయమువలెనె పలుకుచునది. శుద్ధోచ్చారణమును అరవము దెలిసినవారు ఉచ్చరింపఁగా విని తెలిసికొనవలయును.

5. లక్షణ విరుద్ధములయిన పదములు గ్రామ్యములు.

ఉ. వస్తాయి, పోతాయి, ఉండాయి, తింటాయి.
వస్తాది, పోతాది, ఉండాది, తింటాది.
చేశాడు. వేశాడు. తీశాడు.

గ్రామ్యము.		సలక్షణము.
వస్తాయి, వస్తాది	...	వచ్చుచున్నది
పోతాయి, పోతాది	...	పోవుచున్నది
ఉండాయి, ఉండాది	...	ఉంటున్నది
తింటాయి, తింటాది	...	తినుచున్నది
చేశాడు	...	చేసినాఁడు
వేశాడు	...	వేసినాఁడు
తీశాడు	...	తీసినాఁడు

6. అచ్చులు తమంతటనే యుచ్చరింపఁబడునవి. (అ, ఆ మొదలయినవి) వీనికి స్వరములనియు పేరు.

7. హల్లులు అచ్చుయొక్క సాహాయ్యముచేత నుచ్చరింపఁబడునవి. (క, చ, ట, త, ప, మొదలయినవి.) వీనికి వ్యంజనములనియు పేరు.

8. మాత్ర ఒక ఱెప్పపాటు కాలమున నుచ్చరింపఁబడునట్టి యక్షరముయొక్క కాలప్రమాణము.

9. హ్రస్వము ఒకమాత్ర కలిగిది.

10. దీర్ఘము రెండుమాత్రలు కలిగినది.

11. ప్లుతము మూఁడు మాత్రలు కలిగినది.

12. వర్ణము అచ్చులకును హల్లులకును సామాన్య నామము.

13. కారము ఒక్కొక్కవర్ణంబునకు స్వార్థమునందు వచ్చు ప్రత్యయంబు. (ఉ. అకారము, కకారము, ఇత్యాదులు.)

14 అక్షరము అచ్చునకును అచ్చుతోఁగూడిన హల్లునకును పేరు.

15 అత్తు, ఇత్తు, ఉత్తు, క్రమముగా అకారమునకును, ఇకారమునకును, ఉకారమునకును సంజ్ఞ.

16. కంఠ్యము కంఠమువలన నుచ్చరింపఁబడునది.

17. తాలవ్యము దవడవలన నుచ్చరింపఁబడునది. (తాలువు-దవడ)

18. మూర్ధన్యము నోటిలోని పైభాగమువలన నుచ్చరింపఁబడునది. (మూర్ధన్ - నోటిలోని పైభాగము)

19. దంత్యము దంతములవలన నుచ్చరింపఁబడునది.

20. ఓష్ఠ్యము ఓష్ఠములవలన నుచ్చరింపఁబడునది. (ఓష్ఠము - పెదవి.)

21. స్పర్శము దృఢమయిన స్పర్శము కలది.

22. అంతస్థము మధ్యముగా నుండునది.

23. ఊష్మము శ్వాసముతో నుచ్చరింపఁబడునది.

24. అనుస్వారము ఒక వర్ణముతోఁ జేర్చి యుచ్చరింపఁ బడినది. ఉ. ం ఁ.

25. విసర్గము విడువబడునది. ఉః.

26. లోపము ఉండినది లేకపోవుట.

27 ఆదేశము ఉన్నదాని స్థానమున వేఱొకటివచ్చుట.

28. ఆగమము లేనిది వచ్చుట.

29. ప్రత్యయము పదాంతావయవములయిన అండు, ఉండు మొదలయినవి.

30. బహుళము తఱుచు.

31. విభాష, వికల్పము విధి ప్రవృత్తి కలిగియు లేకయు ఉండుట.

32. ఉపధ అంత్యవర్ణమునకు పూర్వమయినవర్ణము.

33. ప్రాతిపదికము ప్రథమా ప్రత్యయములు చేరుటకు మునుపు ఉండు నామరూపము.

34 విభక్తి ప్రాతిపదికము ద్వితీయాదివిభక్తులు చేరుటకు మునుపు ఉండు నామరూపము.

35. అంత ప్రత్యయము ద్రవిడపదములు తెనుంగునకు వచ్చునపుడు అంతమునందు అర్థవిశేషము లేక, చేర్పఁబడెడు, అ-ఇ-ఉ మొదలయిన ప్రత్యయములు. ఉ.

తె.			అ.
నార	...	...	నార్
కాయ	...	...	కాయ్
వాయి	...	...	వాయ్
చేయి	...	...	కై
నేయి	...	...	నెయ్
కాలు	...	...	కాల్
తోలు	...	...	తోల్
ఏలు	...	...	ఆళ్
మిన్ను	...	...	విణ్
మన్ను	...	...	మణ్
మను	...	...	వాఴ్

క్రియా ప్రకరణము.

36. క్రియలకు పురుష లింగ వచనములు గలవు.

37 పురుషములు మూఁడు, ఉత్తమపురుషము, మధ్యమ పురుషము, ప్రథమపురుషము అని.

38, నేను, మేము, ఏను, నేము, మనము, ఇవి కర్తగా గలిగిన క్రియ ఉత్తమపురుషము. నీవు, ఈవు, మీరు, మీరలు, ఇవి కర్తగాఁ గలిగిన క్రియ మధ్యమ పురుషము. అన్ని నామములును, ఎవఁడు మొదలయిన సర్వనామములును కర్తగాఁ గలిగిన క్రియ ప్రథమపురుషము.

ఈ పురుషములను ప్రత్యయములచేతను, అర్థములచేతను తెలిసికొనవలయు. ఉ. నేను చేయుదును. ఈ క్రియలో 'ఉను' ప్రత్యయము ఉత్తమ పురుషమును చూపును. నీకు శుభంబు అగును. 'అగును' అను క్రియలో ప్రథమపురుషవాచకమయిన ప్రత్యయంబు లేదు. దానికిఁ గర్తయయిన 'శుభంబు' అను పదమువలన నది ప్రథమపురుషంబని తెలిసికొనవలయు.

లింగవచనములను గురించి చెప్పవలసిన సూత్రంబులను 'నామప్రకరణమునఁ' జూడుఁడు.

39. పురుష ప్రత్యయములు.

(౧) పుంలింగ ప్రత్యయములు.

ఏకవచనము.

* అండు, అఁడు, ఉండు, ఉఁడు.

ద్రవిడ ప్రత్యయము 'అన్' పుంలింగైకవచనము. దానికి 'ఉ' అను అంత ప్రత్యయమును చేర్పఁగా, 'అన్+ఉ' అని నిలుచును. ఈ రెంటికిని నడుమ 'డ'కారమును, 'న'కారమునకు బింద్వాదేశమును, అంతో కారమును పట్టి అన్ ప్రత్యయముయొక్క 'అ'కారమునకు పాక్షికముగా 'ఉ'కారాదేశమును రాఁగా, 'అండు ఉండు' అగును. పూర్ణబిందువునకు అర్ధానుస్వారము వైకల్పికముగ రాఁగా 'అఁడు ఉఁడు' అను ప్రత్యయములును సిద్ధించును.

---

* అ. అన్. ఈ ప్రత్యయము అండు మొదలయిన నాలుగు ప్రత్యయములకు మూలము. ఇది అరవమునందుండి తెనుఁగునకు వచ్చిన కొన్ని నామములందును వచ్చును. జీయంగారు = జీయన్+గారు. గారు పుంలింగబహువచనప్రత్యయము. నాయనింగారు = నాయన్+గారు (అ. నాయన్+గళ్), నాయన్ శబ్దమునకు వెనుక ఇకారాగమము రాఁగా, నాయనిగారు అని నిలిచినది. గారు ప్రత్యయముయొక్క గకారమునకు పూర్వముగ అనుస్వారాగమము రాఁగా, నాయనింగారు అని సిద్ధించెను. ఇట్లె అయ్యంగారు అను శబ్దమునందును అన్ ప్రత్యయము గలదు అయ్యంగారు = అయ్యన్+గారు. ఈ తెనుఁగు పదము అరవమునందు లౌకిక ప్రవృత్తి గలిగిన వైష్ణవులకు బిరుదమయ్యె. ఈ శబ్దమువలె అమ్మంగార్, అప్పంగార్, అత్తంగార్, అణ్ణంగార్, అనుపదంబులు అరవమునందు కల్పింపఁబడినవి.

దాసర్ అను పదము దాసరి అని వికృతమయినట్లు, దాసన్ అను పదము దాసని అని వికృతమయ్యె. దాసనివాఁడు అనఁగా దాసుఁడయిన వాఁడు అనియర్థము. దాసానిపువ్వు అనగా దాసుఁడు దేవాలయమునకుఁ జేరిన తోఁటలో భగవత్పూజకుఁగాను పైరు చేసిన పువ్వు. దాసనివాఁడు

ఉ.	గండండు	...	గండఁడు
	మిండండు	...	మిండఁడు
	రాముండు	...	రాముఁడు
	కృష్ణుండు	...	కృష్ణుఁడు.

వాఁడు:—అను సర్వనామము ప్రత్యయముగా వచ్చును.

ఉ. చేసినవాఁడు ... వచ్చినవాఁడు.

ఆఁడు:—వకారమునకు లోపము రాఁగా, 'వాఁడు ఆఁడు' అగును.

ఉ. చేసినాఁడు ... వచ్చినాఁడు.

తనజీవనమునకై కుంకుమము, గంధపుపొడి, పల్లుపొడి, మొదలయినవానిం జేసి అంగడియందమ్మును. అట్లు చేయఁబడిన పల్లుపొడికి దాసనిపొడి దాసరిపొడి యని పేరువచ్చెను. ఈ దాసని అను పదమె సాతని అని వికృతమయి భగవద్భక్తులయి భగవత్కైంకర్యము జేసెడు బ్రాహ్మణేతరులకుఁ బేరయ్యె. పురాణములందు బ్రాహ్మణేతరులయిన భగవద్భక్తులకు తఱచుగా దాసశబ్ద ముపయోగింపఁబడును. పూర్వము తొండమాన్ చక్రవర్తికిఁ బుట్టలో నావిర్భవించియుండిన తిరుపతి వేంకటరమణస్వామి పూజఁ గావించుటకు రంగదాసుఁడు అనే శూద్రుఁడు తోడాయెను.

"దాసనామ్నా చ శూద్రేణ సహ తం పూజయ ప్రభుం।
త్వదాగమనకాలే తు పాండ్యదేశాత్సుధీశ్శుభః॥
రంగదాస ఇతి ఖ్యాత శ్శూద్రస్త్వాం సంగమిష్యతి॥"
"పుష్పోద్యాన కరశ్శూద్రః॥"

బ్రహ్మాండపురాణము, వేంకటాచలమాహాత్మ్యము.

వాస్తవ వ్యుత్పత్తి యిట్లుండఁగా సాతని అను పదంబును సాత్తు అను ద్రవిడధాతువొక్క వ్యతిరేకనామ విశేషణరూపముగాఁ దలఁచి, సాతని వాఁడు అను పదమునకు యజ్ఞోపవీతము మొదలయిన కర్మచిహ్నముల ధరిం

కాఁడు:—'వాఁడు' ప్రత్యయము 'వ'కారమునకు 'క'కారాదేశమువచ్చుట చేత 'కాఁడు' అగును.

గాఁడు:—'వ'కారము 'గ'కారమగుటచే 'వాఁడు, గాఁడు' అగును.

ఈఁడు:—'ఇ' ప్రత్యయము 'అఁడు' ప్రత్యయముతో చేరి 'ఇయాఁడు' అగును. 'ఇయాఁడు' వలన 'ఈఁడు' వచ్చినది.

కల్గరి+అఁడు = కల్గరియఁడు = కల్గరీఁడు

మొక్కలి+అఁడు = మొక్కలియఁడు = మొక్కలీఁడు

అటమటి+అఁడు = అటమటియఁడు = అటమటీఁడు.

డు: —ఏఁడు, అ. ఇఱైయన్.

ఇట్టి+అఁడు = ఇట్టియఁడు = ఇట్టీఁడు.

ఏకిమీఁడు—'యజమానుడు.'

రాఁడు, అ. వారాన్, తె. వ్రాఁడు=రాఁడు, వకారలోపము.

లేఁడు, అ. ఇలన్ =తె. ఇలఁడు=లేఁడు.

కాఁడు, అ. ఆగాన్=తె. అగఁడు=కాఁడు.

పోఁడు=పోవఁడు.

ఁడు: —ఒక్కఁడు, అ. ఒరువన్ + ఉ = ఒర్వఁడు = ఒర్వఁడు = ఒక్కఁడు.

'ఉ'కారలోపము, రేఫవకారములకు వకారద్వయాదేశము, వకార ద్వయమునకు కకారద్వయాదేశము.

వాఁడు అని అర్థమును ఈకాలములోఁ జేయుందురు. దానికిఁ బ్రమాణ ంగా విష్ణుచిత్తీయమునందును

"పెరుగు వడియంబులును బచ్చివరుగులోలుపుఁ
బప్పుమధుసూదనార్పిప కణపేటి
కలును జాఁన చాతని కులముబలసి" అని చెప్పఁబడియున్నది.

ఈవ్యుత్పత్తి కల్పితము. ఈవిషయమును సవిస్తరముగా వేఱుచోటఁ జెప్పెదను.

(౬) స్త్రీలింగ ప్రత్యయములు.

ఏకవచనము.

అది: —'ఇ' ప్రత్యయము చేరఁగా 'అవన్' అను సర్వనామప్రత్యయము 'అది' అగును. దీనికి దృష్టాంతము.

ఉ. కుళవన్ - కుళతి.

ముడవన్ - ముదతి.

కుళవన్+ఇ; అన్ లోపము,

కుళవ్+ఇ = కుళవి - కుళతి, వకారమునకు తకారాదేశము.

అట్లె అవన్+ఇ = అవి = అది, వకారమునకు దకారాదేశము. అది అనుసర్వనామము ప్రత్యయమయినది.

ది: —'అది'యొక్క అకారమునకు లోపము, చిన్నది, పెద్దది.

దు: —ఇది నపుంసకప్రత్యయము, ప్రయోగముచే స్త్రీలింగమునకు సిద్ధించినది.

'అదు' అను నపుంసకైకవచనప్రత్యయము 'ఉ'కారంబునకు 'ఇ'కారాదేశంబగుటచే 'అది'యయినది. ఈ 'అది' ప్రత్యయమును పైఁజెప్పిన 'అది' ప్రత్యయమును ఏకస్వరూపములయినప్పటికిని భిన్నప్రత్యయములని తలఁపవలయును.

టి: —పూవును పోలినది = పూఁబోనిది = పూఁబోఁడి, 'లి' లోపము, నకారముతోఁ జేరిన ఇత్తునకు లోపము, 'న'కారమునకు 'డ'త్వము; బోఁటి, 'డ'కారమునకు 'ట'త్వము.

తి: —ఉ. ఒరుత్తి = ఒరువన్+ఇ = ఒరువి = ఒరుత్తి. 'వ'కారమునకు 'త'కారాదేశము, ఈపదము తెనుఁగునందు 'ఓర్తి' అని అయినది.

తె: —'తి' ప్రత్యయముయొక్క ఇకారము ఎత్వమును బొందఁగా 'తె' ప్రత్యయము సిద్ధించినది. ఉ. ఎరతె.

౩: —ఒరువది = ఒవ్వది=ఒక్కటి, రేఫవకారములకు 'వ'కారద్వయమును 'వ'కారద్వయమునకు 'క'కారద్వయమును ఆదేశముగా వచ్చినవి. దకారమునకు టత్వము.

౧: —ఒరువది=ఒక్కటి, ఒక్కతి.

౩: —ఒకతె, 'కతి' ప్రత్యయముయొక్క 'తి'కారమునకు 'తె' ఆదేశమయివచ్చెను.

—అకారాంత స్త్రీలింగపదములు సంస్కృతమునుండి తెనుఁగునకు రాఁగా అంతమునందుండు ఆకారమునకు హ్రస్వమగును. రమ, లత, వనిత.

(3) పుంస్త్రీలింగ ప్రత్యయములు

బహువచనము.

: —వారు = అవరు = అ + అరు, అకారము పరామర్శార్థక విశేషణము, దీనికిని అరు ప్రత్యయమునకును నడుమ వకారము * వర్ణప్లుతిచేత 'అవరు వారు' అయెను.

—తారు=తమరు; లేరు, అ. ఇలర్ = ఇలరు = లేరు; కారు, అ. ఆగార్=అగరు = కారు; మీరు, ఇమ్+అరు = ఇమరు = మీరు.

: —అ. ఇవరు=ఇ+వరు=వీరు, ఎవరు=అ. ఎవర్=ఎ+వర్.

—అ. ఒరువర్=ఒర్వరు=ఒక్కరు, ఒకరు.

: —అ. పలవర్ = పలుగురు, పెల్క్రురు, పెక్కురు. అకారమునకు ఎత్వము, లకార గకారములకు కద్వయాదేశము.

---

* వర్ణప్లుతి అనఁగా ఒక అక్షరము తానుండుచోటనుండి కలుగు చుదమికి అచ్చటనుండు వర్ణమునకు ఆదేశముగా వచ్చుట. దీనిని ర ప్రకరణమునందుఁ జూడుము.

అంత ప్రత్యయోకారమును బట్టి ప్రత్యయాదియయిన అత్తున కుత్వము.

గురు: —పలుగురు=అ. పలవర్, పలువురు. వకారమునకు గత్వము, ఇరుగురు, మూగురు, నలుగురు.

దఱు: —అ. అనైవర్ = అనైవరు = అన్వరు = అందరు; ఐకారలోపము, వకారమునకు దత్వము, నకారమున కనుస్వారము. అందరు శబ్దమునకు లు ప్రత్యయము చేరఁగా, అందరు+లు = అందఱు, రేఫలకారములకు ఱత్వము. అందఱు, అ. అనైవర్, క. అనిబరు. ఇందఱు, అ. ఇనైవర్, క. ఇనిబరు. ఎందఱు, అ. ఎనైవర్, క. ఎనిబరు. అ. ఇరువర్ = ఇర్వరు=ఇర్దరు=ఇద్దరు. అందఱువలె, ఇద్దఱు.

అలు: —వనితలు, అన్నలు, పెద్దలు, వారలు.

ఉలు: —రాములు, జనులు, మహాత్ములు, మునులు, ఋషులు. అలు ప్రత్యయోకారమునఁ బట్టి ప్రత్యయాదియయిన అత్తునకు ఉత్వము. ఈ 'అలు, ఉలు' ప్రత్యయములయుత్పత్తిని 'విభక్తిప్రకరణము' నఁజూడుము.

లు: —శ్రీలు, స్త్రీలు.

పైఁజెప్పిన రు లు ప్రత్యయములు సంధిచేత 'డ్రు, ర్లు, ఱు' అనియుం ఇంక పలువిధములుగాను వికృతిని జెందును. 'నామప్రకరణముఁ' జూడుము.

వారు: —సర్వనామము ప్రత్యయమాయెను. ఉ. చేసినవారు, చేయువారు.

గారు: —వారు ప్రత్యయముయొక్క వకారమునకు గాదేశము. ఉ. అయ్యంగారు, రాజుగారు, అ. గళ్ ప్రత్యయము దీనికి సంబంధించినది.

(౪) నపుంసకలింగ ప్రత్యయములు.

ఏకవచనము.

అము: —అ. అమ్, సం. అమ్. అమ్+ఉ=అము.

ఉ. కులము, వనము, దేశము.

అంబు: —అ. అమ్+ఉ = అమ్+బ్+ఉ, బకారాగమము, మకారమునకు అనుస్వారాదేశము; ఉ. కులంబు, వనంబు, దేశంబు.

అమ్ము: —అంబు ప్రత్యయముయొక్క ముబులకు మద్విత్వంబు.

ఉ. కులమ్ము, వనమ్ము, దేశమ్ము.

అదు: —తనదు, అ. తనదు. చేయుదు.

అది: —అ. అదు=అది, ఉత్తునకిత్వము.

ఈ ప్రత్యయము స్త్రీలింగమునందు వచ్చు 'అది' అను ప్రత్యయము తోను ఏకరూప మయినప్పటికిని, ఆరెండు ప్రత్యయములను వేఱువేఱు అని గ్రహింప వలయును.

ది: —చిన్నది, పెద్దది, రానిది, పోనిది.

దు: —రాదు, అ. వారాదు, తె. వ్రాదు=రాదు, వకారలోపము.

పోదు = పోవదు.

లేదు, అ. ఇలదు = లేదు.

కాదు, అ. అగాదు = తె. అగదు = కాదు.

నాదు, అ. ఎనదు.

నీదు, అ. ఉనదు.

కద్దు = కలదు.

వద్దు = వలదు.

డు:— ఒండు, అ. ఒన్ఱు, క. ఒందు, ఒంద్రుయొక్క న కారమునకు డత్వము.

కటి:— ఒరువది=ఒర్వది, ఒక్కటి. స్త్రీలింగైక వచనమునందు 'కటి' ప్రత్యయమును జూడుము.

టు:— అటు, ఇటు, ఎటు; అ. అట్ఱు, ఇట్ఱు, ఎట్ఱు.

అను:— అ. అన్+ఉ=అను; అరవమునందుండు, 'అమ్' ప్రత్యయము యొక్క 'మ' కారమునకు 'న' త్వము. కలను, అ. కలన్.

కొలను ,, కుళన్.

నెఱను ,, నిఱన్.

ను:— అ. మరన్=తె. మరను=మ్రాను.

అరవమునందు 'మరము' శబ్దముయొక్క తుది 'మ' కారమునకు నకారాదేశము రాఁగా 'మరన్' అను రూపము వచ్చెను. 'మరన్' శబ్దము అంత ప్రత్యయమయిన 'ఉ' కారముతోఁ జేరి 'మ్రాను' అని సంక్షిప్తమయ్యె.

అంకు } అన్+కు=అంకు
అఁకు } అఁకు

కుళంగళ్ అను అరవశబ్దము 'ఉ' ప్రత్యయము చేరఁగా, కుళంగళు, కొలంకులు అని మాఱినది. ఇట్టి పదములందుండు 'కులు' ప్రత్యయమును తెనుఁగువారలు 'క+ఉలు' అని విభజించి, 'ఉలు'వును మాత్రము బహువచన ప్రత్యయముగా గ్రహించిరి. అట్లుచేయుటచేత ప్రత్యయాదిభాగమయిన 'కు' కారము పూర్వమయిన ఏకవచనప్రత్యయమగు 'అన్' అనుదానితోఁ జేర్పఁబడియె.

కలంకు, కలఁకు = కలన్+కు.

కెలంకు, కెలఁకు = కెలన్+కు.

కొలంకు, కొలఁకు = కొలన్+కు.

గవాంకు, గవఁకు = గవన్+కు.

గు: —రేను + గు = రేంగు = రేఁగు.

గోను + గు = గోంగు = గోఁగు.

మడి + గు = * మడుఁగు.

అడి + గు = అడుగు

పిడి + గు = పిడుగు

ఏన + గు = * ఏనుఁగు

పులు + గు = * పులుఁగు

కలంకు మొదలయిన శబ్దములలో గువర్ణకము ఏకవచనమునకు ప్రాయికముగాఁ జేర్పఁబడినట్లు అడి మొదలయిన శబ్దములలో గువర్ణకము నిత్యముగాఁ జేర్పఁబడెను.

ఁకు: —మ్రాఁకు. మరను+కు = మ్రాన్ + కు = మ్రాఁకు.

క: —చిలి+క = చిలుక

ఎలి+క = ఎలుక

మి: —అ. ఎవన్ = ఏన్ = ఏమి=ఏను. 'ఏన్' అను అరఁపదమునకు ఇత్తు అంత ప్రత్యయము. నకారమునకు మత్వము.

సు: —'దు' ప్రత్యయముయొక్క 'ద'కారమునకు 'శ'త్వము రాఁగా 'శు' అగును; 'శు' తెనుఁగునందు 'సు' అగును.

గడుసు, అ. కడిదు.

పులుసు, ,, పులిదు.

బిరుసు,

లేసు, ,, ఎళిదు, లేశు.

---

* మడుఁగు, ఏనుఁగు, పులుఁగు, అనువి పదములందు 'గు'కారమునకు పూర్వము అర్ధానుస్వారము అనావశ్యకముగా వచ్చియున్నది.

* ౧౮ వ పుటలోని వ్యాఖ్యానమును జూడుము.

అరవములో 'శిఱిశు, పెరిశు, పుదిశు, ఏశు' మొదలయినవి 'శిఱిదు, పెరిదు, పుదిదు, ఎళిదు' మొదలయినవానికి బదులుగా గ్రామ్యమునందు వచ్చును.

బహువచనము.

అలు: —లతలు, గోడలు.

ఉలు: —తరువులు,

ధేనువులు. స్త్రీ పుంలింగ బహువచనప్రత్యయములను జూడుము.

కలు: —చిలుకలు, చిలి (అ. కిలి) + కలు (అ. గళ్)
ఎలుకలు, ఎలి (అ. ఎలి) + కలు (అ. గళ్)
ఎమ్ముకలు, ఎమ్ము (అ. ఎన్బు) + కలు (అ. గళ్)
అరవములో ఎలుంబు అనుపదము ఎన్బు అని సంక్షిప్తమయ్యె;
ఎన్బు తెనుఁగునందు ఎమ్ము అయ్యె.

కులు: —కొలంకులు, కొలను (అ. కుళన్) + కులు (అ. గళ్)
కలంకులు, కలను (అ. కళన్) + కులు (అ. గళ్)

గులు: —ఏనుఁగులు, ఏన (అ. ఆనై) + గులు (అ. గళ్)
రేఁగులు, రేను, + గులు (అ. గళ్)
గొడుగులు, గొడ (అ. కుడై) + గులు (అ. గళ్)

గలు: —గానుఁగలు, గానము (అ. కాణమ్) + గలు (అ. గళ్)
వెలఁగలు, వెల (అ. విళ) + గలు (అ. గళ్)

అవి: —చేసినవి, చేయుచున్నవి.
వచ్చినవి, వచ్చుచున్నవి.

అవు: —చేయవు, కొట్టవు, తిట్టవు.

వు: —రావు, తేవు, తేరవు. కావు=అగవు=అగు+అవు. పోవు.

వి: —చేయనివి, కానివి, రానివి.

(౪) ఉత్తమపురుష ప్రత్యయములు.

ఉత్తమ మధ్యమ పురుషంబులందు వచ్చెడు ప్రత్యయములన్నియు సర్వనామములయొక్క వికృతంబులు.

ఏకవచనము.

ఆను: —చేసినాను = చేసిన+ఏను.

అను: —చేసెదను = చేయుంవ+ఏను.

వకారము భవిష్యత్కాలవాచకమయిన అగమము; వకారమునకు దకారాదేశము.

ఉను: —చేయుదును = చేయుంవ+ఏను.

ఇని: —చేసితిని = చేసిన+ఏను.

ను: —లేను, ఇలను (అ. ఇల్లైఞా.)

బహువచనము.

ఆము: —చేసినాము = చేసిన+ఏము.

అము: —చేసెదము
ఉము: —చేయుదము } చేయుంవ+ఏము.

చేయుందును, చేసెదను అనుపదములవలె వచ్చినవి.

ఇమి: —చేసితిమి = చేసిన+ఏము.

ము: —లేము = ఇలము (అ. ఇల్లేమ్.)

(౫) మధ్యమపురుష ప్రత్యయములు.

ఏకవచనము.

ఆవు: —చేసినావు = చేసిన+ఈవు.

అవు: —చేసెదవు
ఉవు: —చేయుదువు } = చేయుంవ+ఈవు.

చేసెదను, చేయుందును అను క్రియలను జూడుము.

ఉ: —చేసెదు = చేయుందువు. ఉవుయొక్క వువర్ణమునకు లోపము.

చేయుందు = చేయుందువు.

ఇవి: —చేసితివి = చేసిన+ఈవు.

ఇ: —చేసితి = చేసిన+ఈవు.

వు: —లేవు=ఇలవు (అ. ఇల్లయ్.)

కావు=అగవు (అ. అగాయ్.)

బహువచనము.

ఆరు: —చేసినారు = చేసిన+ఈరు.

ఆరు: —చేసెదరు = చేయున+ఈరు.

ఉరు: —చేయుందురు = చేయున+ఈరు.

ఇరి: —చేసితిరి = చేసిన+ఈరు.

రు: —లేరు = ఇలరు (అ. ఇలర్.)

ఈ ప్రత్యయములలో కొన్ని క్రియలకును నామములకును సామాన్యముగానుండును. కొన్ని క్రియలకుమాత్రము కొన్ని నామములకుమాత్రము వచ్చును.

40. ఆఖ్యాతము, క్రియ - ఈ రెండును ధాతువలనం బుట్టి వ్యాపారమును తెలుపునట్టి వచ్చుచున్నాండు, వచ్చి మొదలయిన పదములను దెలుపును.

ధాతువు ఏకవ్యాపారమును బోధించి ప్రత్యయము మొదలయినవానిచే విభిన్నములయిన ఆఖ్యాతరూపముల కన్నిటికిని సామాన్యమయిన అవయవము. దానివలనం గ్రియాపదములు ప్రత్యయాదుల చేరికచే సాధింపంబడును.

చేసెను, చేసిరి, చేయుచున్నాఁడు, చేసెడిని, చేసెదరు, చేయుదురు, చేఁత మొదలయిన క్రియలయందు చేయుసామాన్యభాగము అగుటచేత దానికి ధాతువు అని పేరు.

41 ధాతువు సామాన్యముగ ఉకారముతోఁ జేరియే వచ్చుటఁబట్టి దానిని ఉకారాంతముగానే కోశములందు పఠియించినారు.

42 అజంత హలంత ధాతువులకు ఈ ఉకారమును చేర్పఁగా అది యకార వకారాగమములఁ బొంది అనేక విధము లయిన సంధివికారములతో మాఱియుండును. ఆమార్పుల చేత ననేక ధాతువుల నిజస్వరూపము మఱఁగియుండును.

ఉదాహరణములు.

తె.		అ.	తె.		అ.
కట్టు	...	కట్టు.	ఆడు	...	ఆడు.
పడు	...	పడు.	పాడు	...	పాడు.
ఇడు	...	ఇడు.	వేఁడు	...	వేణ్డు.

ఈ ధాతువులు అరవమునను తెనుఁగునందును ఏకరూపములయినవి.

అ. వేణ్డుయొక్క ణకారము తెనుఁగునందు అర్ధానుస్వారముగా మాఱున్నది.

తె.		అ.	తె.		అ.
కను	...	కాణ్.	మూయు	...	మూయ్.
తిను	...	తిన్.	పాయు	...	పాయ్.
మాను	...	మాన్.	వేయు	...	వేయ్.
కోయు	...	కొయ్.	మేయు	...	మేయ్.
చేయు	...	శెయ్ *	ఆరు	...	అర్.

* అరవపదముయొక్క ఆద్య శవర్ణమునకు తెనుగున చత్వము.

ఈ ధాతువులయందు హలంతములయిన అరవధాతువులు తుదియందు ఉ ప్రత్యయముఁ బొంది తెనుఁగునకు వచ్చియున్నవి. అ. కాట్ యొక్క ఐకారమునకు తెనుఁగున నత్వమును ఆకారమునకు హ్రస్వాదేశమును వచ్చినవి. కొయ్, శెయ్ ధాతువుల యొక్క స్వరమునకు దీర్ఘము.

తె.		అ.
వ్రాయు	...	వరి
గ్రొయ్యు	...	కుఱి
క్రయ్యు—'శబ్దించు'		కరై 'రోదనముచేయు' 'పిలు'
ప్రయ్యు	...	విరి 'బ్రద్దలగు'.

ఈ ధాతువులలోను అరవధాతువుల తుదియందు ఉప్రత్యయమును చేర్చుటచేత తెనుఁగుధాతువులు పుట్టినవి. అరవధాతువుల మొదటి అచ్చులు వర్ణప్లుతి విధిచేత పరమయిన హల్లులకు వెనుక దుమికి అచ్చటనుండు అచ్చులకు ఆదేశములయినవి. అట్లయిన వెనుక పరిధాతువుయొక్క అకారము ఆకారముగను, కుఱిధాతువుయొక్క ఉకారము ఒకారముగను, విరిధాతువుయొక్క ఇకారము ఆకారముగను మాఱినవి.

తె.		అ.	తె.		అ.
తనియు	...	తణి	కలయు	...	కల
తెలియు	...	తెరి	నలియు	...	నలి
మడియు	...	మడి	మలియు—'వ్యాపించు'.	...	మలి—'అధికమగు'
మొనయు	...	మునై			
కుదియు—'తగ్గు'.		కుఱి—'పల్లమగు'.	పడయు		పడై
కదియు—'సమానమగు'		కది 'శ్రేష్ఠుఁడగు'.	పడియు		పడి

వీనిలో అరవధాతువులకు తెనుఁగున ఉ ప్రత్యయముచేరఁగా ఆ ప్రత్యయమునకును ధాత్వంతమునందుండు అచ్చులకును నడుమ యకారము ఆగమముగ వచ్చియున్నది. తణియొక్క ణకారము నకారమయ్యె, తెరి యొక్క రేఫము లకారమయ్యె.

తె.		అ	తె.		అ.
అఱచు	...	అఱై	ముడుచు	...	ముడి
తెఱచు	...	తిఱ	కుడుచు	...	కుడి
వెఱచు	...	విఱ	విడుచు	...	విడు
మొలచు	...	ముఱై	కడచు	...	కడ
కఱచు	...	కడి	నడచు	...	నడ
తుడుచు	...	తుడై	ఉలుచు	...	ఉరి
మడుచు	...	మడి	ఈడుచు	...	ఇఴు

వీనిలో అరవధాతువుయొక్క తుదియందు చు ప్రత్యయము చేర్పఁబడియె. చు ప్రత్యయోకారమునుబట్టి తుడుచు మొదలయిన అయిదు ధాతువులలో అరవ ధాత్వంతమునందు ఇకారైకారములకు వర్ణసమీకరణవిధిచే నుత్వము. అఱైయొక్క ఐకారమునకు అత్వము. ముఱైయొక్క ఊకారమునకొత్వము, ఱకారమునకు లత్వము. ఉరియొక్క రేఫమునకు లత్వము. ఇఴు వికృతిచేత ఈడు అయి చు ప్రత్యయమును బొందెను.

తె.		అ.	తె.		అ.
ఇచ్చు	...	ఈ	తెచ్చు	...	తా
నొచ్చు	...	నో	పుచ్చు	...	పెఴు
వచ్చు	...	వా	పుచ్చు	...	పుఴు
గ్రుచ్చు	...	కో	విచ్చు	...	విరి

అరవధాతువులకు చు ప్రత్యయము చేర్పఁబడినది. చు ప్రత్యయమునకు పూర్వముగ ఈ, నో, వా, తా ధాతువుల అచ్చునకు హ్రస్వత్వము. కో

యొక్క తుదియందు రేఫాగమము వచ్చి కోర్ అని నిలువఁగా వర్ణప్లుతిచేత కోర్ అనునది క్రో అయ్యెఁ. చు ప్రత్యయముచేరఁగా, క్రో + చు అనినిలిచి గ్రుచ్చు అని పరిణమించె. విరి, పెఱు ధాతువుల రేఫ అకారములకు వానిచోఁ జేరిన అచ్చులకును లోపము, చు ప్రత్యయ చకారమునకు ద్విత్వము. పుఱుయొక్క ఱకారమునకు రేఫము ఆదేశముగా వచ్చి చు ప్రత్యయముచేరఁగా, లోపించినది. చు ప్రత్యయ చకారమునకుద్విత్వము.

తె.		అ.
మ్రింగు	...	విఱుంగు
బ్రుంగు	...	ముఱుంగు
పంగు	...	పణాంగు, పఙ్గై.

వీనిలో, విఱుంగు ముఱుంగులయొక్క ఱకారమునకు రేఫత్వము. విఱుంగుయొక్క మకారమునకు బత్వము, ఇకారమునకులోపము. బ్రుంగు ధాతువునందు ముఱుంగు మకారమునకు బత్వము; ఉలోపము. పణాంగు యొక్క ణకారమునకు లోపము.

తె.		అ.	తె.		అ.
కాఁగు	...	కాయ్	మాఁగు	...	మాయ్
చాఁగు }	...	శాయ్	తోఁగు	...	తోయ్
సాఁగు }			మూఁగు	...	మూయ్.

వీనిలో అరవధాతువుల తుదియందు గు ప్రత్యయము చేర్పఁబడియె. ధాత్వంత యకారమునకు లోపమును దాని స్థానమున అర్ధానుస్వారమును వచ్చినవి.

తె.		అ.	తె.		అ.
ఎఱుంగు	...	అఱి	నలుగు	...	నలి
ఉడుగు	...	ఒడి	నుడుగు	...	నుడి
విరుగు	...	విరి	మఱుఁగు	...	మఱై

కలుగు	... కిద్దె	మలఁగు	...	మద్దె
చినుగు	... కిటి	విదుగు-'వికసించు'	...	విడి - 'సూర్యుఁడు ప్రకాశించుట.'
తిరుగు	... తిరి			
తొఱఁగు	... తుఱి	పొదుగు 'పూరించు'	...	పుద్దె (పూఁడు-ను).
దిగు, డిగు	... ఇఱి			

ధాతువుల తుదిని 'గు' ప్రత్యయము చేర్పఁబడినది. తుఱి, ఇఱి తప్ప మిగిలిన ధాతువులయంతము నందుండు అచ్చులకు అకారమును ఉకారమును ఆదేశములయినవి. 'అఱి'యొక్క 'అ'కారమునకు 'ఎ'త్వము; 'ఒఱి' ధాతు ఒకారమునకు 'ద'త్వము. 'కిటి'యొక్క 'క'కారమునకు 'చ'త్వము, 'టి'కారమునకు 'న'త్వము. 'ఇఱి'యొక్క 'ఱి'కారమునకు 'ద'త్వ 'డ'త్వములు రాఁగా, 'ఇఱి, ఇది-ఇడి' అయినది. 'ఇది - ఇడి' ఈ రెంటికిని 'గు' ప్రత్యయమును, 'ఇ'కారమునకు లోపమును రాఁగా, 'దిగు, డిగు' అను ధాతువులు వచ్చినవి. 'ఇది'కి 'గు' ప్రత్యయము వచ్చి, ధాత్వంతేకారమునకు అకారమును గకారమునకు పూర్వమున అనుస్వారాగమమును రాఁగా 'ఇదంగు' అను రూపము వచ్చును, 'ద'కారమునకు రేఫ ఱకారాదేశమును ఇత్తున ఎకారాదేశమును రాఁగా, 'ఎరంగు, ఎఱంగు' అను ధాతువులు తెనుఁగునందు వచ్చినవి.

ఉండు	... ఇరు.	పండు	...	పఱు.
నిండు	... నిరవు.	పిండు	...	పిఱి.

'ఇరు' ధాతువుయొక్క 'ఇ'కారమునకు 'ఉ'త్వమును, రేఫమునకు 'ణ'త్వమును, దానికి పరముగ 'డ'కారాగమమును వచ్చినవి. 'నిరవు' ధాతువు 'నిరు' అను రూపమును బొందెను, రేఫమునకు 'ణ'త్వమును 'ణ'కారమునకు పరముగ 'డ'కారాగమమును రాఁగా 'నిండు' అయినది. 'పఱు, పిఱి' ధాతువుల 'ఱ'కారమునకు 'ణ'త్వమును 'డ'కారాగమమును, 'పిఱి'యొక్క తుది 'ఇ'కారమునకు 'ఉ'త్వమును వచ్చినవి.

తె.		అ.
కప్పు	...	కరప్పు భా. నా. మూయుంట.
గెబ్బు	...	కళవు భా. నా. దొంగలించుట.
ప్రబ్బు	...	పరవు
ఓము	...	ఓమ్బు
నోము	...	నోన్బు భా. నా. నోముచేయుంట.
వెమ్ము	...	వెమ్బు

'కరప్పు' శబ్దముయొక్క రేఫమునకును దానితోఁజేరిన 'అ' కారమునకును లోపము. 'కళవు'యొక్క 'ళ' కారమునకు లోపమును 'వ' కారమునకు 'బ'త్వమును ద్విత్వమునువచ్చినవి. 'పరవు' యొక్క మొదటి 'అ' కారమునకు లోపము. 'వ' కారమునకు 'బ'త్వమును ద్విత్వమునువచ్చినవి. 'ఓమ్బు' యొక్క 'బ' కారమునకులోపము. 'నోన్బు'యొక్క 'నబ'లకు 'మ' కారాదేశము. 'వెమ్బు'యొక్క 'బ' కారమునకు 'మ'త్వము.

48. సంస్కృతమునుండి తెనుఁగునకు వచ్చు ధాతువులును, ధాతుభిన్నమై ధాతువుగా నుపయోగింపఁబడు శబ్దములును అంతమునందు ఇంచు అను ఆగమమును బొందును.

లఘువయిన 'ఇ, ఉ, ఋ, ౠ,' ఉపధగాఁ గలిగిన హలంతధాతువులకు 'ఇంచు' పరంబగునపుడు గుణము వచ్చును. ఇకారమునకు 'ఏ,' ఉకారమునకు 'ఓ' ఋకారమునకు 'అర్' గుణములు అనఁబడు.

ఉ.	భిద్	...	భేదించు	బుధ్	...	బోధించు
	ఛిద్	...	ఛేదించు	పుష్	...	పోషించు
	వృత్	...	వర్తించు	నృత్	...	నర్తించు

49. అజంతములును ఏకాక్షరములు నయిన ధాతువులకు ఇంచు పరంబగునపుడు ఇ కారమునకు అయ్, ఉ కార

మునకు అవ్; ఋకారమునకు అర్, అనునవి యాదేశంబులగును.

ఉ. క్షి	...	క్షయించు	వృ	...	వరించు
జి	...	జయించు	హృ	...	హరించు
ద్రు	...	ద్రవించు	భృ	...	భరించు
స్రు	...	స్రవించు	ధృ	...	ధరించు
భూ	...	భవించు	స్మృ	...	స్మరించు

50 క్రియలయొక్క అవయవములు మూఁడు. ధాతువు, కాలవాచకాగమము, ప్రత్యయము. వ్యతిరేక క్రియయందు అభావ వాచకాగమమును గలదు.

51 కొన్ని క్రియలయందు ధాతువుమాత్రముండును.

ఉ. కొట్టు - తిట్టు - ఎత్తు - తిను - విను - అను - రా, పో, లే,

ఈ. తెనుఁగు ధాతువులన్నియుం ఉకారాంతములే. అంతమునందుండు ఉకారము ప్రత్యయమని వ్యవహరింపఁబడినను అది యుచ్చారణార్థమే చేర్పఁబడియుండుటచే దానికి అవయవత్వము లేదు.

52 కొన్ని క్రియలయందు ధాతువు, ప్రత్యయము అను నీరెండు అవయవములే యుండును.

ఉ. తెమ్ము = తేరు + ఉము. ఉము మధ్యమపురుషైకవచనము.
కలను = కల + అను. అను ఉత్తమపురుషైకవచన ప్రత్యయము.
కలఁడు = కల + అఁడు అఁడు ప్రథమపురుషైకవచనప్రత్యయము.

53. కొన్ని క్రియలయందు ధాతువు కాలవాచకాగమము ప్రత్యయము ఈమూఁడు అవయవములును గలవు.

ఉ. చేయుదును=చేయు+ఉద+ఉను.
చేసితిని =చేయు+ఇత+ఇని.

54 వ్యతిరేక క్రియలయందు కాలవాచకాగమము, ప్రత్యయము, ధాతువునకును ఆగమమునకును మధ్యమున అభావార్థకమయిన అకారాగమము గలవు.

ఉ. చేయనివాఁడు=చేయు+అ+ని+వాఁడు.

55. క్రియలు పూర్ణక్రియలనియు అపూర్ణక్రియ లనియు ద్వివిధములు. వీనికే క్రమముగా సమాపకక్రియ అనియు, అసమాపకక్రియ అనియు, పేళ్లుగలవు వాక్యమును పూర్తి చేయునది పూర్ణక్రియ; పూర్తిచేయనిది అపూర్ణక్రియ.

ఉ. రాజువచ్చెను. ఇక్కడవచ్చెను అనుదానితో వాక్యము పూర్ణము అగుచున్నది.
రాజువచ్చి నగరమునకుఁబోయెను. ఇక్కడ వచ్చి అను పదముతో వాక్యము ముగియదు. పోయెను అను పదముతో ముగియుచున్నది.

56. పూర్ణక్రియలు నాలుగువిధములు.

(౧) వర్తమానార్థకము.

(౨) భూతార్థకము.

(౩) భవిష్యదర్థకము.

(౪) ప్రార్థనాద్యర్థకము.

57. ఆరంభింపబడి ముగియని కార్యమును తెలుపునది వర్తమానార్థకము.

58. సమాప్తమయిన కార్యమును తెలుపునది భూతార్థకము.

59. కాఁగల కార్యమును దెలుపునది భవిష్యదర్థకము.

60. ప్రార్థన, ఆజ్ఞ, విధి, ఆశీస్సు (శుభేచ్ఛ) ఈ అర్థములు గలిగినది ప్రార్థనాద్యర్థకము.

రా, రమ్ము. పొమ్ము, వచ్చునది, పోవుతన్. కొంతన్.

ఈరూపములలో నొక్కొక్కటికి పైఁజెప్పిన అర్థములు ప్రయోగానుసారముగ సంభవించుటచేత ఆయర్థముల నన్నిటిం జేర్చి ఆక్రియలకు ప్రార్థనాద్యర్థకమని సంజ్ఞ చెప్పంబడెను.

భూతార్థకము రెండువిధములు ;

ఉ. (1) వచ్చినాఁడు, వచ్చినది, వచ్చినారు, మొదలయినవి.
(2) వచ్చెన్, వచ్చిరి, వచ్చితివి, మొదలయినవి.

61 భవిష్యదర్థక పూర్ణ క్రియలలో రెండువిధములు గలవు.

(౧) శుద్ధము—ఉ. చేసెదము, చేయుదుము, వచ్చెదము, వత్తుము.

(౨) సమస్తము— రెండు పదములుచేరి భవిష్యదర్థమును ఇచ్చునట్టి రూపము.

ఉ. చేయఁగలను, రాఁగలను, పోఁగలను. ఇచ్చట చేయన్, రాన్, పోన్, అనుపదంబులు భావనామంబులు. అవి కలను అను క్రియయొక్క ధాత్వర్థమయిన కలిగియుండుట అను కార్యమునకు కర్తృపదంబులు. కలను 'కలిగినవాఁడను' చేయన్ 'చేయుట'; 'చేయుట యను క్రియ సామర్థ్యము కలిగి

యున్నది' అనియర్థము. ఆయర్థముచేత నేను ఇఁకఁ జేయఁబోవుచున్నాను అనెడి తాత్పర్యము సిద్ధించుచున్నది. ఈతాత్పర్యమే చేయఁగలను అనెడు సమస్తక్రియకు అర్థము.

ఇట్లేరాఁగలను, పోఁగలను, అను సమస్త క్రియలకు వత్తును, పోదును అని అర్థము సిద్ధించుచున్నది.

ఈక్రియల స్వరూపమిట్లుండఁగా చేయఁగలను అను దానిని ముఖ్య భవిష్యదర్థకమయిన క్రియగా గ్రహించి శుద్ధ భవిష్యద్రూపమయిన చేయుదును, చేసెదను, అను క్రియారూపములకు తద్ధర్మార్థకమని పేరు పెట్టుట యుక్తముకాదు. దానిచేత క్రియా స్వరూపము తెలియక మఱిఁగి యుండును.

62. వర్తమానార్థకము మొదలయిన మూఁడురూపములను పదవ్యుత్పత్తినిఁబట్టి సమస్తపదములుగా గ్రహింపవలయు వానిలో పూర్వపదములు ధాతుజన్యనామ విశేషణములు. ఉత్తరపదములు సర్వనామములు.

వర్తమానార్థకము.

ఉ. ప్ర. వచ్చుచున్నాఁడు = వచ్చుచున్న + వాఁడు పు. ఏ.
వచ్చుచున్నది = వచ్చుచున్న + అది. స్త్రీ. ఏ.
వచ్చుచున్నారు = వచ్చుచున్న + వారు. స్త్రీ. పు. బ
వచ్చుచున్నది = వచ్చుచున్న + అది. న. ఏ.
వచ్చుచున్నవి = వచ్చుచున్న + అవి. న. బ.
మ. వచ్చుచున్నావు = వచ్చుచున్న + ఈవు.
,, వచ్చుచున్నారు = వచ్చుచున్న + ఈరు.
ఉ. వచ్చుచున్నాను = వచ్చుచున్న + ఏను.
,, వచ్చుచున్నాము = వచ్చుచున్న + ఏము.

63. భూత. (1) వచ్చినాఁడు / వచ్చినవాఁడు } వచ్చిన+వాఁడు.

తక్కినవి పైఁజెప్పినట్టు ఊహించుకొనవలయును.

(2) వచ్చెన్ అనునది సంక్షిప్తరూపము. వచ్చినది, వచ్చినవి, వచ్చినాఁడు, ఈమూఁటికిని సామాన్యరూపంబు.

వచ్చితివి=వచ్చిన+ఈవు. వచ్చితిని=వచ్చిన+ఏను.

వచ్చితిరి=వచ్చిన+ఈరు. వచ్చితిమి=వచ్చిన+ఏము.

తకారము భవిష్యత్కాలవాచకము; అది నత్వమునుబొంది కొన్ని రూపంబులందు వచ్చును. తకార నకారములకు పూర్వమున ఇకారము ఆగమము.

64. భవిష్య. (1) వచ్చును. / వచ్చెడిని. / వచ్చెడును. } భూతంబునందు వచ్చినాఁడు, వచ్చినది, వచ్చినవి అనువవి

వచ్చెన్ అనిసంక్షిప్తమయినట్లు భవిష్యత్తునందు వచ్చువాఁడు, వచ్చునది, వచ్చునవి అను మూఁడురూపములును సంక్షిప్తమగుటచే వచ్చున్ అనునది సిద్ధించునది. వచ్చును అనునది వచ్చెడిని వచ్చెడును అని అగుటను భవిష్యత్ప్రకరణమునఁ జూడుము.

వచ్చెదరు, వచ్చుదురు=వచ్చువ*+వారు.

వచ్చుదువు / వచ్చెదవు } వచ్చువ+ఈవు.

వచ్చుదురు / వచ్చెదరు } వచ్చువ+ఈరు.

వచ్చుదును / వచ్చెదను } వచ్చువ+ఏను.

---

*వచ్చువ భవిష్యదర్థక ధాతుజన్యనామ విశేషణము ఇది వచ్చున్, వచ్చెడు, వచ్చెడి అనువానికి ప్రాచీనరూపము.

వచ్చెదము } వచ్చెద+ఏము.
వచ్చెదము

65 సమస్త భవిష్యద్రూపములలో ఆఖ్యాత భాగము కలఁడు మొదలయినవి. పూర్వపదము క్రియానామము. కాఁబట్టి ఆ యాఖ్యాతభాగమునకే విగ్రహము చెప్పవలయును.

కలఁడు = కల + వాఁడు. ప్ర-పు.
కలది = కల + అది. ,,
కలరు = కల + వారు ,,
కలవి = కల + అవి. ,,
కలవు = కల + ఈవు. మ-పు.
కలరు = కల + ఈరు. ,,
కలను = కల + ఏను. ఉ-పు.
కలము = కల + ఏము. ,,

66. ఇట్లు క్రియారూపములు పూర్వము కర్మధారయ సమాసముగానుండి వెనుక అక్షర లోపములతో సంక్షిప్తమగుటచేత వానికి ఏకపదత్వ వ్యవహారము సంభవించెను. పూర్ణరూపములయందు సర్వనామములుగ నుండిన ఉత్తరపదములు సంక్షిప్త రూపమునందు ప్రత్యయంబులుగా గ్రహింపఁబడినవి. సర్వనామమునకు ప్రాధాన్యము నిచ్చినయెడ వాక్యమందు పునరుక్తి దోషము గలదు. అది యెట్లనిన:

ఏనువచ్చితిని=ఏను వచ్చిన ఏను. ఇచ్చట ఏను అను సర్వనామము వాక్యంబునందు ద్విరుక్తమయ్యె. వచ్చిన+ఏను అను పద ద్వయంబును వచ్చితిని అని సంక్షేపింపఁగా, కడపటనుండు ఇని అనుదానిని ప్రత్యయముగా గ్రహించుటచే నాదోషంబు పరిహృతంబగును.

పైఁజెప్పినట్లు సంక్షిప్తమయిన కాలవాచక క్రియారూపములందు పూర్వపదంబులయిన ధాతుజన్యనామ విశేషణంబుల యంత్యాచ్చులును కాల వాచకమయిన ఆగమముగా గ్రహింపవలయును.

త్రికాలరూపము.

67. వర్తమానంబునందు ధాతు ప్రత్యయంబులకు మధ్యమున చున్నాగమముండును.

ఉ. వచ్చుచున్నవాఁడు / వచ్చుచున్నాఁడు } = వచ్చు + చున్న + వాఁడు.

వాఁడు ప్రత్యయముయొక్క వకారము పాక్షికముగా లోపింప వచ్చిన వాఁడు వచ్చినాఁడను రెండురూపములువచ్చినవి. అట్లె బహువచనములో వచ్చినవారు వచ్చినారు అని రెండురూపములు గలవు.

ప్రాచీన వర్తమాన రూపము అయిన 'చేస్తాఁడు, వస్తాఁడు, తెస్తాఁడు, పోతాఁడు' అనునవి నన్నయభట్టారకులు మొదలయినవారి కాలముననే గ్రామ్యములని ఎన్నఁబడి సత్కవులచే గ్రహింపఁబడనివయ్యె. అయినను అవియే శుద్ధమయిన వర్తమానరూపములని వానికి సమానములయిన కర్ణాటక ద్రవిడ మలయాళ క్రియారూపములతోఁ బోల్చినఁ దెలియవచ్చును.

ఉ. తెనుఁగు.	కన్నడము.	ప్రా. ద్రవిడము.
చేస్తాఁడు / చేయుంతాఁడు	గెయ్యుత్తానె.	శెయ్యునన్.
వచ్చుతాఁడు / వస్తాఁడు	బరుత్తానె.	వరునన్.
తెస్తాఁడు / తెచ్చుతాఁడు	తరుత్తానె.	తరునన్.

౬౯-వ విధిచేత ధాత్వంతమునందుండు ఉకారమునకు లోపము.

ఉ. చేయుంత = చేయ్ + త = చేస్త; చేస్తాఁడు,
సేయుంత = సేయ్ + త = సేస్త; సేస్తాఁడు.
వలచుత = వలచ్ + త = వలస్త; వలస్తాఁడు.
వచ్చుత = వచ్చ్ + త = వస్త; వస్తాఁడు.
తెచ్చుత = తెచ్చ్ + త = తెస్త; తెస్తాఁడు.
ఈడుచుత = ఈడుచ్ + త = ఈడుస్త; ఈడుస్తాఁడు.

71. ఉండుధాతువు డకారమునకు లోపము

ఉ. ఉండుత = ఉండ్ + త = ఉన్త = ఉంట. తకారమునకు టత్వము. ఉంటాఁడు ఉంటారు ఉంటాది మొదలయిన గ్రామ్యరూపక్రియలు ఇట్లు వచ్చును. తకారమునకు నత్వము వచ్చినయెడల ఉన్నాఁడు, ఉన్నారు, ఉన్నది మొదలయిన రూపములు వచ్చును.

72. నకారాంత ధాతువులకు పరంబుగ తకారమునకు టత్వము.

ఉ. అనుత = అన్ + త = అంట; అంటారు.
తినుత = తిన్ + త = తింట; తింటారు.

ఇట్లు కొంటారు వింటారు మొదలయినవి ఊహ్యంబులు.

73. అంటారు అను క్రియ అఁట అంటయని రూపభేదమును బొంది "ఇట్లు జనులు చెప్పుచున్నారు" అను నర్థమునందు ప్రయోగింపఁబడుచున్నది.

"తామఁటతలఁపఁగఁదలఁట యేమఁటపాదుకలమఁట" భాగ. ౧౦.

ఇది గ్రామ్యభాషలో అఁషయని మాఱును.

74. ఈగ్రామ్యరూపంబునందు అదిప్రత్యయము అయి అగును.

ఉ. వస్తాది = వస్తాయి = వస్తయి.
పోతాది = పోతాయి = పోతయి.
తిట్టుతాది = తిట్టుతాయి = తిట్టుతయి,
కొట్టుతాది = కొట్టుతాయి = కొట్టుతయి.

ఇట్లే ఇరువది, ఇరువయి, ఇరువై, ముప్పది, ముప్పయి ముప్పై, అని గ్రామ్యమునందు వచ్చును. ఇట్లే ప్రాకృతమునందును హారతి, హారది, హారఇ, రుంధధి రుంధఇ అనివచ్చును.

75. భూతకాలము — భూతార్థకము లయిన క్రియలయందు ఇత, ఇన ఆగమములు అగును. ఈ ఆగమంబులు సంస్కృతంబునను గలవు.

ఉ. పఠిత = పఠ్ + ఇత ; చదువఁబడిన.
గదిత = గద్ + ఇత ; చెప్పఁబడిన.
జనిత = జన్ + ఇత ; జనియించిన.
స్ఫుటిత = స్ఫుట్ + ఇత ; పగిలిన.

ఇచ్చట తకారము భూతార్థకమయినది, దానికి ఇకారము ఆగమము. ఈతకారమునకు నకారము ఆదేశమగు.

ఉ. త్రాణ = త్రాత = త్రా + త ; రక్షింపఁబడినది.
భగ్న = భక్త = భజ్ + త ; విఱువఁబడినది.
రుగ్ణ = రుక్త = రుజ్ + త ; రోగముగలిగినది.

ఇట్లే తెనుఁగునందును తకార నకారములు భూతార్థకములు. తకారమునకు నకారాదేశము.

76. ఉత్తరు మధ్యము పురుషంబులందు ద్వితీయ భూతంబునకు ఇతాగమమును, ప్రథమ భూతంబునకు అన్ని పురుషంబులందును ఇనాగమము నగు.

ఉ. చేసినాఁడు = చేసినారు మొదలయినవి ప్ర. భూ.
చేసితివి = చేసితిరి, } ద్వి. భూ.
చేసితిని = చేసితిమి. }

77. ప్రత్యయాగమాదియయిన తాలవ్యాచ్చు పరంబగునపుడు ధాత్వంత యకారమునకు సత్వము.

౬౫-వ విధిచేత ధాత్వంతోకారమునకు లోపము.

ఉ. చేసెన్, వెలసెన్, మెరసెన్, కూసెన్, త్రోసెన్, వేసెన్.
చేసినాఁడు, చేసినది, చేసినవి, ఈ క్రియలయొక్క సంక్షేపరూపమయిన చేసెన్ అనునది స్త్రీపుంలింగంబులందు ఏకవచనమునకును నపుంసకమునందు రెండు వచనములకును వచ్చును.

ఉ. పక్షి చేసెన్. రాముఁడు చేసెన్.
పక్షులు చేసెన్. సీత చేసెన్.

	ఏ.	బ.
పు.	చేసినాఁడు	చేసినవి.
స్త్రీ.	చేసినది.	
న.	చేసినది	

ఈ నాల్గు రూపములలోను ప్రత్యయభాగమయిన 'ఆఁడు, అది, అవి, అది' అనునవి లోపింపఁగా, చేసిన్ అని నిలుచును. ఇకారమునకు ఎత్వము రాఁగా, చేసెన్ అని వచ్చునది.

78. పడ్వాదులకు పరమైన ఇతాగమముయొక్క ఇకారమునకు లోపమును తకారమునకు పూర్వవర్ణాదేశమును పాక్షికముగ వచ్చును.

ఉ. పడినాఁడు = పడ్+నాఁడు=పడ్డాఁడు.

పడు, ఇడు, చెడు, అను, కను, కొను, తిను, మను, విను, చను, ఇవి పడ్వాదులు.

ఇడ్డాఁడు	కన్నాఁడు	మన్నాఁడు
చెడ్డాఁడు	కొన్నాఁడు	విన్నాఁడు
అన్నాఁడు	తిన్నాఁడు	చన్నాఁడు మొదలయినవి.

ఈరూపంబులకు కావ్యంబులందు విశేష ప్రయోగంబులు లేవు.

79. ఇనాగమముయొక్క నకారమునకు యకారము ఆదేశమగును. యకారమునకు పూర్వమయిన ఇకారమునకు లోపము.

ఉ. చేసినాఁడు = చేసియాఁడు = చేశాఁడు
వేసినాఁడు = వేసియాఁడు = వేశాఁడు
కోసినాఁడు = కోసియాఁడు = కోశాఁడు
వచ్చినాఁడు = వచ్చియాఁడు = వచ్చాఁడు
తెచ్చినాఁడు = తెచ్చియాఁడు = తెచ్చాఁడు
తిట్టినాఁడు = తిట్టియాఁడు = తిట్ట్యాఁడు
అడినాఁడు = అడియాఁడు = అడ్యాఁడు

చేసినాఁడు మొదలయినవాని గ్రామ్యరూపములయిన చేశినాఁడు మొదలయినవానికిని పైఁజెప్పిన చేశాఁడు మొదలయిన రూపములు వచ్చును. ఈ క్రియలు గ్రామ్యంబులు.

80. ఆ యకారమునకు తాలవ్యహాలంత ధాతువులకు పరంబుగ లోపంబగు. ఇతర ధాతువులకు పరంబుగ లోపంబు లేదు. ఇది పైఁ జెప్పిన ఉదాహరణంబులచేత వ్యక్తమగు.

తాలవ్య హాలంత ధాతువులు చేయు, వేయు, కోయు, వచ్చు, తెచ్చు మొదలయినవి.

81 బహువచనమందు యకారమునకు పరమైన ఆకారోకారములకు వర్ణసమీకరణవిధిచేత ఇత్వమును య లోపంబును వచ్చును.

ఉ. చేశారు	= చేశ్యారు	= చేశ్యిరి	= చేసిరి.
	కొట్ట్యారు	= కొట్ట్యిరి	= కొట్టిరి.
	తిట్ట్యారు	= తిట్ట్యిరి	= తిట్టిరి.
	ఆడ్యారు	= ఆడ్యిరి	= ఆడిరి.

ప్రాచీన వైయాకరణులు యథేష్టముగా కొన్ని విభక్తి రూపములను శుద్ధములని గ్రహించి కొన్నింటిని గ్రామ్యమని విడిచిపెట్టినారు. కొట్ట్యారు చేశారు అనువానిని కొట్టినారు, చేశినారు అనువానియొక్క వికృతములని పరిత్యజించిరి. ఇట్లుండఁగా కొట్ట్యారు, చేశారు అనునవి తిరిగి వికారములనుబొంది కొట్టిరి చేసిరి అని కాఁగా వికృతములయొక్క వికృతము లయిన ఈరూపములను ప్రాచీనపండితు లతిగ్రామ్యములనివిడువక యెట్లు పరిగ్రహించిరో తెలియదు.

82. అయాంతంబును గురువిరహితమును అయిన ఏకస్వర ద్విస్వర ధాతువులకు పరంబుగ ఆగమముయొక్క ఎకారమునకును ఇంచు ప్రత్యయముయొక్క ఇకారమునకును పూర్వమున ఇయాగమము వచ్చును.

అయాంతము యకారాంతము కాని ధాతువు. భుజించు, భుజియించు, జనించు, జనియించు, మొదలయినవి. నయించు; దీనియందు ధాతుభాగమయిన నయ్ యాంతము; నయియించు అని రాదు.

ఉ. నగెను = నగియెను, పడెను = పడియెను. కొనెను = కొనియెను.

83. నకారాంత ధాతువులకు పరంబుగ ఇ త్యాగమును యొక్క ఇకారమునకు లోపమును తకారమునకు టత్వమును పాక్షికముగ నగును.

ఉ. అనితివి = అంటివి అనితిరి = అంటిరి. అనితిని = అంటిని. అనితిమి = అంటిమి.

ఇట్లు తిను, విను, కను, చను, మను, కొను మొదలయినవాని రూపంబు లూహ్యంబులు. వర్తమానంబునందు అంటారు, వింటారు, తింటారు మొదలయినవానియందలి తకారమునకు టాదేశమువచ్చుటను చూడుము.

ఈసూత్రంబునందు చెప్పఁబడిన ఇలోపము గ్రామ్యమునందు యాంత చాంత ధాతువులకు పరంబుగ బహుళంబుగ వచ్చును.

ఉ. వేస్తిని, చేస్తిని, మోస్తిని, తెస్తిని, వస్తిని.

84. ఉండు ధాతువుయొక్క డువర్ణమునకు ఇత్యాగము తకారము పరమగునపుడు లోపము వైకల్పికము. డువర్ణము లోపించునెడ తకారమునకు పైసూత్రముచే టత్వము.

ఉ. ఉండితివి = ఉంటివి. ఉండితిరి = ఉంటిరి.
ఉండితిని = ఉంటిని. ఉండితిమి = ఉంటిమి.

85. ఇవి ఉను ప్రత్యయముల తుది యకారమునకు లోపము పాక్షికముగ నగు.

ఉ. అనితివి = అనితి. చేసితివి = చేసితి. పోతివి = పోతి.
వండితివి = వండితి.

36. భవిష్యత్కాలము.—భూతమునందు చేసినాఁడు, చేసినది, చేసినవి అను క్రియలు చేసెను అని సంక్షిప్తమయి నట్లు భవిష్యత్తునందు చేయువాఁడు, చేయునది, చేయునవి అను నవి చేయును అని సంక్షిప్తమయ్యె.

అరవమందును శెయ్యుమ్ అనునది శెయ్యాన్ శెయ్యాళ్ శెయ్యాదు శెయ్యన అను నీనాల్గుక్రియలకు బదులుగావచ్చుచున్నది. చేయువాఁడు అను క్రియలో చేయు అను ధాతువునకు వెనుక నకారము లుప్తమయి యున్నది. ఈ నకారము చేయునది చేయునవి అను క్రియలలో ప్రత్యయములకు పూర్వమునున్నది. ఈ నకారము అరవములో నుండు శెయ్యుమ్ అను క్రియయొక్క తుదలోనుండు మకారమునకు ఆదేశముగా వచ్చినది. అరవములో శెయ్యుమ్ అను క్రియ శెయ్యుందు అని వికృతమయివచ్చును. ఇదియే తెనుఁగున చేసెడు అయినది. దీనికి ఉను అను అంత ప్రత్యయము చేర్చి వర్ణసమీకరణవిధిచే ఎకారమునుపట్టి ఉనుప్రత్యయము యొక్క ఉకారములను సాక్షికముగా ఇకారములుగా మార్చిన

చేసెడును -
చేసెడిని

అని రెండు రూపములు సిద్ధించుచున్నవి.

ఇట్లు స్త్రీలింగ పులింగములందు ఏకవచనమునందును నపుంసకలింగమునందు రెండు వచనములందును మూఁడు రూపములు వచ్చుచున్నవి.

ఉ. పక్షి } కూయును.
పక్షులు } కూసెడిని.
కూసెడును.

బాలుండు } చదువును, చదివెడిని, చదివెదును.
బాలిక }

87. భూతభవిష్యత్తులందు కాలవ్యాప్తులంబట్టి యకారంబునకువచ్చు సకారము ఈ సంశ్లిష్టరూపంబులందు ఉకారమునకు మునుపుగూడ గ్రామ్యంబునందు వచ్చును.

ఉ. తెలుసును, చేసును, వ్రాసును, పోసును, మేసును.

88. పైఁజెప్పిన సంశ్లిష్ట క్రియలయొక్క తుది నకారమునకు వాక్యాంతమునందు లోపము విభాషనగును.

ఉ. అగును - అగు. చేయును - చేయు. వచ్చెను - వచ్చె.

ఈ క్రియ ధాతుజన్య భవిష్యదర్థక నామవిశేషణములతో నేకరూపము అయినప్పటికిని, ఆరెండు క్రియలును భిన్నములని తెలిసికొనవలయు. నామవిశేషణములు పూర్వము అకారాంతముగానుండి వెనుక నాయంతాకారము లోపించి దానికి పూర్వమునందుండు వకారము అరవమునందు మకారమును తెనుఁగున నకారమును అయ్యె. కన్నడమందు మాఱకయుండును.

ఉ. క. పాడువ. అ. పాడుమ్. తె. పాడున్. 'పాడఁగల'

89 మధ్యమోత్తమపురుషములయందు ఉదాగమము భవిష్యత్కాల వాచకమయినది. ఈ ఉదాగమముయొక్క దకారము కన్నడ ద్రవిడభాషలలోని ఉవాగమముయొక్క వకారస్థానమందు ఆదేశమయినది.

	తె.		కన్న.
ఉ.	చేయుదు	=	గెయ్యువి.
	చేయుదురు	=	గెయ్యువిరి.
	చేయుందును	=	గెయ్యువెను.
	చేయుదుము	=	గెయ్యువెవు.

అర. శెయ్యెవ్ = శెద్దు.

శెయ్యెవ్ర్ = శెద్దుర్.

శెయ్యెన్ = శెద్దు.

శెయ్యోవ్ం = శెద్దుమ్.

నాల్గవ వరుసలో అఱవరూపములందు వకారమునకు దకారాదేశము పాక్షికముగా వచ్చినట్లు తెనుఁగునందు దకారాదేశము నిత్యము.

90 భవిష్యత్కాలాగమము మయిన ఉద్ అనుదాని యొక్క ఉకారమునకు ఎకారము వైకల్పికముగ నాదేశమగు. ఆదేశపూర్వమయిన దూనకు సత్వము. (75 సూ.)

ఉ. చేసెదవు - చేసెదరు - చేసెదను - చేసెదము.

91. ధాత్వంతమునమందు అనుస్వార పూర్వకమయిన చకారమునకు ఉదాగమము పరంబగునపుడు వైకల్పికముగా పత్వము అగును.

ఉ. ఆకర్షింపుదురు = ఆకర్షించు + ఉద్ + ఉరు.

దంపుదురు = దంచు + ఉద్ + ఉరు.

చింపుదురు = చించు + ఉద్ + ఉరు.

దత్వము లేనిపక్షంబున ఉదాగమమునకు పూర్వమయిన చుకారమునకు లోపమును దకారమునకు తత్వమును అగును.

ఉ. ఆకర్షించుదురు = ఆకర్షింతురు.

దంచుదురు = దంతురు.

చించుదురు = చింతురు

ఈ కార్యము ఉదాగమముయొక్క ఉకారమునకు ఎత్వము వచ్చిన పక్షమున లేదు; ఆకర్షించెదరు-దంచెదరు-చించెదరు.

92. ధాత్వంతమునందు చకార ద్విత్వమునకు ఉదాగమము పరంబగునపుడు ఆయాగమముయొక్క ఉత్తునకు లోపమును చకార దకారములకు తద్వ్యయాదేశమును అగును. దీర్ఘపూర్వమయిన చకారమునకు లోపము; దకారమునకు తత్వము.

ఉ. వచ్చుదువు = వచ్చ్ + దువు = వత్తువు.
తెచ్చుదువు = తెచ్చ్ + దువు = తెత్తువు.
నోచ్చుదువు = నోచ్చ్ + దువు = నోత్తువు.
ఇచ్చుదువు = ఇచ్చ్ + దువు = ఇత్తువు.
చూచుదువు = చూచ్ + దువు = చూతువు.

ఈ కార్యము ఉదాగమముయొక్క ఉకారమునకు ఎత్వము వచ్చిన పక్షమున లేదు. వచ్చెదవు, తెచ్చెదవు, నోచ్చెదవు, ఇచ్చెదవు, చూచెదవు.

93. ధాత్వంత యకారమునకు ఉదాగమము పరంబగునపుడు ఉకారలోపము పాక్షికము. ఉకారలోపము వచ్చుచో యకారలోపమును దకారమునకు తకారమును అగును.

ఉ. వేయుందురు = వేతురు
ప్రాయుందురు = ప్రాతురు
మోయుందురు = మోతురు } ఇవి గ్రామ్యరూపములు.

94. ఈ భవిష్యద్రూపమునందు ఉత్తమపురుష బహువచనముయొక్క ఉదాగమమునకు ఎకారాదేశములేక అము ప్రత్యయమును చేర్పఁగా ఉభయప్రార్థనార్థక క్రియవచ్చును.

ఉ. ఉండుదము, ఉందము; ఉండు.
పోవుదము, పోదము, పోవు.

వత్తము, వచ్చు.

ఇత్తము, ఇచ్చు.

చొత్తము, చొచ్చు.

నొత్తము, నొచ్చు.

చూతము, చూచు,

పిలుతము } పిలుచు.
పిల్తము }

95. గ్రామ్యంబునందు భవిష్యదర్థకమునకు వేఱు రూపములు గలవు. వానికి సంశయ భవిష్యద్రూపములని పేరు పెట్టవచ్చును. ఇవి కన్నడమునందు విశేషముగాఁ బ్రయోగింపఁబడుచున్నవి. భవిష్యత్కాలాగమమైన ఉద్ అనుదానికి మూలరూపమయిన ఉవాగమముయొక్క వకారమునకు యకారాగమము చేయుటచే శారూపము వచ్చును.

	కన్నడము.		తెనుఁగు.
ఉ.	అడువను	ఆడ్యాను	ఆడేని
	అడువళు	ఆడ్యాళు	ఆడేని
	అడువదు	ఆడీతు	ఆడేని
	అడువరు	ఆడ్యారు	ఆడేరు
	అడువి	ఆడీయె	ఆడేవు
	అడువిరి	ఆడీరి	ఆడేరు
	అడువెను	ఆడేను	ఆడేను
	అడువెవు	ఆడేవు	ఆడేము

అడువాఁడు, అడునది, అడునది, అడునవి, అను ఈనాలుగుక్రియలకు మాఱుగా ఆడును అనునదివచ్చునట్లు ఆడేని అనునది సంశయార్థము

నందు ఆనాలుగు క్రియలకు మారుగా వచ్చును. అది అడును అనుదానికి సమానము. మిగిలిన ఐదురూపములును కన్నడ క్రియలవలెనేయున్నవి. మధ్యమపురుషమునందు ఈకారమునకు ఏ కారమును, ఆదేవు మొదలయిన రూపములయొక్క చివరయందు కన్నడప్రత్యయములకుబదులుగా తెనుఁగు ప్రత్యయములును వచ్చియున్నవి.

96. ప్రార్థనాద్యర్థకము.

౧. ప్రార్థనాద్యర్థకములందు కేవల ధాతువులు రూప భేదము లేక వచ్చును.

ఉ.	ఆడు	తిను	దాఁటు	మీరు
	పాడు	విను	చేరు	క్రోలు
	వేఁడు	కొను	తేరు	వ్రాలు
	పడు	కొట్టు	పొరు	ప్రేలు
	చెడు	తిట్టు	కోరు	తేలు
	జరుచు	నడచు	కఱచు	చెఱుచు

వీనిలో ధాతురూపములకు భేదము కలుగలేదు.

౨ విశేషధాతువులు రూపభేదముతో వచ్చును.

ఉ.	తే - తెచ్చు	చూడు - చూచు
	రా - వచ్చు	పో - పోవు
	విడు - విడుచు	ఈ - ఇచ్చు

వీనిలో ధాతురూపములు భిన్నమయియున్నవి.

3. ధాతువులు పురుషప్రత్యయములతోఁ జేరివచ్చు క్రియలు.

చేయుము = చేయుం + ఉపరి.

చేయుండు = చేయుం + ఉండు.

౮. ధాతువులు ప్రత్యయములతోను కాలవాచకాగమముతోను వచ్చును; ఈ క్రియలు భవిష్యదర్థక క్రియలు. అగును—నీకు శుభంబగును.

చేయుందము = చేయు + ఉద్ + అము.

వక్త, శ్రోత, ఈ యిరువురయొక్క ప్రార్థన.

అగును చేయుందను ఈరెండును కేవలభవిష్యదర్థకములు. ప్రయోగబలముచేత నవి ఆశీరాద్యర్థకములయినవి. ఈ ప్రయోగము ద్రవిడ కర్ణాటక భాషలందును గలదు.

క. అం. ఎల్లర్ ఈగళ్ అశ్వమేధవంమాడువం.

అ. నామ్ ఎల్లార్ ఈజ్గు అశ్వమేధత్తైపణ్ణువాం.

౫. భావనామములు ఆశీరాద్యర్థమునందుఁ బ్రయోగింపఁబడును.

నీకు మేలుకలుగుతను. కలుగుతకా=కలుగుట; అ. కిడైత్తల్.

వాఁడు రాని. అ. అవన్ వరల్. క. అవను బరలి.

97. ధాతువులకు ఏకవచనమున ఉము ప్రత్యయమును బహువచనమున ఉండు, ఉఁడు ప్రత్యయములను చేర్చుటచే ప్రేరణాద్యర్థరూపములు గలుగును.

ఉ. **చేయుము** = చేయు + ఉము. అ. శెయ్యుమ్.

చేయుండు }
చేయుఁడు } చేయు + ఉండు.

ఉమ్మనకు ప్రకృతి అటువ ప్రత్యయము ఉమ్. ఇది బహువచనమందు అటువములో వచ్చినను ఇచ్చట ఏకవచనమందె ప్రయుక్తమగును.

ఉండు. ఉమ్మువలనఁబుట్టినది. ఉమ్+ఉ = ఉమ్+డ్+ఉ. ఉకారము అంత్యమునందువచ్చిన నిరర్థక ప్రత్యయము. డకారము ఆగమము.

ఉమ్+డ్+ఉ = ఉన్+డ్+ఉ = ఉండు. నకారమునకు అనుస్వారాదేశము.

98. ధాత్వంతంబునందుండు ఇంచు చకారమునకు పకారమును ద్విరుక్తము కాని యన్యచకారమునకు వకారమును ఉము ఉండు ప్రత్యయములకు పూర్వమునందు ఆదేశము లగును. (౬౮)

ఉ.	ఇంచు చకారము.	పచించు	పచింపుము.
			పచింపుఁడు.
		అడంచు	అడంపుము.
	అన్య చకారము.	పిలుచు	పిలువుము.
			పిలువుఁడు.

ఖండబిందుపుమీఁది చకారమునకును పకారమువచ్చును.

ఉ. తలఁచు	తలఁపుము
త్రేఁచు	త్రేఁపుము
తోఁచు	తోఁపుము.

ఏఁచునకు వైభాషికంబు.

ఏఁచు	ఏఁచుము
	ఏఁపుము

నోఁచునకు లేదు.

నోఁచు	నోఁచుము.

బిందుపూర్వకముయిన ధాతుజ చకారమునకు పకారము బహుళంబుగనగు.

తలంచు	తలంపుము.
మించు	మించుము.

కాంచు కాంచుము.
ఇంచు ఇంచుము.

99. కొన్ని విశేషరూపములు సూత్రవిరుద్ధములయి యుండును.

ఉ. రమ్ము = అ. వారుమ్ = వ్రామ్ = వ్రమ్ము; ఉకారము అంత ప్రత్యయము
ను మద్విత్వమును వకార లోపమును రాఁగా, వారుమ్ రమ్ము
అయినది.

రండు = అ. వారుమ్. తె. వారుండు = వ్రండు.

తెమ్ము, తేరుము } అ. తారుమ్ = తేరుము, తారునకు తెనుఁగున తేరు ఆదేశము, రేఫలోపము, ఏకారమునకు హ్రస్వము, మకారమునకు ద్విత్వము.

తేరుండు, తెండు } పైఁజెప్పినదానివలె.

ఇమ్ము = అ. ఈయుమ్ = ఈయుము, యకారలోపము, ఈకారము
నకు హ్రస్వము, మకారద్విత్వము.

ఇండు = అ. ఈయుమ్. తె. ఈయుండు, యలోపము, ఈకార
మునకు హ్రస్వము.

అగుము, కమ్ము, అగుండు, కండు } అవుము, ఔము, అవుండు, ఔండు

అగుము పాక్షిక వర్ణప్లుతిచేత కాము అయ్యె, ఆకారమునకు హ్రస్వము, మకారమునకు ద్విత్వము.

అగుండు వర్ణప్లుతిచేత కాండు అగును. ఆకారమునకు హ్రస్వము
రాఁగా కండు అగును. ఇక్కడ అనుస్వారమునకు ఏకలక్షణ్య

క్షరము పూర్వమందు లేక యుండుటచేత అర్ధానుస్వారాదేశము లేదు.

పో.	పోవుము	నేరుచు.	నేరువుము	పిలుచు.	పిలువుము
	పొమ్ము		నేరుము		పిలుము
	పోవుండు		నేరువుండు		పిలువుండు
	పొండు		నేరుండు		పిలుఁడు.
కొను.	కొనుము	చొచ్చు.	చొరుము	చూచు.	చూడుము
	కొమ్ము		చొరుండు		చుమ్ము
	కొనుఁడు	నొచ్చు.	నోవుము		చుము
	కొండు		నోవుండు		చూడుండు
		లేచు.	లెమ్ము		చుండు
			లెండు		చుఁడు.

చుండు లోనుండు పూర్ణానుస్వారమునకు పాక్షికముగ నర్ధానుస్వారము అగును.

100. అన్ ప్రత్యయాంత భావనామము ప్రేరణాద్యర్థమునందువచ్చును. ఈరూపమునకు కన్నడమునందు ఉండునట్లు ఇకారము అంతమునందుండును.

ఉ. వాఁడు చేయని - చేయని = చేయన్+ఇ.

క. అవను గెయ్యలి - గెయ్యలి = గెయ్యల్+ఇ.

కాని			(అగు)
అనని	-	బాని	(అను)
కనని	-	కానని	(కను)
పోవని	-	పోని	(పో)
నేరువని	-	నేరని	(నేరుచు)
లేరని	-	లేని	(లేచు)

ఈయని - ఈని (ఇచ్చు)
చోరని - (చొచ్చు)
నోవని - నోని (నొచ్చు)

101. కాని యనునది భేదార్థమందు క్రియావిశేషణ మగును.

ఉ. 'నీవు నీశ్వరుండ వాజకత్వంబు సేయనోపుంగాని యొరులోపరు'. అది.

వ్యతిరేక సంభావనార్థంబునందును వచ్చును.

ఉ. 'వానిం జూచి కాని కుడువనొల్లను'. అది. 'వానిం జూడని యెడల నేను కుడువ నొల్లను' 'నాయుదరంబు భేదిల్లినం గాని యిమ్మునికుమారుండు వెలువడ నేరండు' అది. 'నాయుదరంబు భేదిల్లని యెడల నిమ్ముని కుమారుండు వెలువడ నేరండు.' వికల్పమందు నేఁడుకాని, రేపుకాని. వాఁడుకాని వీఁడుకాని. ఇట్లె కన్నడమందు అవనాగలి ఇవనాగలి బరలి.

102. తన్ (అరవమునందు తల్) అంతమందుఁగలిగిన భావనామము ఆశీరర్థంబున వచ్చును.

ఉ. అగుతన్, కావుతన్, కాతన్, పోవుతన్, కలుగుతన్.

103. ద్రవిడంబునందు కైయను క్రియానామప్రత్యయము తెనుఁగున 'క' అని యగును. ఈ క ప్రత్యయాంతము లైన పదములు రాక, పోక, అనిక, తూనిక, మొదలయినవి. ఈ క్రియ గ్రామ్యంబునందు వ్యతిరేకంబున వచ్చును. నీవు ఆపని చేయక; నీవుపడవక. ఇట్లు మధ్యమపురుషంబునందు వచ్చును.

104. అగుధాతువునకు క ప్రత్యయము చేర్చుటవలనఁ బుట్టినది కాక; ఇదిమాత్రము ప్రార్థనాద్యర్థమునందు వచ్చును.

ఉ. అట్టులకాక.

ఈక్రియ అభావసంభావనయందును 'కాని' వలె వచ్చును.

ఉ. "నీవు నలినసఖుఁ జేర్చితో దేవివైనఁ గాక
నీ సముజ్జ్వలరూపకాంతివిభవ
నిత్య సౌభాగ్య భాగ్యాభిజాత్య భద్ర
లక్షణావళులవి సఫలంబులగునె". అరణ్యా.

105. అది ప్రత్యయమును భవిష్యదర్థక క్రియాజన్య విశేషణమునకు చేర్చుటచేఁ బుట్టునట్టి భవిష్యదర్థక భావనామము. విధ్యర్థమునందు వచ్చును.

ఉ. నీవు ఈకార్యమును చేయునది.

క. నీను ఈకార్యవన్ను గెయ్యువదు.

అర. నీ ఇక్కార్యత్తైచ్చెయ్యవ్వదు.

ఉ. "ఇచ్చునది ధనము పాత్రున
కచ్చుగ నోరవేఁడకుండునది యభిముఖులై
వచ్చిన యార్థులవ్యథ
పుచ్చుకయుండునదిసర్వభూతప్రీతిఁ". జక్కన విక్రమార్కా.

106. భవిష్యత్కాలమునందు ఉదాగమమును అము ప్రత్యయమును బొందిన ఉత్తమపురుష బహువచనక్రియ ఉభయప్రార్థనార్థమునందు వచ్చును.

ఉ. మనము చేయుదము,

వత్తము=వచ్చుదము.

మనయశోద చిన్నమగవానిఁ గనెనట
చూచివత్తమమ్మ సుదతులార. భాగవ.

పదము=పోవుదము.

పదమూఁడొందోఁటఁ జరింపకింటికిన్. మను.

107. భవిష్యత్కాలమునందలి ఏకవచనమునకు వచ్చెడు ఉన్, ఎడిన్, ఎడున్, ప్రత్యయాంతములగు క్రియలు ఆశీరర్థమునందుఁ బ్రయోగింపఁబడును.

ఉ. నీకు శుభంబగును. నీకు మేలుకలిగెడిని. నీకు మేలుకలిగెడును.

"అర్తిహరక్రియాభిరతుఁడై కృతసన్నిధియై ప్రదక్షిణా
వర్తశిఖాగ్రహస్తముల వహ్నిమహాద్విజ దివ్యమంత్ర ని
ర్వర్తిత హవ్యముల్ గొనుచు వారిజపత్ర కులేశ నీకు సం
పూర్తమనోరథంబులును బుణ్యఫలంబులు నిచ్చుచుండెడున్." భార.

108. అన్ప్రత్యయమును జేర్చుటచేత భావనామములు సిద్ధించును.

ఉ. చేయన్, రాన్, పోన్, నడవన్, కుడువన్

కన్న. గెయ్యల్, బరల్, హోగల్, నడెయల్, కుడియల్.

అర. శెయ్యల్, వరల్, పోగల్, నడక్కల్, కుడిక్కల్.

109. ఈ అన్నంతనామములు ప్రథమాచతుర్థీసప్తమీవిభక్తులందు వచ్చును. చతుర్థీసప్తమ్యర్థములందు విభక్తిప్రత్యయము చేర్పఁబడదు.

ఉ. చేయన్, తగును, అగును, వచ్చును.

క. గెయల్, తగుగుం, అక్కుం, బక్కుం.

అ. శెయల్, తగుమ్, ఆగుమ్, వరుమ్.

తె.	క.	అ.
చేయన్ వచ్చినాఁడు.	గెయ్యల్ బందను.	శెయ్యవందాన్.

చేయన్ 'చేయుటకు' అని యర్థము.

సూర్యోదయంబున్ నేను లేచితిని.

ఉదయింపన్, 'ఉదయించుటయందు' ఉదయించుకాలమునందు అని యర్థము.

ఇట్లు చతుర్థీ సప్తమీ విభక్త్యర్థములతో విభక్తిప్రత్యయములు లేక వచ్చు అన్నంతభావనామములకు తుమున్నంతమని ప్రాచీనులు పేరుంచియున్నారు.

110. అన్ప్రత్యయము పరమగునపుడు ధాత్వంతము నందుండు ద్విరుక్తమును బిందుపూర్వమును గాని చకారమునకు వత్వము.

ఉ. అఱవన్ = అఱచు + అన్.

కఱవన్ = కఱచు + అన్.

ఇట్లు,

నిలువన్ నిలుచు — కావన్ కాచు

నడవన్ నడచు — లేవన్ లేచు

మఱవన్ మఱచు — ఈడువన్ ఈడుచు

విడువన్ విడుచు — ఊడువన్ ఊడుచు

ప్రోవన్ ప్రోచు — ఓరువన్ ఓరుచు

111. బిందుపూర్వక చకార మంతమందుఁగలిగిన ధాతువులకు పరముగ అన్ప్రత్యయము రాఁగా చకారమునకు పత్వము.

నుతింపన్ నుతించు — పంపన్ పంచు — చింపన్ చించు

స్తుతింపన్ స్తుతించు — వంపన్ వంచు — నింపన్ నించు

క్రిందవచ్చునవి విశేషరూపములు.

చేరువన్ / చేరన్ } చేరుచు — కోలన్ / కాలన్ } కాను — కొనన్ / కొన్ } కొను

పిలువక్	పిలుచు	కాక్	అగు	తేరక్	తెచ్చు
పిలక్		కక్		తేన్	
పోలెక్	పోలు	నాక్	అను	రాన్	వచ్చు
వలెక్		అనక్		ఈయక్	ఇచ్చు
బలెక్				ఈక్	

పోలెక్, వలెక్, గోలెక్, కోలెక్ వీనియందు అన్ప్రత్యయాకారమునకు ఎత్వము. పోలెక్ యొక్క ఓకారమునకు అకారమును పకారమునకు వకారమును రాఁగా 'వలెక్' సిద్ధించును. కొను ధాతువుయొక్క నకారమునకు లత్వమును ఒకారమునకు పాక్షిక దీర్ఘమును రాఁగా గోలెక్ కోలెక్ అగును.

వానింబోలెక్ 'వానిని పోలునట్లు' అని యర్థము.

వానివలెక్=వానినివలెక్ = వానిక్‌వలె వలెక్ శబ్దముయొక్క ఆద్యవకారము స్థిరము అగుటచేత పూర్వమందున్న నకారమునకు లోపము.

నాఁటఁగోలెక్=నాఁటనుకొనిక్; అనఁగా 'నాఁటను పొందఁగాఁగొని' యని యర్థము.

గోలెక్ "ఆరామతోఁటికిఁ జన్న నాఁటఁగోలె". వసు.

కోలెక్

"జననుతయేసుహిడింబుం
డనురక్కసు చెలియలం బ్రియంబున వినుఁ జూ
చిన యప్పటఁ 'గోలెను' గడు
మనోజశరపీడ్యమాన మానసయై తక్." భార.
"ఇటఁదుపుట్టిన 'కోలెను' నెపక మెసఁగ." భార.

నాక్=అనన్.

"దీనినగస్తి 'నాఁ'బరఁగు దివ్యమునీంద్రుఁడు తొల్లి ప్రీతితో
భూనుత యగ్నిదేవ్యుఁడను భూరి మునీంద్రునకిచ్చె". భార.

“ మానిను లసత్యవచనలఁ
‘నా’ నిట్టు లసత్యభాషణం బుచితంబే”. భార.

ఈక్ = ఈయక్.

“...వరం
‘బీ’వచ్చితిఁ గోరుమెద్ది యిష్టమునీకున్”. భార.

112. కాన్ - కన్ ఈ రెండును నామములతోను అన్నంతములయిన యితరభావనామములతోను అనుప్రయుక్తములయి నామముగను క్రియావిశేషణముగను వచ్చును.

చూడఁగన్ = చూడన్ + కన్. చూడన్ ‘చూచుట’ కన్ (అగన్) ‘అగునపుడు’ అనఁగా, ‘చూచునపుడు’ అని యర్థము.

చూడఁగవలయును = చూడన్+కన్+వలయును. చూడన్ ‘చూచుటయను కార్యము’, కన్ ‘అగుట సంభవించుట’ వలయున్ ‘ఇష్టమగును,’ ‘చూచుటయనెడు కార్యము సంభవించుట ఇష్టమగును’ అనఁగా ‘చూచుట యిష్టమగును’ అనియర్థము.

“ ‘అచ్చముగ’ జూడుమెచ్చులఁ
మెచ్చితిఁ జిత్తమునఁగరుణమిక్కుటమయ్యెన్
‘నిచ్చలముగ’ నడుగుమునీ
కిచ్చెదవలసినవరంబులెయ్యవియైనన్”. హరిశ్చం.

“ దళముగ మేననెల్ల భసితంబెసలార నలంది చర్మమి
మ్ముల మెయిఁగప్పి భూతగణము ‘ల్భజియింపఁగ’ నిప్పకేల భూ
ముల వసియించినట్టి పసుఁబోలినవాఁడవు నీవు నీకు నో
నలినహితాన్వయాభరణ నాన‘వహింపఁగ’ నేటికి న్మెయిన్.” హరిశ్చం.

“మందాకినీపాండుమహితసైకతములఁ ‘క్రీడసల్పఁగ’ నీకుఁబ్రియము కాదా”.
శృంగారనైషధము.

"క్రచ్చఱవేఁటవచ్చి యిటఁ గణ్వమహామునిఁ జూచి 'పోవఁగా' వచ్చితిమి" భా.

"అమితపరాక్రమంబును రయంబును లావును గల్గు ఖేచరో
త్తముఁడవు పూని నీదయిన దాస్యము వాపి 'కొనంగ' నీకుఁ జి
త్తముగలదేని భూరిభుజదర్పము శక్తియుఁ 'నేర్పడంగ' మా
కమృతము దెచ్చియిమ్ము." భా.

"అసి 'పోవఁగ' వచ్చునె." హరిశ్చం.

113. ఈ క్రియానామము వలయున్వాదులతోఁ జేరి వానికిఁ గర్తగావచ్చును.

ఉ. చేయన్ + వలయును.
— వలదు.
— కూడును.
— కూడదు.
— చెల్లును.
— చెల్లదు.
— తగును.
— తగదు.
— వచ్చును.
— రాదు.
— అగును.
— కాదు.

'కావలయును' = కాన్ + వలయును.

"నాకు దశ్ఛవిల్లెడు పుత్త్రుండు దీర్ఘాయురారోగ్యైశ్వర్య బలసమన్వితుండును వంశకర్తయుఁ 'గావలయు'" భా.

'తలంపవలయును' = తలంపన్ + వలయును.

"క. జననాథ వేఁటపైపమున
గొనకొని కణ్వాశ్రమమునకును వచ్చి ముదం
బున నందు నీవు నాకి
చ్చిన వరముఁ 'దలంపఁ వలయుఁ' జిత్తములోనన్". భార.

'చేయందగును' = చేయన్ + తగును.

"నాయందుఁ దొంటియట్టుల
చేయుము మనుగ్రహము పక్ష 'సేయందగునే'". భార.

'నేరఁబోలును' = నేరన్ + పోలును.

"ఉ. ఇమ్ముగ నాత్మరక్ష విధియించువిధంబున మంత్రరక్ష య
త్నమ్మునఁ జేయఁగావలయుఁ దత్పరిరక్షణ శక్తి నెల్ల కా
ర్యమ్ములు సిద్ధిఁబొందుఁ బరమార్గము మంత్రవిభేద మైనఁ గా
ర్యమ్ములు నిర్వహింపఁగ బృహస్పతికైనను 'నేరఁబోలునే.'" భార.

'వ్రేయంగవలయు' = వ్రేయన్ + కాన్ + వలయు.

"పొంగినంకొక్కటూటు 'వ్రేయంగవలయు'". హరివం.

'పలుకఁగనగును' = పలుకన్ + కాన్ + అగును.

"క. భూవినుత విన్మఁ ద్రిభువన
పావను నశుచివని యెట్లు 'పలుకఁగనగు' న
ద్దేవి పవిత్ర పతివ్రత
గావున నశుచులకుఁ గానఁగాదనవద్యా". భార.

ఈ భావనామము యొక్క తుది నకారము సంధివిధులచేతఁ బలువిధముల మారివచ్చుటఁ బట్టి దీనిని కొందఱు పండితులు ఉత్తరపదములకుఁ గర్తృపదముగా గ్రహింపక వానితోఁ జేర్చి ఒకశబ్దముగా గ్రహించి పదస్వరూపమునకు విరుద్ధముగా లక్షణము చెప్పిరి. అది యెట్లనఁగా, చేయన్ వలయును అను రెండుపదములను ఒకపదముగా గ్రహించి దానిని వాక్యమునకుఁ క్రియఁగాఁ జేసికొనిరి. ఆ క్రియ యొక్క సమన్వయార్థమునకు వాఁడు అర్థికమైన

కర్తకాఁబట్టి యీలక్షణము కేవలార్థికము. శబ్దస్వరూపమునుబట్టి లక్షణము చెప్పవలెడల వలదు కూడదు అనుపదముల తుదిని దు అను నపుంసకలింగైక వచనప్రత్యయము వాఁడు అను కర్తకు విరుద్ధమగుటచే వలయుం బొంద అయినవానికిఁ బూర్వపదమె కర్తయనుట యుక్తము.

భవిష్యదర్థక్రియావిశేషణము.

114. అన్ప్రత్యయాంతమయిన భావనామము చతుర్థీ విభక్త్యర్థమున విభక్తి ప్రత్యయము లోపింప భవిష్యదర్థ క్రియావిశేషణముగావచ్చును. దీనికే తుమున్నర్థకమని పేరు.

చేయఁబోయినాఁడు 'చేయుటకుఁబోయినాఁడు'.

పఠింపఁ బాఠశాలకేగినాఁడు. 'పఠించుటకుఁగాను పాఠశాలకు పోయినాఁడు'

'పలుకన్' పలుకుటకు.

" నాయొద్దనె 'పలుక' నీకు నానకుం లేదే". భార.

'ఈన్'=ఇయ్యన్ ఇచ్చుటకు.

" వరం
'బీ'వచ్చితిఁగోరుమెద్ది యిష్టమునీకున్". భార.

115. ఈయర్థమునందు కాన్, కన్ అను భావనామము అనుప్రయుక్తమగును.

'చేయంగన్'=చేయన్+కాన్; చేయన్ 'చేయుట', కాన్ అగుటకు.

" ఏను గచుం దనువాఁడ మ
హానియమ సమన్వితుఁడ బృహస్పతి సుతుఁడన్
మానుగ వచ్చితి నీకును
భానునిభా శిష్యవృత్తిఁ 'బనిసేయంగన్'." భార.

'తేరఁగన్'=తేరన్ + కాన్ ; పైఁజెప్పినదానివలె, తెచ్చుటకు అని యర్థము.

"అడవికిఁ బువ్వులు 'తేరఁగ'
వడి నరిగిన కచునిఁ జంపి వానిని దనుజుల్
పొడవడఁగఁ గాల్చి సురతోఁ
దడయక యబ్బూది శుక్రుఁ ద్రావించి రొగిన్". భార.

భూతార్థక్రియావిశేషణము.

116. ధాతువునకు ఇకారము చేర్చుటచేత భూతార్థక్రియావిశేషణము వచ్చును.

ఉ. వచ్చి = వచ్చు+ఇ. ఆడి = ఆడు+ఇ.
తెచ్చి = తెచ్చు+ఇ. కొట్టి = కొట్టు+ఇ.

ఈ క్రియలు అఱవము మొదలయిన భాషలలో ఉకారాంతములు కాని యితర ధాతువులవలె దు ప్రత్యయము అంతమునందుఁ గలిగియుండినవి. అట్లుండినయెడల అవి వచ్చిదు, తెచ్చిదు, ఆడిదు, పాడిదు అని యుండవలయు. దుకారము లోపింపఁగా వచ్చి, తెచ్చి, ఆడి, పాడి, అనిసిద్ధించినవి.

117. యకారాంత ధాతువులకు ఇప్రత్యయము పరంబగునపుడు యాకు సత్వమగును. (౭౭-వ విధి చూడుము).

ఉ. చేసి = చేయు+ఇ.
వేసి = వేయు+ఇ.
కోసి = కోయు+ఇ.

118. అగు పోవు ధాతువులకు ఇప్రత్యయము పరమగునపుడు గకార వకారములకు యకారాదేశంబు అగును.

ఉ. అయి = అగు + ఇ = అగి, అ. అగి;
అయి, ,, అయి.
పోయి = పోవు+ ఇ = పోవి, ,, పోగి;
= పోయి, ,, పోయి.

119. ఈ క్రియావిశేషణముతో వేఱు ధాతువులు అనుప్రయుక్తములగుటచేత అనేక సమస్తధాతువులు పుట్టును.

ఉ. చేసివేసెను, చేసికొనెను, చేసియిచ్చెను, కట్టివేసెను, కట్టికొనెను, కట్టియిచ్చెను.

120. యకారాంతధాతువునకు కొనుధాతువు అనుప్రయుక్తమగునపుడు పైఁజెప్పిన ఇప్రత్యయము నిత్యము. ఇతర ధాతువులకు అనుప్రయుక్తమగునపుడు ఆ ప్రత్యయమునకు పాక్షికలోపము.

ఉ. చేసికొనెను, వేసికొనెను.
వ్రాసికొనెను, మూసికొనెను.
పట్టుకొనెను, పట్టికొనెను.
తిట్టుకొనెను, తిట్టికొనెను.

ఇకారము లోపింపక యుండుటకు కారణము ఏమనఁగా, ఇకారము చేరఁగా యకారమునకు సత్వము ఆదేశమగుచున్నది. ఇకార లోపము యినయెడల యకారమునకు సత్వము లేకపోవును. అప్పుడు చేయుకొని అని చెప్పవలయును. ఇకారసంయోగము చేత యాకు వచ్చిన సత్వము తొలఁగక యుండుటఁబట్టి ఆసత్వమునకు కారణమయిన ఇకారము అవశ్యముగా నుండవలయును. గ్రామ్యభాషలో ఇకారమునకు లోపము వచ్చును. వచ్చియు సకారము తొలఁగక నిలిచియుండును.

ఉ. తెలుసుకొను, చేసుకొను, వేసుకొను, వ్రాసుకొను, మూసుకొను,

121. తెచ్చుధాతువు అనుప్రయుక్తమగుచో ఈ ఇ ప్రత్యయమునకును ధాత్వంతాక్షరమునకును ప్రాయికంబుగ లోపంబగును. తెచ్చు ధాతువుయొక్క చకారమునకు ముందు అనుస్వారాగమమును ఒక చకారమునకు లోపమును అగును.

ఉ. అగు + తెచ్చు = అగుడెంచు.
సొగయు + తెచ్చు = సొగయుడెంచు.
పోవు + తెచ్చు = పోవుడెంచు.
చొచ్చు + తెచ్చు = చొత్తెంచు.
పుచ్చు + తెచ్చు = పుత్తెంచు.
తోఁచు + తెచ్చు = తోతెంచు.
నడఁచు + తెచ్చు = నడతెంచు.
పఱచు + తెచ్చు = పఱతెంచు.
మొలచు + తెచ్చు = మొలతెంచు.
వీచు + తెచ్చు = వీతెంచు. ఇత్యాదులు.

ఈ తెంచుధాతువు ఖండనార్థకమైన తెంచుధాతువుకాదనియు తెచ్చుధాతువునందు చకారమునకు పూర్వమున నిష్కారణముగ ననుస్వారమును ఉంచుటచేత తెచ్చు తెంచు అయినదనియు తెలిసికొనవలయు. దానికి తుమున్నర్థకము మొదలయినరూపములు తెచ్చుధాతువునకు వచ్చునట్లె వచ్చును.

ఉ. అగుదేరన్, అగుదేన్, అగుదేరక, అగుదేక, అగుదేరమి, అగుదేమి.

122. ట ప్రత్యయాంతములయిన భావనామములకు ఉన్ప్రత్యయముఁ జేర్పఁగా భూతార్థక క్రియావిశేషణము వచ్చును.

ఉ. వచ్చుట + ఉన్ = వచ్చుటయున్ 'వచ్చినవెనుక' రాఁగాన్.
తెచ్చుట + ఉన్ = తెచ్చుటయున్ 'తెచ్చినవెనుక' తేఁగాన్.

ఇచ్చుట వచ్చుట తెచ్చుట అనునవి టప్రత్యయాంతభావనామములు. వానితో ఉన్ ప్రత్యయము చేరినవి.

ఉ. 'ఇయ్యకొనుటయున్' = ఇయ్యకొనుట+ఉన్.

"అందఱు సత్త్రైఱంగున 'కియ్యకొనుటయు' నతండు గాండీవంబు నవలో
కించి" భార.

'చనుటయున్' = చనుట+ఉన్.

"ఇంతి జేరఁగాఁ
జనియెవిధాతృలబ్ధవరశంబునఁబోవృష్యగంబుచాద్చ్వన్.
'చనుటయు' ద్రౌపదియాతనింగని." భార.

'అనుటయున్' = అనుట+ఉన్.

"నీమా
టలు నేటిదాఁక నన్పృతం
బులతోరయవు నేఁడిదేల బొంకఁగనీకున్.
'అనుటయుం' మేదినీరమణుఁడామునివర్యతలం పెఱింగి". హరివం.

'అగ్గించుటయున్' = అగ్గించుట+ఉన్.

"అని కొంతాజనములలోఁ
దను 'నగ్గించుటయుఁ' బొంగిదర్పోద్ధతిని
ట్లనును త్తరుండు". భార.

'అగుటయున్' = అగుట+ఉన్.

"ఇట్లు దుర్యోధనుం 'డగుటయు' ధృతరాష్ట్రుండు తత్కాలోచితా
చారంబులు నిర్వర్తించి." భార.

'చేయుటయున్' = చేయుట+ఉన్.

"నిష్ఠురాలాపంబులు బాణంబులుంబోలె మనోఘాతంబు 'సేయుటయు' నారాజన్యచూడారత్నంబు". హరిశ్చం.

123. అటవమునందు వచ్చునట్టి శెయ్యాదు వరువదు అను భావనామముల, అదు ప్రత్యయముయొక్క డకారమునకు డా దేశమును అకారవకారములకు ఉత్వమును రాఁగా, వచ్చుదు చేయుదు అను భావనామములు పుట్టును. వీనికి ఉన్ ప్రత్యయము చేర్పఁగా అనంతర్యార్థక క్రియావిశేషణము పుట్టును.

ఉ. వచ్చుడుఁ, తెచ్చుడుఁ, కొట్టుదుఁ, తిట్టుదుఁ, జాబిలితోఁ తెంచుడుం గువలయంబులు వికసిల్లె. తోఁతెంచుడుఁ - 'ఉదయించినవి నుక'. ఆటుదు 'అటుట' అమ్ముదు 'అమ్ముట' మొదలయినవి ఇట్లువచ్చిన భావనామములు.

'అనవుడుఁ'=అనుడుఁ.

ఉ. "'అనవుడు'నప్పలుకులువిని
తనచిత్తము కలఁకదేఱి ధర్మతనూజుం
డనుజన్ముల దెసఁజూచిన
నవిలసుతుండిట్టులనియె సాత్వికోడఁ". భార.

'అనుడుఁ'=అనుడు+ఉఁ. అ. ఎన్నదుమ్. ప్రా. క. ఎన్నుదుం.

"'అనుడు'విపన్నహైవహృదయంబునగారవమొంద". భార.

'నావుడుఁ' = అనవుడుఁ - అనవుడుఁ అనుదాని మొదటి అకారము నకారమునకు వెనుక దుమికి యక్కడనుండు అకారమున కాదేశమయి దీర్ఘమయ్యె.

"'నావుడు'మోసెసాకసమునఁ విశదంబుగ దివ్యవాణి". భార.

నాటుడుఁ'=నాటుడు+ఉఁ. అ. నాట్టువదుమ్.

"క. అందుఁదనదృష్టి 'నాటుడుఁ'
గందర్పనిశాతసాయకంబులు వెలుచన్
డెందమున నాటధృతిచెడి
కందిమునీంద్రుండు దానిఁ గవియందివిరెన్". భార.

'అగుడున్' = అగుడు + ఉన్.

" నాకునివ్వరమిమ్మని నన్ను 'యగుడు' ". భార.

124. భూతార్థక ధాతుజన్యవిశేషణముతో దనుక దాఁక అనుపదములను జేర్పఁగా అవధ్యర్థక భూతార్థక క్రియావిశేషణములు వచ్చును.

ఉ. "క. అక్షౌహిణిసామంతుల
నీక్షణమునఁగొనుచు వేగ మేనచ్చెదనా
రాక్షసులకెదిరినీమఖ
రక్షయొనర్చెదనుధరను 'బ్రదికినదాఁకన్' ". భాస్కర.

125. తోడన్ తోన్ ప్రత్యయములు ట ప్రత్యయాంత భావనామములకుఁ జేర్ప భూతార్థక క్రియావిశేషములు వచ్చును.

ఉ. వచ్చుటతోడన్ / వచ్చుటతోన్ } వచ్చిన వెనుక.
చేయుటతోడన్ / చేయుటతోన్ } చేసిన వెనుక.

వర్తమానార్థక క్రియావిశేషణము.

126. ధాతువునకు ఉచు, ఉచున్ ప్రత్యయములు చేర్పుటచేత వర్తమానార్థకవిశేషణము పుట్టును.

ఉ. చేయుంచు = చేయుంచున్   నడచుచు = నడచుచున్

వచ్చుచు = వచ్చుచున్   కడచుచు = కడచుచున్

ఈ ఉచు, ఉచున్ ప్రత్యయములు కన్నడమందున్న ఉతు, ఉతుం ప్రత్యయములవలనఁ బుట్టినవి. తకారమునకుచత్వము. కన్నడమున ఉతు ప్రత్యయమునకు ఉన్. ప్రత్యయముచేరి ఉతుం ప్రత్యయము వచ్చినట్లు ఉచు ప్రత్యయమునకు ఉన్ ప్రత్యయము చేర్పఁగా ఉచున్ ప్రత్యయము వచ్చును.

127. అదుర్వాది ధాతువులకు ఉచు ప్రత్యయంబు పరంబగుచో దానికిపూర్వమందున్న దకారముతోఁ జేరిన యుకారమునకు పాక్షికముగ లోపము. అయినను దకార రేఫములకు పూర్వమందున్నయచ్చు లఘువుగానే యుండును.

ఉ. అదురుచు = అద్రుచు   పదురుచు = పద్రుచు

ఎదురుచు = ఎద్రుచు   విదురుచు = విద్రుచు

"పాదంబులు పెట్టుడుఁ డ
ల్పాదప భువనాభివితతి భల్లన నుచ్చై
ర్నాదమున దిక్కు 'లద్రుచఁగ'
భేదిల్లె విహంగతతులు భీతింబులవన్". భార.

"'ఎద్రిచిన' కాలపాశమున సీగతిసీమదిఁ గ్రోధవల్లికన్
'బెద్రిచిన' వారు లేరు." ఉత్తర హరివం.

"పొంగివిచ్చుపసిఁడి గేదఁగిఱేకుగమిమించు
విశదచ్ఛదంబుల 'విద్రిచివిద్రిచి'." పాండు.

128. దీనికి మూలప్రత్యయమయిన ఉతు అనునది దీర్ఘాంతముగా గ్రామ్యభాషయందు వచ్చుచున్నది.

ఉ. చేయుతూ = చేస్తూ

వచ్చుతూ = వస్తూ

పోవుతూ = పోతూ
ఆడుతూ కొట్టుతూ
పాడుతూ తిట్టుతూ

129. యాంత చాంత ధాతువుల తుదియుకారమునకు లోపము రాఁగా యచలకు సత్వము.

ఉ. చేస్తూ, ఇస్తూ, తెస్తూ, వేస్తూ.

130. కనుకన్; అఱవమునందు 'కాణుంగాల్' అను పదము దీనికి మూలము.

కాణుంగాల్. కాణుమ్, 'కనుట' 'కనెడు' కాల్ 'కాలమునందు.' 'కనినయెడలన్' 'చూచినయెడలన్' అనియర్థము కాల్ పదము యొక్క లకారమునకు నత్వము ఆకారమునకు హ్రస్వము.

పక్షాంతరము.

కనన్+కాన్=కనకన్.

కనన్ 'కనుట' 'చూచుట.' కాన్ 'కాఁగా' 'చూచుటకాఁగా' అనఁగా చూడఁగా అనియర్థము.

మూఁడవ పక్షము.

దీనికిసరియయిన. అ. కాణల్ ఆగ అనుపదములు.

కాన్+కాన్=కాఁగా. ఇది కనుకన్ అయియుండవచ్చును.

'కానన్;' అఱవమందు ఆగుమ్+ఆల్=ఆగుమాల్=ఆమాల్. ఆమ్= 'అగును,' ఆల్ అన్, అఱ. ఆయినాల్. 'అయినన్'; ఆమాల్ అఱవము నందు సంభావనార్థకమునందును కారణార్థమందును వచ్చును.

కానన్ అనునది 'కావునన్' అనియగును.

ఆగుమ్ అనునది, ఆకారము గకారమునకు పరముగవచ్చి ఉకారము నకు ఆదేశముకాఁగా, గామ్ అనినిలుచును. గకారమునకు కత్వమును మకార

మునకు నత్వమును రాఁగా కాన్ అయినది. ఇట్లే పక్షాంతరమున. అగున్ పదము, అకారము గకారమునకు వెనుకను ఉకారమునకు పూర్వమునను రాఁగా, గ్+అ+ఉన్ అనినిలుచును. గకారమునకు కాదేశమును ఉకారమునకు వాదేశమును అకారమునకును ఉకారమునకును మధ్యమున వకారాగమమును రాఁగా కావును అనిరూపము సిద్ధించును. అన్ అను దానితోఁ జేరఁగా కావునన్ అనియగును అన్ 'అయినన్'. అ-అన్.

"'కావున' నేమియుం జేయం
గావలవదు వారికై యకారణకరుణా". భార.
"ఉండుఁ 'గాన' జెప్పకుండరాదు". భార.
"నిక్కమునట్లు 'కాన' దగునీతిపరుల్ సురలుక్కువంబునన్
మిక్కిలిరైన వారినియమింపక తక్కుదురే". నిర్వచన.

ధాతుజన్యనామవిశేషణము.

భూతార్థకము.

131. ధాతువునకు ఇనప్రత్యయము చేర్చుటచేత భూతార్థక ధాతుజన్యవిశేషణము పుట్టును.

ఉ. వచ్చు + ఇన + వచ్చిన.
తెచ్చు + ఇన + తెచ్చిన.
కొట్టు + ఇన + కొట్టిన.
ఆడు + ఇన + ఆడిన.
పాడు + ఇన + పాడిన.

ఈ ఇనప్రత్యయమె భూతార్థమందు వచ్చినది. తెచ్చినాఁడు, తెచ్చినవాఁడు = తెచ్చిన + వాఁడు. వాఁడు పదముయొక్క వకారమునకుఁ బాక్షికముగ లోపము రాఁగా తెచ్చిన+ఆఁడు అనినిలిచి తెచ్చినపదముయొక్క అంత్యాకారమునకు లోపము రాఁగా తెచ్చినాఁడు అని వచ్చినది. (౬౩,౬౭. చూడు)

132. యకారాంత ధాతువుల అంత్య యకారమునకు ఇనాగమేకారము రాఁగా సత్వము. (౭౭వ, విధిని చూడుము).

ఉ. వేసిన = వేయు + ఇన.
వ్రాసిన = వ్రాయు + ఇన.
మూసిన = మూయు + ఇన.
చేసిన = చేయు + ఇన.

133. అగుపోవుధాతువులకు గనలకు యకారమాదేశమగు.

ఉ. అయిన = అగు + ఇన, అ. అయిన.
పోయిన = పోవు + ఇన, ,, పోయిన.

134. పడ్వాదులకు పరమయిన ఇనాగమేకారమునకు లోపమును నకారమునకు పూర్వహల్సవర్ణాదేశమునగు.

ఉ. పడ్డ, పడు; ఇడ్డ, ఇడు; చెడ్డ, చెడు; అన్న, అను;
కన్న, కను; తిన్న, తిను; కొన్న, కొను;
మన్న, మను; విన్న, విను; చన్న, చను;
పడిన = పడు + ఇన = పడ్డ, అ. పట్ట,
చెడిన = చెడు + ఇన = చెడ్డ, అ. కెట్ట,

135. ఈధాతుజన్య విశేషణమునకు అన్ ప్రత్యయము చేరఁగా సంభావనార్థక్రియావిశేషణము పుట్టును. అన్ ప్రత్యయమునకు మూలము అఱవములో అన్.

ఉ. అర. శెయ్దకాల్ } 'చేసిన కాలమున.' 'చేసినపక్షమున'
శెయ్దాల్

కాలవాచకమయిన కాలశబ్దమునకు అంతస్వరలోపమువచ్చి కాల్ అని అయినది. దీనియొక్క కకారమునకు పాక్షికముగ లోపమురాఁగా అల్

అని రూపముసిద్ధించెను. ఈ అల్ప్రత్యయముయొక్క లకారమునకు నకారాదేశమును అకారంబునకు హ్రస్వంబును తెనుఁగునవచ్చుటచే అల్ అను నది అన్ అగును.

ఉ. చేసిన + అన్ = చేసినవా-.

వచ్చిన + అన్ = వచ్చినవా.

"'అడిచినఁదిట్టినన్న'ఁటి మహా పరుషంబులు పల్కుచుండఁగాఁ 'బాడిచిన' నుత్తమద్విజులు పూజ్యులు వారలకెగ్గు 'సేసినం' జెడునిహాముంబరంబు నిదిసిద్ధము". భార.

వర్తమానార్థక ధాతుజన్య నామవిశేషణము.

136. ఇది ధాతువునకు చున్న అను ప్రత్యయము చేర్చుట చేత వచ్చును.

ఉ. చేయుచున్న = చేయు + చున్న.

వచ్చుచున్న = వచ్చు + చున్న.

కొట్టుచున్న = కొట్టు + చున్న.

ఆడుచున్న = ఆడు + చున్న.

పాడుచున్న = పాడు + చున్న.

137. చున్న ప్రత్యయముయొక్క చకారంబునకు గ్రామ్యంబున తాదేశంబు అగును.

ఉ. కొట్టుతున్న, వండుతున్న, తిట్టుతున్న, అనుతున్న, నిండుతున్న, పాడుతున్న.

138. ఈ తాదేశంబు ధాతువుల అంత్యచకార యకారములకు పరంబగునపుడు చయలకు సత్వమగును.

ఉ. చేయుతున్న, చేస్తున్న. తెచ్చుతున్న, తెస్తున్న.
వేయుతున్న, వేస్తున్న. పిలుచుతున్న, పిలుస్తున్న.
వచ్చుతున్న, వస్తున్న. పలుచుతున్న, పలుస్తున్న.

139. ఈ క్రియలు కేవలవర్తమానకాలవిశేషమందు ఏకపదములు; సాతత్యవిశేషమందు రెండు పదములు; పూర్వపదము వర్తమానక్రియావిశేషణము. ఉత్తరపదము ఉండు ధాతువుయొక్క ధాతుజన్య నామవిశేషణము.

ఉ. చేయుచున్న - కేవలవర్తమాన కాలమున ఏకపదము. చేయుచున్న = చేయుచు+ఉన్న 'కార్యమును ఆరంభించి ఎడతెగక దానిం జేసెడు' అని యర్థము; ఈయర్థమునందు రూపాంతరముగలదు. చేయుచునున్న = చేయుచుఁ+ఉన్న (సంధి ప్ర. చూ.)

భవిష్యదర్థక ధాతుజన్య నామవిశేషణము.

140. ఇది ధాతువునకు ఉన్ ప్రత్యయము చేర్చుట చేతఁగలుగును. ఈ ప్రత్యయముయొక్క నకారము అజాది పదము పరముగునపుడుండును. హలాదిపదము పరముగునపుడు లోపించును.

ఉ. వచ్చువాఁడు = వచ్చున్ + వాఁడు = వచ్చువాఁడు.
అ. = వరుమ్ + అవన్ = వరుబవన్.
కన్న. = బరువ + అవను = బరువవను.
వచ్చునతఁడు = వచ్చున్ + అతఁడు.

ఈ ఉన్ ప్రత్యయము ఉమ్ అను అఱవప్రత్యయముయొక్క వికృతి. ఈ ఉన్ ఉమ్ ప్రత్యయములు కన్నడములో నుండునట్లు పూర్వమున ఉవ యను రూపము కలిగియుండెను. ఇది యుమ వముల ప్రత్యయము, ఈ ప్రత్యయము

యొక్క తుది అకారమునకు లోపమును వకారమునకు మకారాదేశమును రాఁగా ఆ అఱవప్రత్యయము ఉమ్ సిద్ధించుచున్నది. ఉమ్ ప్రత్యయమునుండి తెనుఁగునకు ఉన్ వచ్చుచున్నది.

భూతవర్తమానకాలములయందు చేయుచున్న చేసిన యని ధాతుజన్య విశేషణములు అకారాంతములై యుండఁగా భవిష్యత్తునందు అకారము లేక యుండుట విశేషము. దీనికిఁ గారణము పైఁ జెప్పిన విధమున తెలియఁగునది.

ఉ. వచ్చున్, తెచ్చున్, కొట్టున్, తిట్టున్, వ్రాయున్, వేయున్, చేయున్.

141. ఈ ఉన్ ప్రత్యయము ఉ అను అంతప్రత్యయమును దానికి పూర్వమున డ్ అను ఆగమమును పొంది ఉండు అగును.

అఱవమునందు ఇట్లే ఉమ్ అనునది ఉందు అగును.

కూప్పెయర్కుండు నీర్ కోటి.

కూను పెల్లగించెడు నీరుకోటి 'కూను-.భూమిని'; ఈరూపము ప్రాచీన ద్రవిడ గ్రంథములయందుకనఁబడును.

ఈ ఉండు ప్రత్యయము తెనుఁగున ఎడి అనివికృతమగును. దానికి ఉన్ అను నిరర్థక ప్రత్యయమును చేర్పఁగా ఎడున్ అను ప్రత్యయము పుట్టును. ఈ ఎడున్ ఎడి ప్రత్యయములను ధాతువులకుఁ జేర్పఁ గ్రొత్తఁగా రెండు భవిష్యదర్థక విశేషణములు పుట్టును. సముచ్చయార్థకమయిన ఉన్ అను అవ్యయము ఇక్కడ అర్థము లేక ప్రత్యయమయినది.

ఉ. కొట్టెడున్ = కొట్టు + ఎడున్.

కొట్టెడి = కొట్టు + ఎడి.

ఇట్లు తిట్టెదను, తిట్టెడి, తిట్టు; ఆడెదున్, ఆడెడి, ఆడు; పాడెదున్, పాడెడి, పాడు. ఇట్టే భవిష్యదర్థక పూర్ణక్రియలయిన ఆడున్, పాడున్, మొదలయినవి ఆడెడిని, ఆడెదును, పాడెడిని, పాడెదును, అనివచ్చుటను చూడుము. (౨౬-వ వి. చూడుము.)

142. ఈ ప్రత్యయముయొక్క ఆదియందున్న ఎకారము చేత ధాత్వంతయకారమునకు సత్వము.

ఉ. వేసెదున్ = వేయు + ఎదున్.

వేసెడి = వేయు + ఎడి.

ఇట్లు చేసెదున్, చేసెడి మొదలయినవి.

143. పైఁజెప్పిన ఎడిన్ ప్రత్యయముయొక్క డకారమునకు టత్వమును ఎకారమునకు దీర్ఘమును రాఁగా ఏటి అను ప్రత్యయమువచ్చును. ఈ ప్రత్యయముయొక్క టికారమునకు లోపము రాఁగా ఏ అను ప్రత్యయమువచ్చును.

ఉ. చేసేటి, చేసే, వేసేటి, వేసే, కొట్టేటి, కొట్టే.

ఈ రూపములు తఱుచుగా గ్రామ్యంబునందు వచ్చును.

బాఁటేవాఁడు.

"అంతర్వాణి విశేషయద్ద్యుమణిఁ బద్మాత్మున్మదిన్నిల్పి దు
ర్దాంతానంతభవాంధకూపతరణి ప్రౌఢిన్ దృఢస్థేమఁ బా
టింతుర్పెద్దలు తద్దనమ్మియి 'బాఁటేవానికిన్' చింతయా
కంతైనం గదమేనియుం గదముగాదాయంచు నూహించుచున్,"

పాండురంగ.

వ్యతిరేకక్రియలు; పూర్ణక్రియలు.

144. క్రియాజన్యవిశేషణము సర్వనామములతో

సమసించి యేకపదమగుటచే పూర్ణభావక్రియలు సిద్ధించునట్లు పూర్ణాభావక్రియలును పుట్టుచున్నవి.

ఉ. చేయనివాఁడు } చేయని+వాఁడు.
చేయఁడు

మొదటి రూపము సమస్తమైనప్పటికిని సంక్షేపమును బొందలేదు. రెండవదానియందు సంక్షేపము గలిగియున్నది. వాఁడు అను ప్రత్యయము భావాభావ క్రియలకు సామాన్యము. దానికి పూర్వమందుండు విశేషణములలో భేదము కలుగుచున్నది.

ఉ. చేయువాఁడు, చేసినవాఁడు, చేయుచున్నవాఁడు. ఇట్లు కాలత్రయమునందును వచ్చెడు క్రియలందు పూర్వములయిన చేయు, చేయుచున్న, చేసిన అను పదములు భావార్థకధాతుజన్య నామవిశేషణములు; చేయనివాఁడు అనుదానియందు చేయని అనునది పైఁజెప్పిన విశేషణములకు వ్యతిరేక రూపము.

145. వ్యతిరేకక్రియలకు సామాన్యవిధి. భావక్రియలలో కాలవాచకాగమముయొక్క హల్లునకును ప్రత్యయహల్లునకును పూర్వమున అకారాగమమునుంచిన వ్యతిరేకరూపములు కలుగును. ఆ హల్లునకు పూర్వమందుండు ఇకారోకారములకును ధాత్వంతోకారమునకును లోపము కాఁగా వానిస్థానమందు ఈ అకారమును ఉంచవలయును. భావరూపము వికృతమయి యుండిన యెడల అవికృతమయిన దాని మూలరూపమును గ్రహింపవలయును. ఈ వ్యతిరేక ప్రత్యయమయిన అకారమునకు మూలము అఱవ

మందుండు అ ప్రత్యయము. దానిస్థానమునఁ గన్నడమందు అ కారము వచ్చును.

ఉ. శెద్దు = శెయ్యాద.

గెద్దు = గెయ్యాద.

అఱవములో శెయ్యాద అనునది శెయ్యా అని దకారలోపముతో వచ్చును. ఈ తీరుననే శెయ్యాదవన్ అనునది శెయ్యాన్ అని సంక్షిప్తమగును. ఈరూపము తెనుంగున చేయఁడు అనియును కన్నడమునందు గెయ్యను అనియును వచ్చును. ఇది భూతార్థకము. గండన్ గండఁడు, మిండన్ మిండఁడు, అయినట్లు శెయ్యాన్ చేయఁడు అయినది. ఈ పదములన్నింటి యందును అంతమందుండు ప్రత్యయములు అన్ అండు అనునవి. అన ప్రత్యయమైన అన్ తెనుఁగునందు అండు అయిన వివరమును ప్రత్యయముల క్రింద చూడవచ్చును. భవిష్యత్తునందును వర్తమానార్థమునందును వచ్చునట్టి అఱవము శెయ్యుమ్ అనునది కన్నడమందుండు గెయ్యువ అనుదాని వికృతి. ఈ గెయ్యువ అను పదియును గెయ్యుద అను ప్రాచీనరూపమునుండి వచ్చినది. అఱవము శెయ్యుమ్ అను భావక్రియనుండి దానికి ఎదురయిన వ్యతిరేకక్రియను సాధించుటకు దాని అవికృతమయిన మూలరూపమును గ్రహింపవలెను. అదియే శెయ్యుద అనునది. దీనినుండి అఱవమునందు వర్తమానభవిష్యత్కాలములలో శెయ్యాద అను వ్యతిరేక క్రియ వచ్చినది. శెయ్యాద శెయ్యా అని సంక్షిప్తమగును. అట్లె శెయ్యాదవన్ శెయ్యా అని సంక్షిప్తమగును. శెయ్యాద శెయ్యా అను ధాతుజన్య నామవిశేషణములును వానికి అవన్ అను సర్వనామము చేర్చుటచే బుట్టిన శెయ్యాదవన్ శెయ్యాన్ అను వ్యతిరేకక్రియలును భవిష్యత్కాలమునందును వచ్చును. పైఁజెప్పిన విధమున ద్రవిడమందు శెయ్యాన్ అనునది త్రికాలములయందును వచ్చెడు వ్యతిరేకక్రియ అయినది. ఇట్లే ఇతర పురుషలింగవచనములందును శెయ్యాళ్ శెయ్యాదు

మొదలయినవి వచ్చినవి. కన్నడ క్రియలును తెనుఁగు క్రియలును వాని నుండి పుట్టును.

తె.	కన్న.	అఱ.
ఉ. చేయఁడు	గెయ్యను	శెయ్యాన్
చేయదు	గెయ్యదు	శెయ్యాళ్
చేయరు	గెయ్యరు	శెయ్యార్
చేయదు	గెయ్యదు	శెయ్యాదు
చేయవు	గెయ్యవు	శెయ్యా (శెయ్యావ్. వ
చేయవు	గెయ్యయ్	శెయ్యాయ్ లోపము)
చేయరు	గెయ్యరి	శెయ్యీర్
చేయను	గెయ్యెను	శెయ్యేన్
చేయము	గెయ్యెవు	శెయ్యేమ్

ఈ క్రియలకు నామంబులుగాను ప్రయోగము గలదు.

ఉ. వాఁడురాఁడయ్యె, వారురారయిరి, అదిరాదయ్యె, అవిరావయ్యె.

146. భూతార్థకధాతుజన్య వ్యతిరేకనామ విశేషణము చేయని; ఈరూపము చేసిన అనుదానికి వ్యతిరేకము.

పైఁజెప్పిన వ్యతిరేక క్రియయొక్క సామాన్యవిధిచేత వ్యతిరేకప్రత్యయమయిన అకారమును నకారమునకు పూర్వమం దుండునట్టి ఇకారమును ఎత్తివేసి దాని చోటనుంచిన, చేయ్+అ+న అని నిలుచును. యకారమునకు సకారము ఆదేశమయి వచ్చుటకు కారణమైన ఇకారముపోఁగా కార్యమయిన సకారము పోవును. కాఁబట్టి చేయ్+అ+న=చేయన అనిరూపమువచ్చును, చేసిన అనుభావక్రియయందుండు ఇకారము సామ్యన్యా

యముచేత చేయున అను క్రియయొక్క తుదియకారమునకు ఆదేశము కాఁగా చేయుని అనిరూపము సిద్ధించుచున్నది. చేసిన అనుభావక్రియయందలి యికారము చేయున అను ప్రతిషేధక్రియ యందు పైఁజెప్పిన న్యాయముచేతఁ బ్రాప్తము కాఁగా, అది చేయున అను క్రియయందు ఎచ్చటనుండవలయు అని శంకవచ్చుచున్నది. చేయను అను క్రియలో రెండవ అక్షరమునందు అభావార్థక ప్రత్యయమయిన అకారముండుట ఆవశ్యకమగుటచే అక్కడ ఇకారముండఁగూడదు. కాఁబట్టి మూఁడవ అక్షరమయిన నకారములో అకారమునకు ఆదేశమయినది.

ఈవిధిచేత చేయని అనునది భూతార్థకము వ్యతిరేకక్రియ. చేయున అనుభవిష్యద్వర్తమానార్థక భావవిశేషణము నకారమునకు పూర్వముండునట్టి ఉకారముయొక్క స్థానములో అభావవాచకమయిన అకారముంచిన చేయన అనినిలుచుచున్నది. పైఁజెప్పిన భూతార్థకమైన చేయున అనుదానియొక్క తుదలో ఇకారముంచినట్లు చేయన అనుదానియొక్క అంత్యమునందు ఇకారమును ఉంచిన చేయని అనివచ్చును. ఇట్లు చేయని అనువ్యతిరేకనామవిశేషణము మూఁడుకాలములందును వచ్చినది.

కనని కానని	చూడని
అనని నాని	వలవని ఒల్లని
పోని పోవని	పిలువని పిలని
తేని తేరని	లేని (ఇలని)
రాని (వరని)	కొట్టని
కాని (అగని)	తిట్టని
నేరువని నేరని	ఆడని
తేరని తేని	పాడని

ఈయని ఈని	వేయని
చూరని	తీయని
నోవని నోని	వ్రాయని

147. వర్తమానార్థక ధాతుజన్యనామవిశేషణము.

చేయుత ప్రాచీనభావ రూపము.

చేయుచున్న వెనుకటిభావ రూపము.

వ్యతిరేక క్రియా సామాన్య సూత్రమున విధింపఁబడిన అకారాగమమును చేయుత పదముయొక్క తకారమునకు ముందున్న ఉకారముయొక్క స్థానములోనుంచిన,

చేయ్+అ+త అనినిలుచును. తకారమునకు చకారము ఆదేశము కాఁగా చేయ్+అ+చ అనినిలుచును. ఇచ్చట చకారమునకు కకారాదేశము కాఁగా చేయక అనురూపము సిద్ధించును. దీనికి సమాసమునందు మునుపు, తొల్లి, ముందు, మున్ను శబ్దములు పరంబగునపుడు మాత్రము ప్రయోగము.

ఉ. చేయక మునుపు.
చేయక తొల్లి.
చేయక ముందు.
చేయక మున్ను.

ఇచ్చట చేయక అను దానిని భావనామముగా కొందఱు గ్రహించి కకారమును కజ ప్రత్యయమని చెప్పిరి. అది యుక్తము కాదు.

చేయక మునుపు } ఈ రెండుశబ్దములు ప్రతిభాగమునను సమమయి
చేసిన వెనుక } వచ్చినవి.

చేయుక, చేసిన ఈరెండు పదములు ఏకరూపముయినవి. చేయక అను నది భావార్థకమందువచ్చిన నామము అని చెప్పినయెడల, చేసిన అనుపదమును అట్లే యుండవలయును. దీనినిమాత్రము ధాతుజన్యవ్యతిరేకవిశేషణ

ముగా గ్రహించి చేయక పదమును భావార్థమందువచ్చిన నామమని యెట్లు చెప్పవచ్చును? అదియునుంగాక చేయక పదములో యకారముతోఁ జేరిన అకారమెందుకు వచ్చినది? భావార్థమందు క ప్రత్యయమును చేర్చుటచేత రాక, పోక, నడక అనురూపములువచ్చునప్పుడు, క ప్రత్యయమునకు మునుపు అకారములేదు. అకారముండినయెడల పోక అనునది పోవక అనియు నడక అనునది నడవక అనియును రావలయును, అట్లు రావు.

అఱవ కన్నడములందు చేయకమునుపు అనుపదమునకు సరియయినవి, అ. శెయ్యాదమున్ను. క. గెయ్యదమందు. ఇచ్చటపూర్వమునందు శెయ్యాద, గెయ్యద అను పదములను ధాతుజన్య విశేషణములని ఆ యా భాషను తెలిసిన వైయాకరణులు చెప్పుదురు. ఆంధ్రభాషావైయాకరణులు మాత్రము స్వరూపమునకు విరుద్ధముగా శెయ్యాద, గెయ్యద పదములకు సరియయిన చేయక అను పదమును భావనామమని చెప్పుట శాస్త్రవిరుద్ధము.

విశేషరూపములు.

ఉ. చావక } చాక   నేరువక } నేరక

నోవక } నోక   తేరక } తేక

అనక } నాక   ఈయక } ఈక

పోవక } పోక   చూరక చూడక

పిలువక } పిలక   నిలువక } నిలక

ఈ క్రియలును ధాతుజన్యవ్యతిరేకక్రియావిశేషణములును ఏక రూపములుగానుండును.

148. ధాతుజన్యక్రియావిశేషణము; భూతము.

ద్రవిడమునందు ఉకారాంత ధాతువులకు భావార్థక ధాతుజన్యక్రియావిశేషణము ఇకారాంతమయియుండును. దీని వ్యతిరేకరూపములను సాధించుటకు దీనిమూలరూపమును గ్రహింపవలయును. దీనికి మూలరూపము ధాతుజన్యక్రియావిశేషణ ప్రకరణమునఁ జెప్పిన ప్రకారము ఆడిదు అనునది.

ఇచ్చట దకారమునకు పూర్వమున ఇకారస్థానములో వ్యతిరేకాగమమును ఉంచిన ఆడదు అని రూపమువచ్చు; అ. ఆడాదు. ఈరూపమునకు కన్నడమునందు నిరర్థక ప్రత్యయమైన ఎకారము చేర్చఁగా ఆడదె అని వచ్చునట్లు తెనుఁగున అకారమును నిరర్థక ప్రత్యయముగాఁ జేర్చి దకారమునకు చకారాదేశమును చకారమునకు కకారాదేశమును చేయఁగా ఆడక అని వచ్చును. ఈ క్రియయొక్క విశేషరూపములు క్రిందఁ జెప్పఁబడిన వానివంటివి.

149. భావమునందు క, ప్రత్యయాంత భావనామము ప్రేరణాద్యర్థమునందు పూర్ణక్రియగా వచ్చునట్లు వ్యతిరేకమునందును వచ్చును.

ఉ. కొట్టక, తిట్టక, రాక, పోక, వ్రాయక. అ-కొట్టక్కు, తిట్టక్కు, వరక్కు, పోవక్కు, వరైయక్కు, వీనికి గ్రామ్యమునందే ప్రయోగము.

ఈ క్రియలను మధ్యమపురుష ప్రత్యయములు ఉము, ఉండు, ఉవె, ఉర చేరి వచ్చును.

ఉ. కొట్టక + ఉము = కొట్టకుము.
కొట్టక + ఉండు = కొట్టకుండు.
కొట్టక + ఉవె = కొట్టకువె.
కొట్టక + ఉరె = కొట్టకురె.

ఉము ప్రత్యయముయొక్క ము కారములోపింపఁగా ఉ ప్రత్యయము వచ్చును. అది క ప్రత్యయాంత భావనామములకు తుదిని రాఁగా ప్రార్థనాద్యర్థమునందు మధ్యమపురుషైకవచన క్రియవచ్చును. ఉ. కొట్టకు, తిట్టకు, చేయకు, రాకు, పోకు.

ఉము ఉండు ప్రత్యయములకు అ, ఆ, ఇ, ఈ, ఎ, ఏ ప్రత్యయములు అనుప్రయుక్తంబులగు.

ఉ. చేయుము, చేయుమా, చేయుమి, చేయుమీ.

"ఆక్షేశవృత్తిరాజ్యము గలిగిన వారేల యిత్తురు నీకుఁ బాలు 'చెపుమా'" భార. "అనఘా వినవలతుం 'జెప్పుమా.'" ఉత్తరహరి, [భార.

'ఏఱకుమీ' కసుగాయలు
'దూఱకుమీ' బంధుజనుల దోసము సుమ్మీ
'పాఱకుమీ' రణమందున
'మీఱకుమీ' గురువులాజ్ఞ మేదిని సుమతీ."

"తగవించుక తప్పినచో 'చెప్పుమా'" భా. రా.

చూడుమీ	అనునది	చుమ్మీ	చుమీ	అనియు,
చూడుమా	,,	చుమ్మా	చుమా	,,
చూడుమ	,,	చుమ్మ	చుమ	,,

వచ్చును. ఇట్లె ఉండు ప్రత్యయమునకు ఉదాహరణముల తెలియునది.

150. అవు, అరు ప్రత్యయాంతములయిన మధ్యమపురుష వ్యతిరేక క్రియలు ప్రశ్నార్థకమయిన ఏ కారముతోఁ గూడి ప్రేరణార్థకముగా వచ్చును.

ఉ. వినవే = వినవు + ఏ. నీవువినవా?

వినరే = వినరు + ఏ. మీరువినరా?

అని శబ్దార్థము.

చేసిన ప్రశ్నమునకు వినుటయందు ప్రవృత్తిని గలుగఁజేయుంటయే తాత్పర్యము అగుటచే వినుము వినుండు అని ప్రయోగార్థము.

కర్మణి ప్రయోగము.

151 అన్నంతములైన భావనామములు పడుధాతువులతోఁజేరి అధికరణార్థమునందుఁ బ్రయోగింపఁబడును. అపుడు సంధికార్యముచేత నకారమునకు పూర్ణార్ధానుస్వారములు నిత్యాదేశంబులగు. అధికరణము ఆధారము.

ఉ. చేయంబడుచున్నాఁడు.

చేయఁబడుచున్నాఁడు.

చేయనుబడుచున్నాఁడు } అనిస్వత్వ సంశ్లేషంబులు లేవు.
చేయన్పడుచున్నాఁడు

ఇక్కడ పడు అనుక్రియకు చేయన్ అనుభావనామము కర్త. పడుట 'ఉత్పత్తియగుట.' ఈకర్తకు పడుక్రియతో నిత్యసమాసము రాఁగా చేయఁబడు అనుశబ్దపల్లవధాతువు పుట్టును. ఈసమస్తక్రియ చేయన్ కర్తగాఁగలిగిన పడుట అనుకార్యమునకు ఆధారమైయున్న దేవదత్తుఁడు పొందలయిన కర్తతోఁబ్రయోగింపఁబడుచున్నది.

దేవదత్తునియందు చేయన్ (చేయుట) పడును ఉత్పత్తియగును.

చేయన్ పడు అనుపదములను ఒకటిగా గ్రహించి చేయన్ పడుటకు ఆధారమయిన దేవదత్తుఁడు అనుపదమును కర్తఁగాఁజేసి ప్రయోగించిన యెడలఁగర్మణి ప్రయోగము సిద్ధించుచున్నది. ఈకర్మార్థకమయిన చేయఁబడు ధాతువుయొక్క రూపములు పడు ధాతువుయొక్క రూపములే.

ప్రయోగములందు పడు ధాతువునకు పూర్వమునకన్ అను భావనామము వచ్చును; వచ్చినను అర్థభేదము లేదు.

'వినఁగఁబడిరి'. = వినన్ + కాన్ + పడిరి. 'వినఁబడిరి' యనియె అర్థము.

వినఁగఁబడి అనుదానికి వినఁగఁబడు అనునది ధాతువు. ఇది కొందఱియం దు వినన్ కాన్ పడెను అనువాక్యమునందు, వినన్ కాన్ పడు పదములను ఒకధాతువుగా గ్రహించి దానిని అధికరణార్థమునందు ఉపయోగింపఁగా కొందఱు వినఁగఁబడిరి, అని భూతకాలమునందు వచ్చినది.

" బుద్ధిమంతుఁడు గావున వృద్ధతాప
సోక్తులకు ప్రక్కఁ దౌర్జన్యముడిగి మెలఁగె
నతఁడుతనలో వెఱుంగనికతన మఱియుం
బీరులవఁగొంద ఱిమ్మహి 'వినఁగఁబడిరి'. " నిర్వచన.

152. ప్రయోజకార్థము.

దేవదత్తుఁడు కార్యమును చేయుచున్నాఁడు.

యజ్ఞదత్తుఁడు దేవదత్తునిచేతఁ గార్యమును చేయించుచున్నాఁడు.

కాఁబట్టి యజ్ఞదత్తుఁడు ప్రయోజకుండు; ప్రయోజకుండనఁగా ఒకకార్యమును వేఱొకనిచే చేయించువాఁడు.

ప్రయోజకార్థమందు ప్రయోగింపఁబడు ధాతువులకు తుదిని ఇంచు వ్యాగమము వచ్చును.

ఉ. చేయించు, వేయించు, కొట్టించు, కట్టించు. ఇంచుయొక్క ఇకారానుస్వారములు లోపింపఁగా, చు అగును. (అ. తు. క న. సు.)

ఉ. చేర్చు = చేరు + చు. అ. చేర్చు. క. చేరిను.

కూర్చు = కూడు + చు. అ. కూర్చు. క. కూడిను.

పఱచు = పడు + చు. అ. పడెంత్తు. క. పడిను.

153. పు ప్రత్యయము కొన్ని ధాతువులకు ప్రయోజకార్థము నందువచ్చును. ధాత్వంత చ య ల కు పు ప్రత్యయము పరమగుచో లోపము.

ఉ. నడపు = నడచు + పు. అ. నడత్తు.
కలుపు = కలచు + పు. ,, కల్పు.
లేపు = లేచు + పు. ,, ఎత్తుపు.
తెలుపు = తెలియు + పు. ,, తెరిచి.

154. ధాతువుయొక్క అంత్య వర్ణమునకు పూర్వమయిన ఇకారమునకు పుచు ప్రత్యయములు పరమగుచో వర్ణసమీకరణ విధిచేత అత్వమగును.

ఉ. తెలుపు = తెలియు + పు = తెలి + పు.
కలుపు = కలియు + పు = కలి + పు.
తడుపు = తడియు + పు = తడి + పు.
పడుచు = పడియు + పు = పడి + చు.
బిగుచు = బిగియు + చు = బిగి + చు.
మెలుచు = మెలియు + చు = మెలి + చు.
నలుచు } నలుపు } = నలియు + చు = నలి + చు.

155. ప్రేరణార్థకము యిన ఇంచు పరంబగునపుడు పూర్వచకారమునకు పాదేశంబు.

ఉ. పఠింపించు = పఠించు + ఇంచు. అ. పఠిప్పి.
వచింపించు = వచించు + ఇంచు. ,, వచిప్పి.
గణింపించు = గణించు + ఇంచు. ,, గణిప్పి.
పిలిపించు = పిలుచు + ఇంచు. ,, పిలిప్పి.
వలపించు = వలచు + ఇంచు. ,,

156. క్రిందవచ్చునవి ప్రయోజకార్థంబు నందువచ్చు విశేషరూపంబులు.

ఉ. అడఁగు, అడఁచు, అడగించు. ,,

ఆఁగు, ఆఁచు, ఆఁపు, ఆఁగించు.

ఉడుగు, ఉడుపు, ఉడిగించు.

కరఁగు, కరఁచు, కరఁగించు.

కుదురు, కుదుర్చు, కుదిరించు. కుదురుచు

చినుఁగు, చించు. చింపు.

చెడు, చెఱుచు, చెఱుపు.

డిగు, డిగించు, డించు.

తిను, తినిపించు.

తిరుగు, త్రిప్పు.

తునుఁగు, త్రుంచు.

తేలు, తేలుచు, తేలించు.

త్రెగు, త్రెంచు, త్రెంపు.

నలుఁగు, నలఁచు, నలుఁగించు.

నిలుచు, నిలుపు, నిలుపరించు.

పడు, పఱుచు.

పాఱు, పాచు, పాపు.

పూను, పూనుచు.

పెరుగు, పెనుచు, పెంచు.

బిగియు, బిగుచు, బిగియించు.

మను, మనుచు, మనుపు.

మాను, మానుచు, మానుపు, మానించు, మానింపించు.

మాయు, మాపు, మాయించు.

మునుఁగు, మునుచు, ముంచు.

మేయు, మేపు.

మెచ్చు, మెచ్చించు, మెప్పించు.

పడియు, పడుచు.

రేఁగు, రేఁచు, రేఁపు, రేఁగించు.

వెలువడు, వెలువరించు, వెలువఱుచు,

విను, వినుచు, వినిపించు.

విఱుగు, విఱుచు.

భావనామములు.

157. ధాతువునకు భావార్థమునందు క, ప, ఇక, ఇకి, ఉట, త, మి, వు, అడి, ఉడు ప్రత్యయములగు.

158. కకారమునకు పూర్వముండిన ధాత్వంత గ చ య వ లకులోపము.

ఉ. అఁక అఁగు. మలఁక మలఁగు.
అలుక అలుఁగు. మునుఁక మునుఁగు.
ఎఱుక ఎఱుఁగు. మూఁక మూఁగు.
కలఁక కలుగు. వంక వంగు. వీనియందు గ లోపము.
కాఁక, కాఁగు. నడక నడుచు.
పీఁక పీఁగు. రాఁక వచ్చు.
పొలుక పొలుచు. వీనియందు చలోపము.
పోక పోవు. వలోపము.
ముదుక ముదియు. కినుక కినియు. యలోపము

159. క ప్రత్యయమునకు వకారాదేశము రాఁగా వప్రత్యయము పుట్టును. ఇది గు, ంగు, అంతంబయిన కొన్ని ధాతువులకగును. ధాత్వంత గకారమునకు కాదేశము.

ఉ. అడఁకువ. అడంగు. అ. అడంగుగై
ఎఱుకువ. ఎఱుఁగు.
నలఁకువ. నలఁగు.
పెనఁకువ. పెనఁగు. అ. పెణంగుగై
లోఁకువ. లోఁగు.
వేకువ. వేగు.
మెలఁకువ. మెలఁగు.
కలఁకువ. కలఁగు. అ. కలంగుగై.

160. పైఁజెప్పినక ప్రత్యయము ఇకారాగమముతోఁ జేరి అంజ్వాదులకగు.

ఉ. అంజిక, అంజు, అరయిక, అరయు. ఆడిక, అడు.
ఆమరిక, అమరు. ఒనరిక, ఒనరు. ఓడిక, ఓడు.
ఓపిక, ఓపు. కానిక, కను. కూడిక, కూడు.
కోరిక, కోరు. పొందిక, పొందు. పోలిక, పోలు.
తూనిక, తూఁగు. అనిక, అను. పూనిక, పూను.

161. ఇకి ప్రత్యయము కోర్వాదులకువచ్చును (అ. ఇకై ప్రత్యయము.)

ఉ. కోరికి, కోరు. పూనికి, పూను. పోలికి, పోలు. మనికి, మను. వినికి, విను. చూడికి, చూడు.

162. ఉట ప్రత్యయము అన్ని ధాతువులకును భావార్థంబునందగు.

163. ఉట ప్రత్యయము ధాతువునకు పరంబగునపుడు ప్రత్యయాకారమునకును ధాత్వంత డ ర ఱ ల కును లోపము బహుళంబుగ నగును.

ఉ. చేయుట,		చేయు.
వచ్చుట,		వచ్చు.
ఉండుట,	ఉంట;	ఉండు.
ఆడుట,	ఆట;	ఆడు.
పాడుట,	పాట;	పాడు.
ఊరుట,	ఊట;	ఊరు.
ఏఁకరుట,	ఏఁకట;	ఏఁకరు.
ఓడుట,	ఓట;	ఓడు.
తేరుట.	తేట;	తేరు.
త్రిమ్మరుట,	త్రిమ్మట;	త్రిమ్మరు.
వేసరుట,	వేసట;	వేసరు.

164. ధాత్వంతములయిన యకారమునకును చకారమునకును త ప్రత్యయముపరమగుచో లోపము. లుప్తయకారస్థానములో నర్ధానుస్వారంబగు.

ఉ. చేఁత, చేయు.	గీఁత, గీయు	మూఁత, మూయు.
వేఁత, వేయు.	నేఁత, నేయు.	రోఁత, రోయు.
అలఁత, అలయు.	పూఁత, పూయు.	మ్రోఁత, మ్రోయు.
కూఁత, కూయు.	పోఁత, పోయు.	వ్రాఁత, వ్రాయు.
లాఁత, లాయు.	ప్రేఁత, ప్రేయు.	అవుళింత, అవుళించు.
ఇగిలింత, ఇగిలించు.	ఓకలింత, ఓకలించు.	తుళ్లగింత, తుళ్లగించు.

కుసిలింత,కుసిలించు. కొక్కరింత,కొక్కరించు. కొర్పరింత,కొర్పరించు.
గిలిగింత, గిలిగించు. చిగిరింత, చిగిరించు, కౌఁగిలింత,కౌఁగిలించు.

165. మిప్రత్యయము (అ. మై. కన్న. మె) కలుగ్వా దులకగు. దీనికిముందు ఇకారాగమంబగు.

ఉ. కలిమి, ఓరిమి, కూరిమి, నేరిమి, ప్రేలిమి, బ్రదిమి, ఒడ్డిమి, తాలిమి.

166. అన్ని ధాతువుల వలనఁబుట్టిన వికృతమయిన వ్యతిరేక నామ విశేషణమునకు మిప్రత్యయము చేరుటవలన వ్యతిరేక భావనామములు పుట్టును.

ధాతుజన్య వ్యతిరేక నామ విశేషణములు.

ఉ. చేయని,	అ.	శెయ్యాద;	క.	గెయ్యద
పోవని,	,,	పోగాద;	,,	పోగద
తేరని,	,,	తరాద;	,,	తారద
రాని,	,,	వరాద;	,,	బారద

ఇవి మొదలయినవి అంత్యవర్ణలోపము చే,

చేయ,	అ.	శెయ్యా;
పో,	,,	పోగా;
తే	,,	తరా;
రా,	,,	వరా, అనివచ్చును.

వీనికి తెనుఁగున మి ప్రత్యయమును అఱవమున మైప్రత్యయమును చేరఁగా.

చేయమి,	అ.	శెయ్యామై;
పోమి,	,,	పోగామై;

ఉ. వచ్చువాఁడు.

వచ్చినవాఁడు. వచ్చినాఁడు.

వచ్చుచున్నవాఁడు. వచ్చువాఁడు.

వచ్చునది,	వచ్చినది,	వచ్చుచున్నది. స్త్రీ.
వచ్చువారు,	వచ్చినవారు,	వచ్చుచుచున్నవారు.
వచ్చునది,	వచ్చినది,	వచ్చుచున్నది.
వచ్చునవి,	వచ్చినవి,	వచ్చుచున్నవి.

కారకక్రియలు.

174. నామములతో నుత్తమ మధ్యమ పురుషసర్వనామములు సమస్తములై ప్రత్యయత్వమును బొంది వాక్యమునందుఁ గ్రియలుగావచ్చును.

ఉ. మంచివాఁడు + ఈవు = మంచివాఁడవు. ఈవు అనుసర్వనామము అవుఅయి ప్రత్యయత్వమునుబొందె.

మంచివారు + ఈరు = మంచివారరు. ఈరు అరుఅయినది. సర్వనామమునకు ప్రత్యయత్వము పైఁజెప్పినట్లు.

మంచివాఁడు + ఏను = మంచివాఁడను. ఏను అనుఅయినది;

మంచివారు + ఏము = మంచివారము. ఏము అముఅయినది.

ఈసమస్తక్రియలలో పూర్వపదమైన మంచివాఁడనునది మంచి శబ్దమునకు వాఁడు ప్రత్యయముచేర్చుటచే వచ్చిన నామము.

వందుచున్నవాఁడు / వందుచున్నాఁడు } + ఈవు = { వందుచున్నవాఁడవు. / వందుచున్నాఁడవు.

వందుచున్నవారు / వందుచున్నారు } + ఈరు = { వందుచున్నవారరు. / వందుచున్నారరు.

వందుచున్నవాఁడు / వందుచున్నాఁడు } + ఏను = { వందుచున్నవాఁడను. / వందుచున్నాఁడను.

వండుచున్నవారు } + ఏము = { వండుచున్నవారము.
వండుచున్నారు } + ఏము = { వండుచున్నారము.

శంభుఁడవు = శంభువు + అవు.

విధాతవు = విధాత + అవు.

గోవవు = గోవు + అవు.

ఈసమస్తక్రియలలో పూర్వమునందుండు వచ్చుచున్నవాఁడు, వచ్చుచున్నవారు, వచ్చుచున్నాఁడు, వచ్చుచున్నారు అనుపదములు ధాతుజన్య కర్త్రర్థకనామములు. (౧౬౬ విధి. చూ.)

175. అవుప్రత్యయము ఇకారాంతేకారాంత నామములకు పరముగ రాఁగా అకారలోపమును ఉకారమునకు వర్ణసమీకరణ న్యాయముచేత ఇత్వమును అగును.

ఉ. ముక్కంటి + అవు = ముక్కంటివి.   జ్ఞాని + అవు = జ్ఞానివి.

కవి + అవు = కవివి.   శ్రీ + అవు = శ్రీవి.

"నీవునరుండను పూర్వఋషివి." భార.

176. ది ప్రత్యయాంత స్త్రీలింగనామమునకు పరముగ అవుప్రత్యయము రాఁగా దిప్రత్యయముయొక్క ఇకారమునకు ఆన్ ఆదేశమగును.

మంచిది + అవు = మంచిదానవు.

చిన్నది + అవు = చిన్నదానవు.

మంచిది + అను = మంచిదానను.

చిన్నది + అను = చిన్నదానను.

ఈరూపములు భ్రాంతిచేతవచ్చినవి. మంచిదివి, మంచిదిని, చిన్నదివి, చిన్నదిని అని రావలసినది.

అఱవములో అదు అను నపుంసక సర్వనామైకవచనమునకు, విభక్తి ప్రత్యయములు పరమగునపుడు షష్ఠ్యర్థకమగు అన్ ప్రత్యయము వచ్చును. అది యే తెనుంగున అదుశబ్దమునకు సమానమయిన అదికిని వచ్చును.

అ. అదనై.	తె.	దానిని
అదనాల్	,,	దానన్
అదనుక్కు	,,	దానికి
అదనిలిరుందు	,,	దాననుండి
అదనుడైయ	,,	దానియొక్క
అదనుళ్	,,	దానిలో.

పైఁజెప్పిన మంచిది, చిన్నదిశబ్దములందుండు అది ప్రత్యయము నపుంసకమునందు వచ్చెడు అది ప్రత్యయమని యెంచికొని దికారమునందుండు ఇకారమునకు భ్రాంతిచేత అన్ ఆదేశమును జేసినారు.

మంచిదాని, మంచిదానన్, మంచిదానికి, మంచిదాననుండి, మంచిదానియొక్క, మంచిదానిలో. ఇట్లు విభక్తి ప్రత్యయము పరమగునపుడు ది ప్రత్యయముయొక్క ఇకారమునకు తప్పుగా వచ్చునట్టి అనాదేశము, అవు ప్రత్యయము పరమగునపుడుకూడ వచ్చుచున్నది. కాఁబట్టి మంచిదివి మంచిదిని అను రూపములకు బదులుగా మంచిదానవు, మంచిదానను అను రూపములు వచ్చును.

177. 'కలిగిన' అను అర్థముగల కల అను విశేషణమునకు అందు మొదలైన ప్రత్యయములు చేరఁగా కలందు మొదలగు రూపములు వచ్చును.

ఉ. కల + అందు = కలందు.
కల + అరు = కలరు.
కల + అదు = కలదు.

కల + అవు = కలవు.

కల + అను = కలను.

కల + అము = కలము.

178. క్రిందవచ్చు పూర్ణక్రియలు వాక్యమునందు అవ్యయముగా వచ్చును.

కదా, కద, కదరా, కదవే. — కాదు అనుధాతువుయొక్క వ్యతిరేక నపుంసకైకవచనము. ఆకారము ప్రశ్నార్థకమయిన అవ్యయము. కాదు+అ=కాదా. ఆకారము హ్రస్వమగుటచే కాదా, కదా, కద అని మారి వచ్చును. కద అనుదానికి రా, వే ప్రత్యయములు రాఁగా కదరా కదవే అనియువచ్చును. ప్రశ్నార్థకమయిన ఏకారము చేరఁగా కాదు+ఏ=కాదె, కదె అనియువచ్చును. కాదా, కదా మొదలయినవి ప్రశ్నమునందు వచ్చినను, నిశ్చయమే తాత్పర్యమగుటచే నదియె ప్రాయోగికార్థము.

"వర్ణతతినాశ్రమకోటిని వాఁడు 'కాదె' సేసె"

"ఏనేమితప్పుఁజేసితినొ నళినదళాక్షినీ నియోగంబునఁగా

'దే' నాఁడుజలధినుండుట మానియిటకువచ్చినాఁడమగువలుఁదానుణ్."

"అక్కఅకురానిచుట్టము
మ్రొక్కినవరమీని వేల్పు మోహారమునఁ దా
నెక్కినఁ బాఱనిగుఱ్ఱము
గ్రక్కునవిడువంగ వలయుఁ గదరా సుమతీ."

అవురా, ఔరా, ఔఁగదా, అవుఁగద — అగుధాతువుయొక్క భవిష్యదర్థక నపుంసకైకవచన పూర్ణక్రియ అగును. గకారమునకు వకారమురాఁగా అవును వచ్చును. ఇదియే ఔను అగును. దీనితో రా అను అవ్యయము చేరఁగా అవురా, ఔరా సిద్ధించును. పైఁజెప్పినకదా, కద మొదలయి

నవి అవును కానులలోఁ జేరఁగా అవుఁగదా కాఁగద కొంద
లయినవి సిద్ధించును.

కాఁబోలు. అగును పైఁజెప్పినపూర్ణక్రియ. దానితోఁ పోలు ధాతువుయొక్క భవిష్యదర్థక నపుంసకైకవచన పూర్ణక్రియయైయుండిన పోలును అనునది చేరఁగా అగును + పోలును అనివచ్చును. పోలును పదము నులోపముచేఁ బోలు అగును. అగును + పోలు = కాను + పోలు; సంధిచేత కాను + పోలు = కాఁబోలు అయ్యె. ఇది గ్రామ్యంబునందు కావోలు, కాబోలు అనివచ్చును. 'కానే వో' అనియర్థము.

179. కొన్ని భూతార్థక క్రియావిశేషణములు కాలమును సూచింపక క్రియావిశేషణములగును.

ఉ. మరలి=మరలు+ఇ. } వ్యాపారముయొక్క అవృత్తిని దెలుపును.
తిరిగి=తిరుగు+ఇ. }

ఒత్తిలి=ఒత్తిలు+ఇ. 'గట్టిగాఁ' 'పట్టుగాఁ'. అ. ఒత్తల్, భా. నా. 'బలముతో అదుముట'. అభావ నామమునుండి వచ్చిన. ఒత్తిలు అను క్రియకు 'బలము కలిగియుండుట' అనియర్థము.

వెండి. త. పెన్ను, అ. పిన్ 'వెనుకటిభాగము'. అ. పిన్ అనుపదము నుండి పిందు అను ధాతువుపుట్టి 'వెనుకఁబోవుట' అని యర్థము నిచ్చును. అట్లే పెన్ను అను తెనుఁగుపదమునుండి వెందు అను ధాతువుపుట్టును. దానికిని 'వెనుకఁబోవుట' అనియే అర్థము. వెండి. వెందుధాతువువలనఁబుట్టిన భూతార్థక క్రియావిశేషణము. 'వెనుకఁబోయి' అనియర్థము, వ్యాపారముయొక్క అవృత్తిని దెలుపును.

వెంబడి. తె. వెంబడు. వెన్ను + పడు, వెన్ను, 'వెనుక' పడు 'అగుట'. ఇది అఱవపదమయిన "పిన్నడు" అను దానికి సమమయినది. వెండివలెనిదియును వ్యాపారముయొక్క అవృత్తిని దెలుపును.

అని. అనుధాతువువలనఁ బుట్టిన భూతార్థక క్రియావిశేషణము. ఇది 'ఈప్రకారమునన్' 'ఇట్లు' అను అర్థమును ఇచ్చును.

గుఱించి, గుఱిచి, కూర్చి } గుఱించి అనునది గుఱించుధాతువునుండి పుట్టిన భూతార్థక క్రియావిశేషణము. ఇది ద్వితీయావిభక్త్యర్థమునందును వచ్చును. ఇదియె కూర్చి అని వచ్చును. దీనికి సరియయినది అఱవమున కుఱిత్తు. గుఱించి అనుస్వారలోపముచే గుఱిచి అగును.

ఉ. 'అబ్జాసనుఁడు తన్ను నర్థితో 'గుఱిచి' యజించుట గోరి సృజించె సురల." హరి. పూ.

తొట్టి. తొట్టుధాతువువలనఁ బుట్టిన భూతార్థక క్రియావిశేషణము; ద్వితీయావిభక్తితోఁ జేరి 'మొదలుకొని' అనునర్థమునిచ్చును.

ఉ. "వనకేళీ కౌతుకమునఁ జనియెను శర్మిష్ఠ 'దొట్టి' సఖులెల్ల ముదంబునఁ గొలిచిరాఁగ." భార.

'వరములిచ్చు వేడ్క వచ్చిరి విద్యురై యమరనాథు 'దొట్టి' యమరులెల్ల.' భార.

తొడంగి. తొడంగు ధాతువువలనఁ బుట్టిన భూతార్థక క్రియావిశేషణము, తొట్టివలె దీనికిని 'మొదలుకొని' యనియర్థము.

ఉ. "పాడ్యమి 'తొడంగి' పదునాలుగు దివసంబులలోఁ బ్రకటింప యకాఁదూమోఁదువద్దు సమకూర్చి." భార.

పట్టి. పట్టుధాతువువలనఁబుట్టినది. ద్వితీయతోఁ జేరి హేత్వర్థమునందు వచ్చును.

చేసి. చేయుంధాతువువలనఁబుట్టినది. ద్వితీయతోఁజేరి హేత్వర్థమునందు వచ్చును.

అయి
ఐ } అగుధాతువువలనఁ బుట్టినది. చతుర్థీవిభక్తితోఁజేరి ప్రయోజనార్థమునందు వచ్చును.

ఉండి. ఉండుధాతువువలనఁబుట్టినది. సప్తమీవిభక్తితోఁజేరి పంచమీవిభక్త్యర్థమునందు వచ్చును.

ఉ. అచ్చోటనుండి, అక్కడనుండి, గ్రామమునందు ఉండి, ఉంచియగును. అచ్చోటనుంచి, అక్కడనుంచి.

చంద్రికాప్రెస్, చాకలపేట, మదరాసు.—5-4-48

వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్,

4, మల్లికేశ్వరగుడిసందు, లింగిసెట్టివీథి, జి. టి. మదరాసు.

ఆర్డరుతోకూడ సగముసొమ్ము అడ్వాన్సు పంపవలెను.

(తపాలుచార్జి ప్రత్యేకము.)

సంస్కృత గ్రంథములు.

మేఘసందేశము. మల్లినాథ వ్యాఖ్య - తెనుఁగున ప్రతిపద టీకా తాత్పర్యపదప్రయోజనచర్చ-ఆక్షేపసమాధానములు. సంస్కృత మారంభించువారు ఈ తెనుఁగు సంపూర్ణ టీక చేత దీనిని చదివి సులువుగా రసముగ్రహించి సాహిత్యము పొందవచ్చును. రు. 2 8

రఘువంశము మల్లినాథవ్యాఖ్య - తెనుఁగు ప్రతిపద టీకా తాత్పర్యములు. ఎల్లవారును స్వయముగా పఠించి సంస్కృతమందు సాహిత్య మలవరచుకొనుటకు ఉత్తమసాధనము. మొదటి 6 సర్గలు 3 0

కుమారసంభవము, 6 సర్గలు, పైదానివలెనే టీక. 3 0

నైషధము, ,, ,, అచ్చగుచున్నది.

అమరుకావ్యము. శృంగారలక్ష్యము. వేమభూపాల సంస్కృత వ్యాఖ్య. సంపూర్ణాంధ్రటీకయు. అచ్చగుచున్నది. 1 8

పుష్పబాణవిలాసము. సంస్కృతవ్యాఖ్య. తెనుఁగు పూర్ణటీక. 0 8

హితోపదేశము, మూలము 1 0

తెనుఁగు తర్జుమా, టీకలతో 1 12

పంచతంత్రము, మూలము 1 8

దశకుమారచరిత్రము ,, 1 0

,, తెనుగు సటీకాతాత్పర్యము (అచ్చగు) 2 8

విక్రమార్కచరిత్రము, వచనము, టీకతో (అచ్చగుచున్నది)

భోజచరిత్రము, సులువైనశైలి, పైదానివలెనేటీక. ,,

వ్రతకల్పవల్లి (6 వ్రతములు) 1 12

అభిజ్ఞానశాకుంతలము, తెనుఁగవ్యాఖ్యతో అచ్చగుచున్నది.

బిల్హణచరిత్రము, తెనుఁగు, పూర్ణటీక.	(అచ్చగుచున్నది)	
రసమంజరి, శృంగార రస స్వరూపవిస్తరము, సటీక.	1	8
ప్రియదర్శికానాటిక, శ్రీహర్షకృతి సంస్కృతటిప్పణము గద్య పద్యములుగా ఆంధ్రీకరణము సయితము.	1	8
శబ్దమంజరీ సమాసకుసుమావళీ తిజంతమంజరులు.	0	8

ఆంధ్రగ్రంథములు.

పద్యకావ్యములు.

ఆముక్తమాల్యద సంజీవనీవ్యాఖ్య.	12	0
శృంగారనైషధము సర్వంకషావ్యాఖ్య.	(అచ్చగుచున్నది)	
విజయవిలాసము, చేమకూర వేంకటరాజు. టీకాసహితము	,,	
సారంగధరచరిత్రము ,, ,,	,,	
జ్ఞానవాసిష్ఠరామాయణము, వేదాంతము, మడికిసింగనకృతి	1	8
ఆంధ్రబిల్హణీయము, నిర్దోషము	0	8
పారిజాతాపహరణము, మూలము	0	8
,, సటీక	(అచ్చగుచున్నది)	
సారంగధరచరిత్ర, ద్విపద (కవి విశ్వకర్మమతస్థుఁడు)	0	8
హరిశ్చంద్ర, ద్విపద, గౌరనమంత్రి ప్రణీతము	1	0
మనుచరిత్రము, సటీక	(అచ్చగుచున్నది)	
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రెగడ, సటీక	(అచ్చగుచున్నది)	

నాటకములు.

ప్రతాపరుద్రీయనాటకము, సటిప్పణము, క్రౌనుసైజు	2	0
బొబ్బిలియుద్ధనాటకము	1	4
ఉషానాటకము, సటిప్పణము, క్రౌనుసైజు	1	4
శాకుంతలనాటకము, కాళిదాసీయమునకు తెనుఁగు	1	0
విక్రమోర్వశీయనాటకము, Inter Text నోట్సుతో	2	0
మాళవికాగ్నిమిత్రనాటకము	0	12
నాగానంద నాటకము	1	0

రత్నావళీనాటిక, శ్రీ ధరణికోట వేంకటసుబ్బయ్యగారివ్యాఖ్యతో	1	4
ప్రియదర్శికానాటిక	0	8
ఉత్తరరామచరిత్ర నాటకము—విపులమగు పీఠికతో	1	8
కృష్ణరాయవిజయనాటకము	0	8

సులభ వచనగ్రంథములు.

హితోపదేశకథలు, నీతిబోధకములు, (అచ్చగుచున్నది)	0	8
భోజ కాళిదాసకథలు, రసభరితములు తెలుపదనున్నవి.	0	12
బేతాళ పంచవింశతిక	0	12
బేతాళుని యద్భుతకథలు, ప్రజ్ఞ కలిగించునవి (అచ్చులో)	0	10
విక్రమార్కుని యద్భుతకథలు, గుణము కలిగించునవి	0	12
కథాసరిత్సాగరము, అద్భుతనీతి వ్యవహారకథలు, ఆఱుభాగములు	12	0
ఒక్కొకభాగము ప్రత్యేకముగా	2	0
దశకుమారచరిత్ర, కథలు	1	0

లక్షణగ్రంథములు.

ఆంధ్రసాహిత్యదర్పణము, విశ్వనాథకవిరాజకృత సంస్కృతగ్రంథమునకు సరియైన యాంధ్రానువాదము. మూలమునందలి ఉదాహరణశ్లోకములతో చేర్చి ముద్రించితిమి ఇందు నాటకలక్షణము సంపూర్ణముగా కలదు.	5	0
కావ్యాలంకారచూడామణి తొమ్మిది ఉల్లాసములును పూర్తిగా	1	4
అలంకారసంగ్రహము	0	12
ఛందస్సు, విద్యార్థుల కుపయోగము, సంగ్రహము	0	4
కుమారదేవపండితీయము, ప్రౌఢవ్యాకరణవ్యాఖ్య	2	8
అర్ధానుస్వారతత్త్వము	(అచ్చగుచున్నది)	

శారదాకాంచికలు - విమర్శలు - ఉపన్యాసములు.

జక్కన విక్రమార్కచరిత్ర ముద్రణవిమర్శనము	1 కింకిణి	(అచ్చగుచున్నది)
ఆంధ్రప్రసన్నరాఘవనాటకవిమర్శ	2 కింకిణి	,,

కాళహస్తీమాహాత్మ్య ముద్రణవిమర్శనము 3 కింకిణి (అచ్చగుచున్నది)

గ్రామ్యభాషాప్రయోగనిబంధనము, (పాత్రోచిత భాషనుగురించినది) 4 కింకిణి 0 12

మోచాకుసుమామోదవిచారము 5 కింకిణి ,,

ఆంధ్రవ్యాకరణ సర్వస్వవిమర్శనము 6 కింకిణి ,,

విమర్శవినోదము, సంస్కృతాంధ్ర కావ్యనాటకాది విషయకము 0 12

తిక్కన సోమయాజివిజయము 0 12

విసంధివివేకము 0 2

భారతాభారతరూపకమర్యాదలు, (నాట్యకళాచరిత్రము) 0 6

ఆంధ్రగ్రంథవిమర్శనప్రకారలేశము, తెనుగుపుస్తకముల నెట్లు విమర్శింపవలయుననుటను గూర్చినది. 0 6

గ్రామ్యాదేశనిరసనము, గ్రామ్యగ్రాంథికవాదమును గురించినది. ఈవ్యాసములో శాస్త్రులవారు ఆంధ్రదేశమందలి అన్నిజిల్లాల గ్రామ్యములను వర్ణించియున్నారు, కడుపుబ్బనవ్వించువిమర్శ 0 6

స్త్రీపునర్వివాహగ్రంథము 1 0

ఆంధ్రహితోపదేశచంపువు, గద్యపద్యాత్మకము 1 4

ఆంధ్రభాషాసర్వస్వార్థనియమకతిపయములు (నిఘంటురచనావిధి) 0 4

వేదము వేంకటరాయశాస్త్రులవారి జీవితచరిత్రసంగ్రహము—
25 ప్రకరణములు. సులువైనశైలి. శాస్త్రులవారిహాస్యము, విమర్శలు, విద్యావినోదములు, సుఖదుఃఖములు, సమకాలికపండితవిమర్శలు మొదలైన యనేకవిశేషములు గలవు. శ్రీ డాక్టరు, సర్, కట్టమంచి రామలింగారెడ్డిగారి 'గురుపూజ' యను నుపన్యాసముతో నలంకృతము 1 8

A HAND-BOOK OF CLASSICAL SAMSKRIT LITERATURE, By Sri U. Venkatakrishna Rao, M. A. for college students. Questions also given. Rs. 2 0